PRAJASAKTI Regd.No. 15795/68

సిటీ

ప్రజాశక్తి

ప్రతి అక్షరం ప్రజల పక్షం

Published from Vijayawada, Visakhapatnam, Kurnool, Tirupathi, Rajahmundry, Srikakulam, Ongole and Ananthapuramu

సంపుటి : 42 సంచిక : 297 | విజయవాడ, మంగళవారం 30 మే 2023 | 6+8 పేజీలు వెల : 5.50

Vol No | Vijayawada, Tuesday 30 May2023 | Rs

సాయి సుదర్శన్ అదరహో..

- 48బంతుల్లో 96పరుగులు
- గుజరాత్ టైటాన్స్ 214/4
- వర్షంతో మళ్లీ నిలిచిన ఆట

లోపలి పేజీలో..

నింగిలోకి దూసుకెళ్తున్న జిఎస్ఎల్వి-ఎఫ్12 రాకెట్

'జిఎస్ఎల్వి-ఎఫ్12' విజయవంతం

విజయవంతంగా నింగిలోకి రాకెట్

త్వరలో మరో 4 నావిగేషన్ ఉపగ్రహాలు : ఇస్రో చైర్మన్ సోమనాథ్

ప్రజాశక్తి- సూళ్లూరుపేట (తిరుపతి జిల్లా), అమరావతి బ్యూరో

భారత అంతరిక్ష పరిశోధన సంస్థ నిర్వహించిన మరో రాకెట్ ప్రయోగం విజయవంతమైంది. సతీష్ ధావన్ స్పేస్ సెంటర్ షార్ నుండి సోమవారం ఉదయం 10.42 గంటలకు జిఎస్ఎల్వి-ఎఫ్12 రాకెట్‌ను ప్రయోగించారు. ఆదివారం ఉదయం 7.12 గంటలకు ప్రారంభమైన కౌంట్‌డౌన్ ప్రక్రియ నిర్విరామంగా 27.30 గంటలపాటు కొనసాగింది. నిర్దేశించిన సమయానికి రాకెట్ నింగిలోకి దూసుకెళ్లింది. ఈ రాకెట్ ద్వారా 2,232 కిలోల బరువైన ఎన్‌విఎస్-01 నావిగేషన్ ఉపగ్రహాన్ని 18 నిమిషాల 45 సెకండ్ల వ్యవధిలో భూధ్రువ నిర్దిష్ట కక్ష్యలోకి ఇస్రో శాస్త్రవేత్తలు చేర్చారు. శ్రీహరికోటలోని రెండవ ప్రయోగ వేదిక నుండి ఈ ప్రయోగం జరిగింది. ఈ ఏడాది ఇప్పటికే నెలకు ఒక రాకెట్ చొప్పున ఫిబ్రవరి నుండి ఇప్పటి వరకూ నాలుగు రాకెట్లను ప్రయోగించారు. అవన్నీ విభిన్న తరహా రాకెట్లు కావడం విశేషం. ఈ సందర్భంగా మీడియా సెంటర్‌లో నిర్వహించిన విలేకర్ల సమావేశంలో ఇస్రో చైర్మన్ సోమనాథ్ మాట్లాడుతూ అంతరిక్ష కక్ష్యలో ఉన్న ఐఆర్ఎన్ఎస్ఎస్ ఉపగ్రహాలకు కాలం చెల్లిపోతున్న నేపథ్యంలో మరో నాలుగు నావిగేషన్ ఉపగ్రహాలను ఆరు నెలల వ్యవధిలో ప్రయోగించనున్నట్లు తెలిపారు. భారత భూభాగం నుండి 1,500 కిలోమీటర్ల పరిధి వరకు ఈ నావిగేషన్ ఉపయోగపడుతుందని, రోడ్ మార్గం, వాయు మార్గం, జల మార్గంలో జిపిఎస్ తరహాలో దారి చూపుతుందని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో మిషన్ డైరెక్టర్ గిరి, స్పేస్ క్రాఫ్ట్ డైరెక్టర్ కెవిఎస్.భాస్కర్, శాక్ డైరెక్టర్ నీలేష్ ఎన్ దేశాయ్, యుఆర్ఎస్‌సి డైరెక్టర్ శంకరన్, షార్ డైరెక్టర్ ఆర్ముగం రాజరాజన్, విఎస్ఎస్‌సి డైరెక్టర్ ఉన్నికృష్ణన్ నాయర్, ఎల్‌పిఎస్‌సి డైరెక్టర్ నారాయణన్ తదితరులు పాల్గొన్నారు.

విలేకర్ల సమావేశం అనంతరం ఉపగ్రహం నమూనాను చూపుతున్న ఇస్రో చైర్మన్ సోమనాథ్, శాస్త్రవేత్తలు

ఇస్రో శాస్త్రవేత్తలకు గవర్నరు, సిఎం అభినందనలు

జిఎస్ఎల్వి-ఎఫ్12 ద్వారా నావిక్ శాటిలైట్‌ను విజయవంతంగా కక్ష్యలోకి ప్రవేశపెట్టిన ఇస్రో శాస్త్రవేత్తలకు గవర్నరు జస్టిస్ ఎస్.అబ్దుల్ నజీర్, ముఖ్యమంత్రి వైఎస్.జగన్మోహన్‌రెడ్డి అభినందనలు తెలిపారు. ఇస్రో ప్రయోగించిన రెండవతరం ఉపగ్రహంలో మొదటిదైన ఎన్‌విఎస్-01 నావిగేషన్ సేవల కొనసాగింపును నిర్ధారిస్తుందని పేర్కొన్నారు. భవిష్యత్తులో మరెన్నో విజయాలు సాధించాలని కోరుకుంటున్నట్లు పేర్కొన్నారు. ఈ మేరకు సోమవారం వారు వేర్వేరుగా ప్రకటనలు విడుదల చేశారు.



1 నుంచి రేషన్ షాపుల్లో రాగులు

- రాయలసీమ 3 జిల్లాల్లో అమలు

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

రాయలసీమలోని మూడు జిల్లాల్లో జూన్ 1 నుంచి ప్రజాపంపిణీ వ్యవస్థ ద్వారా రాగులు పంపిణీ చేయనున్నారు. ఈ మేరకు ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. కర్నూలు, శ్రీసత్యసాయి, అనంతపురం జిల్లాల్లోని రేషన్ షాపుల ద్వారా జూన్ 1 నుంచి ఒక్కో రేషన్ కార్డుకు గరిష్టంగా మూడు కిలోలు బియ్యానికి బదులు రాగులను ఉచితంగా ఎమ్‌డియు వాహనాల ద్వారా ఇంటి వద్దనే పంపిణీ చేయనున్నారు. ఇందులో ఎటువంటి బలవంతం లేదని, కార్డుదారుల ఇష్టం బట్టి బియ్యం లేదా రాగులు తీసుకోవచ్చని పౌరసరఫరాలశాఖ పేర్కొంది. రాగులు పంపిణీ ద్వారా సుమారు 10 లక్షల కార్డుదారులకు లబ్ధి చేకూరనుంది. పూర్తిస్థాయి నిల్వలు చేరుకోగానే రాయలసీమలోని మిగిలిన జిల్లాల్లో జులై 1 నుంచి రాగులు ఉచిత పంపిణీని ప్రభుత్వం చేపట్టనుంది. 2023ను మిల్లెట్ సంవత్సరంగా ప్రకటించి ఇప్పటికే నంద్యాల జిల్లాలో జొన్నల పంపిణీని ప్రభుత్వం చేపట్టింది. ప్రజాపంపిణీ వ్యవస్థకు సంబంధించి ఏమైనా సమస్యలుంటే 1967 టోల్ ఫ్రీ నెంబరుకు తెలియజేయాలని పౌరసరఫరాలశాఖ పేర్కొంది.

రెజ్లర్లకు బెదిరింపులు

- అగ్రశ్రేణి మల్లయోధులతో సహా 12 మందిపై కేసు
- పోలీసుల దిగ్బంధనం జంతర్ మంతర్
- బ్రిజ్‌భూషణ్‌పై కేసు నమోదుకు ఏడు రోజులు, మాపై ఏడు గంటల్లోనే కేసు: వినేశ్ ఫొగాట్
- 1న దేశవ్యాప్త ఆందోళనలకు పది కేంద్ర కార్మిక సంఘాల పిలుపు

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

పార్లమెంట్ నూతన భవన ప్రారంభోత్సవం రోజునే.. అగ్రశ్రేణి రెజ్లర్ల ఆందోళనను పోలీసులు అడ్డుకున్న తీరు యావత్ దేశాన్ని దిగ్భ్రాంతికి గురిచేసింది. లైంగిక వేధింపులకు పాల్పడిన రెజ్లింగ్ ఫెడరేషన్ మాజీ అధ్యక్షుడు బ్రిజ్ భూషణ్ శరణ్ సింగ్‌ను అరెస్టు చేయాలని ఆందోళన చేస్తున్న రెజ్లర్లు.. ఆదివారం కొత్త పార్లమెంట్ వద్దకు ర్యాలీగా వెళ్లేందుకు సిద్ధమవ్వగా.. వారిని పోలీసులు బలవంతంగా అదుపులోకి తీసుకున్నారు. ఈ ఘటనలో పోలీసులు వారిపై కేసు నమోదు చేశారు. వారి ఆందోళన కొనసాగితే దేశ ప్రతిష్ఠకు భంగం కలుగుతుందని పోలీసులు తమ ఎఫ్ఐఆర్‌లో పేర్కొన్నారు. ఢిల్లీ పోలీసుల తీరుపై సర్వత్రా విమర్శలు వెల్లువెత్తున్నాయి. ఢిల్లీ పోలీసులకు వ్యతిరేకంగా సోషల్ మీడియా భగ్గుమంది. టోక్యో ఒలింపిక్ విజేత నీరాజ్‌చోప్రాతో సహా పలువురు క్రీడాకారులు, అథ్లెట్లు పోలీసుల చర్యను ఖండించారు.

అగ్రశ్రేణి రెజ్లర్లతో సహా 12 మందిపై కేసు నమోదు

అల్లర్లకు పాల్పడటం, ప్రభుత్వ అధికారుల విధులను అడ్డుకోవడం వంటి ఆరోపణలపై ఢిల్లీ పోలీసులు కేసు నమోదు చేశారు. అగ్రశ్రేణి రెజ్లర్లు సాక్షి మాలిక్, వినేశ్ ఫొగాట్, బజరంగ్ పునియా సహా 12 మందిపై ఈ ఎఫ్ఐఆర్ నమోదైంది. దీన్ని రెజ్లర్లు తీవ్రంగా ఖండించారు. "బ్రిజ్ భూషణ్ లైంగిక వేధింపులకు పాల్పడ్డారని మేం ఫిర్యాదు చేస్తే ఆయనపై కేసు నమోదు చేసేందుకు ఢిల్లీ పోలీసులకు ఏడు రోజులు పట్టింది. శాంతియుతంగా నిరసన చేస్తున్న మాపై ఏడు గంటల్లోనే కేసు పెట్టారు" అని వినేశ్ ఫొగాట్ ఆవేదన వ్యక్తం చేశారు.

మార్ఫింగ్ ఫొటోలు వైరల్..

రెజ్లర్లను బలవంతంగా అదుపులోకి తీసుకున్న పోలీసులు.. వారిని బస్సుల్లో ఎక్కించి వేర్వేరు చోట్లకు తరలించారు. ఆ ఫొటోలనుకొందరు మార్ఫింగ్ చేయడంతో అవి సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. ఆ మార్ఫింగ్ ఫొటోల్లో వినేశ్ ఫొగాట్, సంగీత ఫొగాట్ పోలీసు వ్యాన్లో కూర్చుని నవ్వుతూ సెల్ఫీ తీసుకున్నట్లుగా ఉంది. దీనిపై సాక్షి మాలిక్ స్పందిస్తూ.. "అవి నిజమైన ఫొటోలు కాదు. కొందరు కావాలనే మార్ఫింగ్ చేశారు. అలాంటి వారికి సిగ్గు లేదు. వారిని దేవుడు ఎలా సృష్టించాడో అర్థం కావట్లేదు. మాకు చెడ్డపేరు తీసుకొచ్చేందుకే ఇలాంటి ప్రయత్నాలు చేస్తున్నారు' అని మిగతా 5లో

కాల్చి చంపుతాం : రిటైర్డ్ ఐపిఎస్ అధికారి

రెజర్లపై రిటైర్డ్ ఐపిఎస్ ట్విట్టర్‌లో తీవ్ర వ్యాఖ్యలు చేశారు. పునియా అన్నట్లు వస్తున్న వార్తలపై స్పందిస్తూ రిటైర్డ్ ఐపిఎస్, కేరళ పోలీస్ మాజీ చీఫ్ ఎన్‌సి ఆస్తానా ట్వీట్ చేశారు. 'పరిస్థితులు బట్టి మీపై కాల్పులు జరుపుతారు తప్ప మీరు చెబితే కాదు. ఒక బస్తా చెత్తను పడేసినట్లే.. మిమ్మల్ని లాగి పడవేస్తాం. సెక్షన్ 129 ప్రకారం పోలీసులకు కాల్చులు జరిపే అధికారం ఉంది. సమయం వస్తే ఆ కోరిక నెరవేరుతుంది. అందుకే మీరు ముందు చదువుకుని ఉండాలి. పోస్ట్‌మార్టం టేబుల్‌పై మళ్లీ కలుద్దాం" అంటూ రెజర్లను ఉద్దేశించి ఆయన తీవ్ర వ్యాఖ్యలు చేశారు.

వెన్నుచూపే ప్రశ్నే లేదు : పునియా

ఈ ట్వీట్ పై భజరంగ్ పునియా స్పందిస్తూ.."ఈ ఐపిఎస్ అధికారి మమ్మల్ని కాల్చడం గురించి మాట్లాడుతున్నారు. సోదరా, మేము మీ ముందు ఉన్నాం. ఎక్కడికి రావాలో చెప్పండి. మీ బుల్లెట్లకు మా చాతీని చూపుతామే తప్ప వెన్నుచూపే ప్రశ్నే లేదని మీకు ప్రమాణం చేస్తున్నా. ఇప్పటి వరకు రెజర్లు బుల్లెట్లు మినహా మిగతావన్నింటినీ ఎదుర్కొన్నారు. ఇక మిగిలింది అదొక్కటే, అది కూడా తీసుకురండి" అంటూ హిందీలో ట్వీట్ చేశారు.

'ఉపాధి' రద్దుకు కేంద్రం కుట్ర

- పనుల కోసం రాజకీయ నేతలను నిలదీయాలి
- మచిలీపట్నం ధర్నాలో బివి రాఘవులు

కార్యక్రమానికి హాజరైన వ్యవసాయ కార్మికులు, మాట్లాడుతున్న బి.వి.రాఘవులు

ప్రజాశక్తి- కృష్ణా ప్రతినిధి

మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేసి కాలక్రమంలో దాన్ని రద్దు చేయడానికి కేంద్ర ప్రభుత్వం కుట్ర చేస్తోందని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షులు, సిపిఎం పొలిట్‌బ్యూరో సభ్యులు బి.వి.రాఘవులు అన్నారు. తొమ్మిదేళ్ల బిజెపి మోడీ పాలనలో కేంద్ర బడ్జెట్ కేటాయింపుల్లో ఉపాధి హామీ పనులకు కోత పెడుతూ రావడమే దీనికి నిదర్శనమని తెలిపారు. ఉపాధి హామీ చట్టం పరిరక్షణకు, ఈ చట్టాన్ని మరింత మెరుగుపరుకోవడానికి ఎపి వ్యవసాయ కార్మిక సంఘం కృష్ణా జిల్లా కమిటీ ఆధ్వర్యంలో మచిలీపట్నం కలెక్టరేట్ ధర్నా చౌక్ వద్ద సోమవారం కలెక్టర్‌తో రాయబారం, ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఆర్.రఘు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో రాఘవులు మాట్లాడుతూ ఉపాధి చట్టం ప్రకారం కార్మికులకు వంద రోజులు పని కల్పించడానికి రూ.2.70 లక్షల కోట్లు అవసరమవుతాయని తెలిపారు. బిజెపి ప్రభుత్వం గతేడాది బడ్జెట్ కేటాయింపుల్లో రూ.23 వేల కోట్లు కోత విధించిందన్నారు. ఈ ఏడాది కేవలం రూ.60 వేల కోట్లు మాత్రమే కేటాయించిందని తెలిపారు. ఈ కేటాయింపులు దేశంలోని జాబ్‌కార్డు హోల్డర్లందరికీ 16 రోజులు పని కల్పించడానికి మాత్రమే సరిపోతాయన్నారు. కృష్ణా జిల్లాలో సగటున 40 రోజులు పని కల్పిస్తున్నట్లు చెబుతున్నారని, దేశవ్యాప్తంగా ఆ మేరకు కార్మికులకు పని కల్పించాలన్నా బడ్జెట్లో రూ.1.25 లక్షల కోట్లు అవసరమవుతాయని తెలిపారు. ఇలా క్రమంగా ఉపాధి హామీ పనులకు నిధులు తగ్గించి కార్మికులే పనికి రావడం లేదని చెబుతూ ఉపాధి చట్టాన్ని రద్దు చేసేందుకు కేంద్రం కుట్ర చేస్తోందన్నారు. దీనిలో భాగంగానే పనిచేయకుండానే కార్మికులు డబ్బులు తీసుకుంటున్నారని, సోమరిపోతులు అవుతున్నారని పెద్ద ఎత్తున దుష్ప్రచారం చేస్తోందని తెలిపారు. ఈ వాదనలన్నీ వ్యవసాయ కార్మికులను అవమానించడానికేనని, కార్మికులను ఇంకా దగా చేయడానికి చేసే ప్రయత్నాలని అన్నారు. వాస్తవంగా ఉపాధి హామీ పనులు దేశానికి ఎంతో ఉపయోగపడుతున్నాయని తెలిపారు. దేశంలో పెట్టుబడిదారులకు ప్రభుత్వం రూ.16 లక్షల కోట్ల మేర రుణాలు మాఫీ చేసిందని, ఈ నిధులను ఉపాధి చట్టానికి కేటాయిస్తే దేశంలో ప్రతి వ్యవసాయ కార్మికునికీ 15 ఏళ్లపాటు వంద రోజులు పని కల్పించేందుకు సరిపోతాయని వెల్లడించారు. ఓట్ల కోసం వచ్చే పార్టీల నాయకులను ఈ చట్టం ద్వారా గ్రామాల్లో వంద రోజులు పని కల్పించాలని డిమాండ్ చేయాలని రాఘవులు కోరారు. వంద రోజులు పని కల్పించడానికి ఎవరు అండగా నిలుస్తారో గుర్తించాలన్నారు. గ్రామాల్లో ఇబ్బందుల పరిష్కారానికి జిల్లా యంత్రాంగంపై ఒత్తిడి తీసుకు రావాలని, సమస్యలపై మండల, మిగతా 5లో

ఎంహెచ్ స్మారక ఉత్తమ జర్నలిస్టు అవార్డు-2023

ఎంట్రీలకు ఆహ్వానం

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

ప్రజాశక్తి దినపత్రిక వ్యవస్థాపక సంపాదకులు మోటూరు హనుమంతరావు స్మృత్యర్థం పాత్రికేయ రంగంలో ఉత్తమ కృషి చేసిన జర్నలిస్టులను సత్కరించేందుకు ఎంహెచ్ స్మారక ఉత్తమ జర్నలిస్టు అవార్డును నెలకొల్పి రెండు దశాబ్దాలు కావస్తున్నది. కోవిడ్ మహమ్మారి కారణంగా 2020, 2021 సంవత్సరాల్లో మినహా ప్రతి యేటా క్రమం తప్పకుండా ఈ పురస్కారాన్ని ప్రజాశక్తి సాహితీ సంస్థ అందజేస్తూ వస్తున్నది. 2023సంవత్సరానికి ఉత్తమ జర్నలిస్టు అవార్డు కోసం ఎంట్రీలను ఆహ్వానిస్తున్నట్లు ప్రజాశక్తి సాహితీ సంస్థ కార్యదర్శి ఎంవిఎస్ శర్మ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. సీనియర్ సంపాదకులు తెలకపల్లి రవి అధ్యక్షతన నాగార్జున యూనివర్సిటీ జర్నలిజం విభాగం అధిపతి ప్రొఫెసర్ జి అనిత, సీనియర్ జర్నలిస్టు నల్లి ధర్మారావులతో కూడిన త్రిసభ్య కమిటీ ఈ ఏడాది అవార్డు కోసం ఏదేని ప్రజా సమస్యపై రాసిన క్షేత్ర స్థాయి వార్తా కథనాలను, ఫీచర్స్‌ను ఎంట్రీలుగా ఆహ్వానించాలని నిర్ణయించింది. 2022 మే 1నుంచి 2023 ఏప్రిల్ 30లోపు తెలుగు దిన పత్రికల్లో, స్పెషల్స్‌లో ప్రచురితమైన వార్తా కథనాలు, ఫీచర్స్ మాత్రమే పంపాలి. ఉభయ తెలుగు రాష్ట్రాలకు చెందిన జర్నలిస్టులు ఎంట్రీలు పంపవచ్చు. ఎంట్రీతోపాటు ఇది నా సొంత రచన, ఎవరినీ అనుకరించినది కాదు అని స్వీయ ధ్రువీకరణ పత్రం ఒకటి జతచేసి పంపాలి. తమకు నచ్చిన మంచి సమస్యాత్మక కథనాన్ని ఇతరులైనా పంపవచ్చు. అచ్చయిన తేదీ, ఎడిషన్ వివరాలు జత చేయాలి. ఒక్కొక్కరు ఒకటి లేదా రెండు వార్తాకథనాలను మాత్రమే పంపాలి. ఎంట్రీలు 2023 జూన్ 10 కల్లా మాకు అందేట్లు చూడాలి. కవర్‌పై 'ఎంహెచ్ స్మారక ఉత్తమ జర్నలిస్టు అవార్డు-2023 కోసం' అని స్పష్టంగా పేర్కొనాలి. ఇ-మెయిల్ ద్వారా కూడా పంపవచ్చు. అవార్డు విజేతకు 2023 జూన్ మూడవ వారంలో పుట్టపర్తిలో జరిగే ఎంహెచ్ స్మారకోపన్యాస సభలో జ్ఞాపిక, రూ.10 వేలు నగదు ఇచ్చి సముచిత రీతిలో సత్కరించడం జరుగుతుంది. ప్రజాశక్తి సాహితీ సంస్థ, ప్రజాశక్తి భవనం, అమరారెడ్డి కాలనీ, తాడేపల్లి, గుంటూరు జిల్లా, పిన్: 522501 చిరునామాకు ఎంట్రీలు పంపాలని, ఇ-మెయిల్ psmhaward@gmail.com కు పంపాలని సంస్థ కార్యదర్శి ఎంవిఎస్ శర్మ కోరారు.

విగ్రహాలు కాదు.. వికాస కేంద్రాలు కావాలి

- జక్కా వెంకయ్య భవన శంకుస్థాపనలో పి.మధు

కర్ణాటకలో ఘోర ప్రమాదం

- ఇద్దరు చిన్నారులుసహా 10 మంది మృతి

ప్రయివేటు భాగస్వామ్యంతో మోడల్ పత్తి ప్లాంట్లు

- ఆరు జిల్లాల్లో 17 క్లస్టర్ల ఎంపిక

లోపలి పేజీలో..

రూ.793 కోట్ల ఆస్తులు అటాచ్

- మార్గదర్శిపై జిఓ 104 విడుదల చేసిన హోంశాఖ

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

మార్గదర్శి చిట్‌ఫండ్ ప్రైవేట్ లిమిటెడ్ (ఎంసిఎఫ్‌పిఎల్)కు చెందిన సుమారు రూ.793 కోట్ల విలువైన చరాస్తులు సిఐడి సోమవారం అటాచ్ చేస్తూ మధ్యంతర ఉత్తర్వులిచ్చింది. మార్గదర్శి ఖాతాదారుల రక్షణ కోసమే ఆస్తులను అటాచ్ చేస్తున్నట్లు పేర్కొంది. ఇందుకు సంబంధించి రాష్ట్ర హోంశాఖ జిఓ 104ను విడుదల చేసింది. నిధుల మళ్లింపు, చట్ట వ్యతిరేక స్కీమ్‌ల నిర్వహణ, సబ్‌స్క్రిప్షన్ నిధులు చెల్లించకపోవడం వంటి అక్రమాలకు పాల్పడినట్లు సిఐడి పేర్కొంది. చిట్స్ ఖాతాదారుల భద్రత కోసం ఆస్తులు అటాచ్ చేస్తున్నట్లు తెలిపింది. మార్గదర్శిలో ఛైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్, ఫోర్‌మెన్, ఆడిటర్లు నేరానికి పాల్పడినట్లు పేర్కొంది. మార్గదర్శి ద్వారా సేకరించిన డబ్బును హైదరాబాద్ కార్పొరేట్ ఆఫీస్ ద్వారా మ్యూచువల్ ఫండ్‌లో పెట్టుబడులు పెట్టినట్లు వెల్లడించింది. వడ్డీలిస్తామని చట్టవిరుద్ధంగా డిపాజిట్లను సేకరించడం, అక్రమంగా నిధులు మళ్లించినట్లు తెలిపింది. ఇన్‌కమ్ ట్యాక్స్ చట్ట ఉల్లంఘనలకు పాల్పడ్డారని పేర్కొంది. రాష్ట్రంలో 37 బ్రాంచ్‌ల ద్వారా మార్గదర్శి వ్యాపారం చేస్తుండగా, ఇందుకు సంబంధించి 1,989 చిట్స్ గ్రూపులు, తెలంగాణలో 2,316 చిట్స్ గ్రూప్‌లు క్రియాశీలకంగా ఉన్నాయని తెలిపింది. ఆర్‌బిఐ నిబంధనలకు విరుద్ధంగా మార్గదర్శి కార్యకలాపాలు నడుస్తున్నాయని, ఖాతాదారుల డబ్బును వివిధ రంగాలకు మళ్లించిందని పేర్కొంది. దర్యాప్తు సమయంలో రెగ్యులర్ అప్‌డేట్లు అందిస్తామని తెలిపింది. దర్యాప్తు నిష్పక్షపాతంగా నిర్వహిస్తున్నట్లు పేర్కొంది. సిఐడి గతంలో ఎమ్‌సిఎఫ్‌పిఎల్‌తో సంబంధం ఉన్న రామోజీరావు, శైలజాకిరణ్‌పై ఇండియన్ పీనల్‌కోడ్, ఆంధ్రప్రదేశ్ ప్రొటెక్షన్ ఆఫ్ డిపాజిటర్స్ ఇన్ ఫైనాన్సియల్ ఎస్టాబ్లిష్‌మెంట్ యాక్ట్-1999, చిట్‌లోని వివిధ సెక్షన్ల కింద 7 ఎఫ్ఆర్ఐలు నమోదు చేసినట్లు ఉత్తర్వుల్లో పేర్కొంది. ఫండ్స్ యాక్ట్ 1982, భారతీయ శిక్షాస్మృతిలోని 34, 120(బి), 409, 420, 477(ఎ) కింద ఎఫ్ఐఆర్‌లు నమోదు చేసినట్లు వెల్లడించింది. వీటితోపాటు ఆంధ్రప్రదేశ్ ప్రొటెక్షన్ ఆఫ్ డిపాజిటర్స్ ఇన్ ఫైనాన్షియల్ ఎస్టాబ్లిష్‌మెంట్ యాక్ట్, 1999లోని సెక్షన్ 5, చిట్ ఫండ్స్ యాక్ట్, 1982లోని సెక్షన్ 76,79 యాక్ట్ కింద కేసులు నమోదైనట్లు తెలిపింది. విచారణ సమయంలో రసీదుల ముసుగులో ఎంసిఎఫ్‌పిఎల్ చేసిన అక్రమ డిపాజిట్ల వైపు చూపుతున్న సాక్ష్యాలను వెలికితీసిందని, చిట్ చందాదారుల ప్రయోజనాలను పరిరక్షించాల్సిన ఆవశ్యకతను గుర్తించి ఆర్థిక ఆస్తులను అటాచ్ చేసేందుకు అనుమతి కోరుతూ సిఐడి రాష్ట్ర ప్రభుత్వానికి లేఖ రాసినట్లు పేర్కొంది.

ఎస్ఐని కారుతో ఢీ కొట్టేందుకు ప్రయత్నం

ప్రజాశక్తి- హైదరాబాద్ బ్యూరో

అర్ధరాత్రి వేళ 44వ జాతీయ రహదారిపై దొంగల ముఠా హల్‌చల్ చేసింది. కొన్ని రోజులుగా వ్యవసాయ క్షేత్రాల్లో ట్రాన్స్‌ఫార్మర్ కాయిల్స్, కాపర్ వైర్లను దొంగిలిస్తున్న ముఠా కోసం నిజామాబాద్ జిల్లా ఇందల్‌వాయి టోల్‌ప్లాజా వద్ద అర్ధరాత్రి కాపు కాశారు. బారికేడ్లను రోడ్డుకు అడ్డంగా పెట్టి తనిఖీలు చేపట్టారు. దొంగల ముఠా ప్రయాణిస్తున్న కారు వేగంగా వచ్చి బారికేడ్లను ఢీకొట్టింది. కారులో ఉన్న వారిని అదుపులోకి తీసుకోవాలని చూసిన దర్పల్లి ఎస్ఐ వంశీకృష్ణారెడ్డిని కారుతో ఢీకొట్టేందుకు ప్రయత్నించారు. తప్పించుకున్న ఎస్ఐ వారిపై రెండు రౌండ్‌లు కాల్పులు జరిపారు. కొద్దిదూరం వెళ్లిన దుండగులు సదాశివనగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని మల్లుపేట వద్ద కారును వదిలేసి పరారయ్యారు. రాజస్థాన్ దొంగల ముఠాగా పోలీసులు అనుమానిస్తున్నారు. ఎస్ఐ వంశీకృష్ణారెడ్డి ఫిర్యాదు మేరకు ఇందల్వాయి పోలీస్ స్టేషన్‌లో ఈ ముఠాపై కేసు నమోదు చేశారు.

ఏం సాధించారు?

- ఆర్థిక వ్యవస్థ అతలాకుతలం
- కీలక రంగాలకు మొండిచేయి
- మోడీ పాలనకు తొమ్మిదేళ్లు



న్యూఢిల్లీ : ప్రధాని నరేంద్ర మోడీ పాలనకు తొమ్మిదేళ్లు. 2014 మే 26న ప్రధాని పదవిని చేపట్టారు. దేశంలో ఎక్కువ కాలం ఆ పదవిలో కొనసాగిన నాలుగో నేతగా, తొలి కాంగ్రెసేతర నాయకుడిగా ఆయన ఘనతవహించారు. గతంలో జవహర్‌లాల్ నెహ్రూ, ఇందిరాగాంధీ, మన్మోహన్ సింగ్ ఎక్కువ కాలం ఆ పదవిని నిర్వహించినా వారంతా కాంగ్రెస్‌కు చెందిన వారే. ఇక మోడీ హయాంలో ఆర్థిక రంగంలో దేశం తిరోగమన బాట పట్టింది. రాజ్యాంగ విలువలను మంటగలిపేలా కీలకమైన పార్లమెంటరీ, న్యాయ వ్యవస్థలపైన, దేశ సమైక్యత సమగ్రతలకు ఆలంబనగా ఉన్న సమాఖ్య వ్యవస్థపైన ఎడాపెడా దాడులు చేస్తున్నది. విద్య, ఆరోగ్యం వంటి అనేక కీలక రంగాలు అభివృద్ధికి ఆమడదూరంలో ఉన్నాయి. ఆ వివరాలను పరిశీలిస్తే...

అంతులేని ఆర్థిక అసమానతలు

ప్రపంచంలో అతి పెద్ద ఆర్థిక వ్యవస్థలలో మన దేశం ఐదో స్థానంలో ఉంది. అమెరికా, చైనా, జపాన్, జర్మనీ దేశాల తర్వాతి స్థానంలో భారత్ ఉన్నది. 2025 నాటికి అయిదు ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా భారత్‌ను మార్చేస్తామని డాంబికాలు పలికిన ప్రభుత్వం రివర్స్‌లో పయనిస్తున్నది. ఇటీవలి సంవత్సరాలలో జిడిపి వృద్ధి రేటులో ఇది స్పష్టంగా ప్రతిబింబిస్తున్నది. కోవిడ్‌కు ముందే ప్రారంభమైన ఆర్థిక మాంద్యం ఆ తరువాత కూడా పెద్దగా పుంజుకున్నది లేదు. కీలకమైన పారిశ్రామిక, వ్యవసాయ రంగాలన్నీ సంక్షోభంలో కొట్టుమిట్టాడుతున్నాయి. 2016-17లో 8 శాతం వృద్ధిరేటు నమోదయింది. ఆ తర్వాత తిరోగమనమే తప్ప పురోగమనం కనిపించడం లేదు. 2017-18లో వృద్ధిరేటు 6.8 శాతానికి పడిపోయింది. ఆ సంవత్సరంలోనే జిఎస్‌టిని ప్రవేశపెట్టారు. 2018-19లో వృద్ధిరేటు 6.45 శాతానికి, 2019-20లో 3.87 శాతానికి తగ్గింది. 1920-21లో...అంటే కోవిడ్ కాలంలో ఈ రేటు -5.83 శాతానికి పడిపోయింది. వృద్ధి రేటు మైనస్‌లో పడిన సంవత్సరంతో పోల్చి ఆ తరువాతి సంవత్సరం (2021-22)లో 9.05 శాతం సాధించామని భుజాలెగరేసింది. వాస్తవానికి అది పెరుగుదల కాదు. 2022-23లో మళ్లీ తగ్గి 7శాతం వద్ద నిలిచింది. అయినా 2018 నాటి స్థితికి ఇంకా చేరుకోలేదు. తలసరి ఆదాయంలో కూడా అసమానతలు పెరిగాయి. గత తొమ్మిది సంవత్సరాలలో వార్షిక తలసరి ఆదాయం -8.86% నుండి 7.59 మధ్య కొనసాగింది.

గ్రామీణ ప్రాంతాలలో ఉపాధి కరువు

జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో చేరుతున్న లబ్ధిదారుల సంఖ్య ప్రతి ఏటా పెరుగుతుంటే, ప్రభుత్వం దీనికి తగినట్లుగా నిధుల కేటాయింపులు పెంచాల్సింది పోయి ప్రతి ఏటా కోత పెడుతున్నది. 2014-15లో 4.14 కోట్ల కుటుంబాలు ఈ పథకాన్ని వినియోగించుకోగా ఆ సంఖ్య 2020-21 నాటికి 7.25 కోట్లకు చేరింది.

ఆరోగ్య రంగంపై శీతకన్ను

మోడీ ప్రభుత్వం ఆరోగ్య రంగంపై శీతకన్ను వేసింది. కోవిడ్ మహమ్మారి దేశాన్ని కుదిపేసినా ఈ రంగంపై ప్రభుత్వ వ్యయం పెంచడానికి బదులు కుదించివేసింది. 2014-15 నుండి 2022-23 వరకూ ఈ రంగంపై పెట్టిన ఖర్చు జీడీపీలో కేవలం రెండు శాతం లోపే ఉంది. ప్రజారోగ్యంపై పెడుతున్న ఖర్చులో కేంద్ర ప్రభుత్వ మిగతా 5లో

రెజ్లర్ల అరెస్టు అన్యాయం

- సిఐటియు రాష్ట్ర కమిటీ

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

న్యాయం చేయాలని కోరుతూ పార్లమెంటు భవనంవైపు వెళుతున్న రెజర్లను అరెస్టు చేయడం అన్యాయమని సిఐటియు రాష్ట్ర కమిటీ పేర్కొంది. ఈ మేరకు సిఐటియు రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎవి నాగేశ్వరరావు, సిహెచ్ నరసింగరావు సోమవారం ప్రకటన విడుదల చేశారు. బలవంతపు అరెస్టులను ఖండించారు. ఇప్పటి వరకూ కొనసాగిన నిరసన శిబిరాన్ని కూడా తొలగించి మోడీ ప్రభుత్వం తన నిరంకుశత్వాన్ని చాటుకుందని విమర్శించారు. రెజ్లింగ్ ఫెడరేషన్ అధ్యక్షులు తమను లైంగికంగా వేధిస్తున్నాడని ఫిర్యాదు చేసినా ఇంతవరకు కేసు నమోదు చేయలేదని పేర్కొన్నారు. మోడీ ప్రభుత్వం చేస్తున్న పనులకు, చెబుతున్న మాటలకు పొంతన లేదని అన్నారు. ఇటువంటి దుర్మార్గపు ప్రభుత్వ చర్యలను కార్మికవర్గం ఖండించాలని కోరారు.

మమతా బెనర్జీ, కెసిఆర్‌వి విధ్వంసకర విధానాలు

- పురోగతి లేకే ఎపి అప్పులపాలు
- కేంద్ర మంత్రి భగవంత్ కుబా

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

పశ్చిమ బెంగాల్, తెలంగాణ ముఖ్యమంత్రులు మమతా బెనర్జీ, కెసిఆర్ విధ్వంసకర విధానాలు అమలు చేస్తున్నారని, పురోగతి లేకే రాష్ట్రం అప్పుల ఆంధ్రప్రదేశ్‌గా మారిందని కేంద్ర ఎరువులు, రసాయనశాఖ మంత్రి భగవంత్ కుబా పేర్కొన్నారు. విజయవాడలోని పార్టీ రాష్ట్ర కార్యాలయంలో తొమ్మిదేళ్ల మోడీ పాలనపై సోమవారం కేంద్ర మంత్రి పవర్‌పాయింట్ ప్రెజెంటేషన్ ఇచ్చారు. అనంతరం మీడియాతో చిట్‌చాట్ చేశారు. పోలవరంపై రాష్ట్ర ప్రభుత్వ వైఖరి బాగాలేదన్నారు. నీతి ఆయోగ్, రాష్ట్ర ప్రభుత్వం పోలవరంపై ప్రత్యేకంగా చర్చించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. రాష్ట్ర పునర్విభజన చట్టంలోని పలు అంశాలను అమలు చేశామన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర అధ్యక్షులు సోము వీర్రాజు, జాతీయ కార్యదర్శి సునీల్ దేవధర్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి విష్ణువర్ధన్‌రెడ్డి, చందు సాంబశివరావు పాల్గొన్నారు.

మృతదేహంతో ఆందోళన చేస్తున్న బంధువులు

పిడుగుపాటుకు బాలుడి మృతి

- న్యాయం చేయాలంటూ రోడ్డెక్కిన బంధువులు

ప్రజాశక్తి - గడివేముల (నంద్యాల)

నంద్యాల జిల్లా గడివేముల మండల కేంద్రంలో సోమవారం సాయంత్రం ఈదురు గాలులు, ఉరుములు మెరుపులతో పిడుగుపడి చిన్నారి మృతిచెందారు. బాలుడి కుటుంబసభ్యుల కథనం ప్రకారం.. గడివేముల ఎరుకల పేటలో పిడుగుపాటుకు బాలుడు అనిరుద్ (8) మృతి చెందాడు. తల్లికి తీవ్ర గాయాలయ్యాయి. వారికి న్యాయం చేయాలంటూ బంధువులు రోడ్డెక్కారు. తాము గత 20 సంవత్సరాల నుండి ప్రభుత్వ స్థలంలో గుడిసెలు వేసుకొని జీవనం సాగిస్తున్నామన్నారు. మూడు రోజుల క్రితం తహశీల్దార్ సర్వే నిర్వహించి ఇంటి స్థలాలను ఇస్తామని గుడిసెలను ఖాళీ చేయించారని తెలిపారు. దిక్కుతోచక ఆరు బయట నివాసం ఉంటున్నారన్నారు. దీంతో పిడుగుపాటుకు బాలుడు మరణించాడని, తమకు న్యాయం చేయాలని, ఇంటి స్థలాలు మంజూరు చేయాలని కోరుతూ ధర్నా నిర్వహించారు. అధికారులు స్పందించి న్యాయం చేస్తామని హామీ ఇవ్వడంతో ధర్నా విరమించారు.

7న రాష్ట్ర మంత్రివర్గ సమావేశం

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

జూన్ 7న రాష్ట్ర మంత్రివర్గ సమావేశం జరగనుంది. సచివాలయంలోని మొదటి బ్లాక్‌లో ఉదయం 11 గంటలకు సిఎం జగన్‌మోహన్‌రెడ్డి అధ్యక్షతన మంత్రివర్గ భేటీ జరగనుంది. ఈ మేరకు అన్ని ప్రభుత్వ శాఖలూ ఆయా శాఖలకు సంబంధించిన ప్రతిపాదనలు పంపాలని సిఎస్ కార్యాలయం ఆదేశాలు జారీ చేసింది.

95 శాతం జువ్వలదిన్నె హార్బర్ పూర్తి : మంత్రి అమర్‌నాథ్

ప్రజాశక్తి-బిట్రగుంట (నెల్లూరు)

నెల్లూరు జిల్లా బోగోలు మండల పరిధిలోని రూ.300 కోట్లతో చేపట్టిన జువ్వలదిన్నె ఫిషింగ్ హార్బర్ నిర్మాణ పనులు 95 శాతం మేర పూర్తయ్యాయని రాష్ట్ర పరిశ్రమలు, ఐటి శాఖ మంత్రి గుడివాడ అమర్‌నాథ్ తెలిపారు. ఫిషింగ్ హార్బర్‌లో జరుగుతోన్న అభివృద్ధి పనులను రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి, కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి, కలెక్టర్ ఎం హరి నారాయణ, అధికారులతో కలిసి సోమవారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా అమర్‌నాథ్ మాట్లాడుతూ.. ఇప్పటికే 95 శాతం మేర పనులు పూర్తయ్యాయని, మౌలిక వసతులకు సంబంధించి మరో ఐదు శాతం పనులు మాత్రమే పూర్తి చేయాల్సి ఉందన్నారు. ఈ పనులను త్వరలో పూర్తిచేసి ముఖ్యమంత్రితో ప్రారంభోత్సవం చేసేందుకు చర్యలు చేపడతామని తెలిపారు. ఈ హార్బర్ ఏర్పాటుతో సుమారు ఆరు వేల మంది మత్స్యకారులకు ఉపాధి అవకాశాలు లభిస్తాయన్నారు. ఎపి మారిటైం బోర్డు చీఫ్ ఇంజనీర్ రాజగోపాల్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

సాగుతూ... ఆగుతూ

- నత్తనడకన హోటల్ మేనేజ్‌మెంట్ ఇన్‌స్టిట్యూట్ నిర్మాణం
- నిధుల విడుదలలో కేంద్రం తీవ్ర జాప్యం

ప్రజాశక్తి- కాకినాడ ప్రతినిధి

కాకినాడ జిల్లా యు.కొత్తపల్లి మండలం ఉప్పాడలో హోటల్ మేనేజ్‌మెంట్ ఇన్‌స్టిట్యూట్ నిర్మాణ పనులు నత్తనడకన సాగుతున్నాయి. హోటల్ మేనేజ్‌మెంట్ రంగంలో నిరుద్యోగులకు అవకాశాలు దక్కాలనే ఉద్దేశంతో మన రాష్ట్రంలో తొలిసారిగా ఈ ఇన్‌స్టిట్యూట్ నిర్మాణం చేపట్టారు. అయితే, పనుల్లో పెద్దగా ప్రగతి లేదు. నిధుల విడుదలలో కేంద్ర ప్రభుత్వ జాప్యం, సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం ఇందుకు ప్రధాన కారణం. 2014లో అప్పటి కేంద్ర పర్యాటక శాఖ మంత్రి చిరంజీవి చొరవతో స్టేట్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హోటల్ మేనేజ్‌మెంట్ సంస్థ రాష్ట్రానికి మంజూరైంది. దీన్ని కాకినాడ జిల్లా యు.కొత్తపల్లి మండలం మూలపేటలో నిర్మించేందుకు తొలుత నిర్ణయించారు. రూ.12 కోట్ల సిఎఫ్ఎ (సెంట్రల్ ఫైనాన్స్ అసిస్టెంట్) నిధులు కేటాయించారు. రూ.8 కోట్లు తరగతి భవనాలకు, రూ.2 కోట్లు హాస్టల్ భవన నిర్మాణానికి, మరో రూ.2 కోట్లు మౌలిక సదుపాయాల కల్పనకు ఖర్చు చేయాలని నిర్ణయించారు. కొన్ని రాజకీయ పరిణామాల నేపథ్యంలో మూలపేట నుంచి ఈ భవనాన్ని ఉప్పాడ హైస్కూలు ప్రాంగణంలోకి మార్చారు.

నిర్మాణ దశలో ఉన్న హోటల్ మేనేజ్‌మెంట్ ఇన్‌స్టిట్యూట్ భవనం

2015లో టిడిపి హయాంలో అప్పటి పంచాయతీరాజ్ శాఖ మంత్రి అయ్యన్నపాత్రుడు అక్కడ శంకుస్థాపన చేశారు. అనంతరం రూ.1.50 కోట్ల ఖర్చుతో పిల్లర్ల వరకూ పనులు జరిగాయి. హైస్కూల్ స్థలంలో నిర్మాణం సరికాదని స్థానికులు కొందరు కోర్టును ఆశ్రయించడంతో పనులకు బ్రేక్ పడింది.

2018లో ఇన్‌స్టిట్యూట్‌కు మూడు ఎకరాలు కేటాయించేలా న్యాయస్థానం ఉత్తర్వులు ఇచ్చింది. అయినా, దాదాపు నాలుగేళ్ల వరకూ నిర్మాణ పనులు ముందుకు కదలలేదు. గతేడాది అక్టోబరు నుంచి మళ్లీ పనులు ప్రారంభమైనా నత్తనడకన సాగుతున్నాయి. ఇప్పటివరకు కేంద్ర ప్రభుత్వం నుంచి రూ.4 కోట్లు మాత్రమే విడుదల కావడంతో పనుల్లో జాప్యం జరిగిందని అధికారులు చెబుతున్నారు. నిధుల విడుదలలో జాప్యం కారణంగా ఇది ఎప్పటికి పూర్తవుతుందో తెలియని పరిస్థితి ఉంది. ఇది పూర్తయితే మూడేళ్ల హోటల్ మేనేజ్‌మెంట్ కోర్సు 80 మంది, ఏడాదిన్నర డిప్లొమా కోర్సులు 200 మంది చదువుకునే అవకాశం ఉంది.

డిసెంబరు నాటికి పూర్తి చేస్తాం

ఇన్‌స్టిట్యూట్ నిర్మాణానికి న్యాయపరమైన చిక్కులన్నీ తొలగిపోయిన తర్వాత పనులు వేగంగా జరుగుతున్నాయి. ప్రస్తుతం రూ.4 కోట్లు నిధులు మాత్రమే విడుదలయ్యాయి. ఈ ఏడాది డిసెంబర్ నాటికి పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నాం.

- పసుపులేటి పొసయ్య, పర్యాటక శాఖ జిల్లా ఇన్‌ఛార్జి అధికారి

బాబు మేనిఫెస్టోను ప్రజలు నమ్మరు

- అన్నీ కాపీలే
- వైసిపి మంత్రులు, ఎమ్మెల్యేల విమర్శ

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు రాజమండ్రి మహానాడులో ప్రకటించిన తొలిదశ ఎన్నికల మేనిఫెస్టోను ప్రజలు నమ్మరని వైసిపి మంత్రులు, ఎమ్మెల్యేలు విమర్శించారు. ప్రకటించిన మేనిఫెస్టో కాపీ అని పేర్కొన్నారు. పేదలకు సెంటు స్థలం ఇస్తే సహించలేని చంద్రబాబు పేదలందర్నీ ధనికులుగా మారుస్తానంటే ఎవరు నమ్ముతారని సాంఘిక సంక్షేమశాఖ మంత్రి మేరుగ నాగార్జున ప్రశ్నించారు. సచివాలయంలో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కర్ణాటకలో కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన మేనిఫెస్టోను చంద్రబాబు కాపీ కొట్టారని విమర్శించారు. ప్రస్తుతం తమ ప్రభుత్వం అమలు చేస్తున్న అమ్మఒడి పథకాన్ని అమ్మకు వందనం పేరుతో కాపీ కొట్టారని ఆరోపించారు. పేదల్ని ధనికులను చేసిన చరిత్ర చంద్రబాబుకు ఏనాడూ లేదన్నారు. రైతుల ఆకలి చావులకు చంద్రబాబు దొంగ వాగ్దానాలే కారణమని ఆగ్రహం వ్యక్తం చేశారు. 2014 ఎన్నికల్లో మేనిఫెస్టోలో ఇచ్చిన 650 హామీల్లో కనీసం 10శాతం కూడా నెరవేర్చలేదన్నారు. తమ ప్రభుత్వం మేనిఫెస్టోలో ఇచ్చిన హామీల్లో 98.02 శాతం నెరవేర్చిందన్నారు. మహానాడులో చెత్త మేనిఫెస్టో విడుదల చేశారని గృహనిర్మాణశాఖ మంత్రి జోగి రమేష్ వైసిపి కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో విమర్శించారు. టిడిపి మేనిఫెస్టోను ఆయన చించి చెత్తబుట్టలో వేశారు. 14 ఏళ్లలో చంద్రబాబు చేయలేని కార్యక్రమాలను తాము 4 ఏళ్లలో చేసి చూపించామన్నారు. రాష్ట్రంలో రూ.2.11 లక్షల కోట్లను డిబిటి ద్వారా అక్కచెల్లెమ్మల ఖాతాల్లోకి సిఎం చేరవేశారని తెలిపారు. చంద్రబాబుకు జగన్ గురించి మాట్లాడే అర్హత లేదన్నారు. మేనిఫెస్టో పేరుతో చంద్రబాబు మరో మోసానికి తెర లేపారని మాజీ మంత్రి, ఎమ్మెల్యే కొడాలి వెంకటేశ్వరరావు (నాని) విమర్శించారు. చంద్రబాబు ప్రకటించిన మేనిఫెస్టోలు, వైఎస్ రాజశేఖర్‌రెడ్డి, వైఎస్ జగన్ ప్రకటించిన మేనిఫెస్టోలపై చర్చకు రావాలని సవాల్ విసిరారు.

చంద్రబాబు ఇచ్చిన హామీలను చూసి జనం నవ్వుకుంటున్నారని పురపాలక పట్టణ అభివృద్ధి శాఖ మంత్రి ఆదిమూలపు సురేష్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. గతంలో ఇచ్చిన హామీలను ఒక్కటి కూడా అమలు చేయలేదని, ఇప్పుడు కొత్తగా చెప్పే వాగ్దానాలను ప్రజలు నమ్ముతారా అని ప్రశ్నించారు. అబద్ధాలతో అధికారం దక్కించుకోవాలనే నైజం చంద్రబాబుది అని విమర్శించారు. హామీలు ఎన్ని ఇచ్చినా చంద్రబాబును ప్రజలు నమ్మరని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి జగన్‌పై ప్రజలకు అపారమైన నమ్మకం ఉందని చెప్పారు.

ట్రయల్ మేనిఫెస్టోకే కడుపుమంట

- టిడిపి మాజీమంత్రి ఆలపాటి

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు మహానాడులో విడుదల చేసిన ట్రయల్ మేనిఫెస్టోపై వైసిపి నేతలు, మంత్రులు కడుపుమంటతో కిందా మీద పడుతున్నారని మాజీమంత్రి, టిడిపి నేత ఆలపాటి రాజేంద్రప్రసాద్ విమర్శించారు. అసలైన మేనిఫెస్టో చూస్తే ఏమౌతుందోనని సందేహం కలుగుతుందన్నారు. టిడిపి కార్యాలయం ఎన్‌టిఆర్ భవన్‌లో సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. మేనిఫెస్టోపై మంత్రులు, మాజీమంత్రులు విమర్శలు చేయడం వారి భయానికి, అభద్రతా భావానికి నిదర్శనమని తెలిపారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్ ప్రతిపక్షంలో ఉన్నపుడు ఇచ్చిన హామీలెన్ని, అధికారంలోకి వచ్చాక నెరవేర్చినవి ఎన్నో మంత్రులు ప్రజలకు చెప్పాలని డిమాండ్ చేశారు. జగన్ తీసుకొచ్చిన బిసి ఫెడరేషన్లు కేవలం అప్పుల కోసమేనని ఆరోపించారు. బిసిలకు 17 మంత్రి పదవులు ఇచ్చిన జగన్ వారిపై పెత్తనాన్ని రెడ్లకు ఎందుకు అప్పగించారో బిసి మంత్రులు చెప్పాలని డిమాండ్ చేశారు. నాలుగేళ్లలో ఢిల్లీ నుంచి జగన్ రాష్ట్రానికి ఏం తీసుకొచ్చారో తెలియజేస్తూ వాస్తవాలతో శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

జగనే అసలైన పెత్తందారు : కొల్లు రవీంద్ర

రాష్ట్రంలో సిఎం జగన్‌మోహన్ రెడ్డిని మించిన పెత్తందారు మరెవరూ లేరని మాజీమంత్రి, టిడిపి పొలిట్‌బ్యూరో సభ్యులు కొల్లు రవీంద్ర విమర్శించారు. తన దోపిడీ లక్షణాన్ని ఎదుటివారికి అంటగట్టడం జగన్ నైజమని ఒక ప్రకటనలో ఆగ్రహం వ్యక్తం చేశారు. దేశంలోనే అత్యంత ధనవంత ముఖ్యమంత్రి జగన్ అని ది ప్రింట్ మ్యాగజైన్ పేర్కొందని తెలిపారు. కడప ఎంపి సీటుపై భిన్నాభిప్రాయం వ్యక్తం చేసిన బాబాయిపై గొడ్డలివేటు వేయించడం, నరహంతకుల్ని కాపాడటం పెత్తందారితనం కాక మరేమవుతుందని ప్రశ్నించారు. పంచాయతీలు, పురపాలక సంఘాల తీర్మానాలు లేకుండా ఆ సంస్థల నిధులు రూ.12 వేలకోట్లు దారిమళ్లించారని ఆరోపించారు. పాస్టర్ల గౌరవ వేతనం చెల్లించాలని టిడిపి క్రిస్టియన్ సెల్ అధ్యక్షులు ఈటె స్వామిదాస్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ నిధులను వెంటనే విడుదల చేయాలని క్రిస్టియన్ కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్ మస్తాన్‌వలీని కలిసి వినతిపత్రం అందించారు. మూడు నెలల నుంచి పాస్టర్లకు గౌరవ వేతనం రావడం లేదని స్వామిదాస్ తెలిపారు.

కాంట్రాక్టు స్టాఫ్ నర్సుల యూనియన్ నూతన కమిటీ ఎన్నిక

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

ఎపి స్టేట్ గవర్నమెంట్ కాంట్రాక్ట్ అండ్ ఔట్‌సోర్సింగ్ స్టాఫ్ నర్సుల యూనియన్ నూతన రాష్ట్ర కమిటీ ఏకగ్రీవంగా ఎన్నికైంది. విజయవాడలో జరిగిన విస్తృత సమావేశంలో సోమవారం ఈ ఎన్నిక జరిగింది. గౌరవ అధ్యక్షులుగా ఎవి నాగేశ్వరరావు, అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుగా డి దయామణి, కె పవిత్రను ఏకగ్రీవంగా రాష్ట్ర కమిటీ ఎన్నుకుంది. కోశాధికారిగా సిహెచ్ బుజ్జమ్మ, కార్యనిర్వాహక కార్యదర్శిగా డి బ్రహ్మేశ్వరరావు, ఉపాధ్యక్షులుగా ఝాన్సీ, డిసి అనురాధ, కె ఫల్గుణరావు, ఎన్ శిరీష, వై లక్ష్మి, బి రమేష్, డిఎం నాయక్, ఎం ప్రభావతి, ఎస్ సునీత, ఎల్ విజయ్‌కుమార్, వైఎం సుధాకర్ ఎన్నికయ్యారు. కార్యదర్శులుగా డి ఆల్విన్ జబ్‌రాజ్, గంగాదేవి, జి జ్యోతి, ఎం ఆనందబాబు, అరుణ్ కుమార్ రెడ్డి, చాందిని పటాన్, బి ఉపేంద్రనాథ్, పి సాయికుమార్, పి గోవర్ధనరావు, సులోచన, రజిని ఎన్నికయ్యారు. రాష్ట్ర కమిటీ సభ్యులుగా ఇ ప్రియాంక, విలియమ్, జి లక్ష్మి, బి స్వర్ణలత, బి అమ్ములమ్మ, కె సునీత, ఎన్‌సిహెచ్ విశ్వాస్, టిఎం వరలక్ష్మి, షేక్ కమల్‌బి, ఎం శ్రావణి, జి అనిత, షేక్ సల్మాన్, కె రామాంజనేయులు, తులసి, మాలతి, టి శోభారాణి, డి ఉమ, ఎ అశోక్, ఇ విజయకుమారి, ఎస్ నాగలక్ష్మి, కుమారి, మాలతి, లక్ష్మికళ, ఊర్వశి, సారమ్మ, ఎల్ సంజీవరాణి, లత, జయంతి ఎన్నికయ్యారు.

మోడీకి స్వామీజీలు తప్ప ఎవరూ అక్కర్లేదా?

- సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె రామకృష్ణ

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

ప్రజాస్వామ్య వ్యవస్థలో పార్లమెంటు అంటే రాష్ట్రపతి, ఉపరాష్ట్రపతి, అధికారపక్షం, ప్రతిపక్షాల సమూహమని, అలాంటి పార్లమెంటు కొత్త భవనం ప్రారంభోత్సవంలో రాష్ట్రపతి, ఉపరాష్ట్రపతి, ప్రతిపక్షాలు లేకుండా ప్రారంభించడంపై దేశ ప్రజలకు ప్రధాని మోడీ సమాధానం చెప్పాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె రామకృష్ణ డిమాండ్ చేశారు.

విజయవాడ దాసరి భవన్‌లో సోమవారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మోడీ సన్యాసులను, స్వామీజీలను పక్కనపెట్టుకుని పార్లమెంటు భవనాన్ని ప్రారంభించడం సరికాదన్నారు. భారత లౌకిక రాజ్యాంగాన్ని అపహాస్యం చేశారని విమర్శించారు. బిసి అని చెప్పుకుంటున్న ప్రధాని బిసి జనగణన ఎందుకు చేయడం లేదని ప్రశ్నించారు. రాష్ట్రపతి, ఉపరాష్ట్రపతి, ప్రతిపక్షాలు మాత్రమే కాకుండా తన కేబినెట్ మంత్రులను కూడా పక్కన పెట్టటం సరికాదన్నారు. సోము వీర్రాజు, జివిఎల్ నరసింహారావు సిబిఐ తరపున వకాల్తా పుచ్చుకున్నట్లు మాట్లాడుతున్నారని విమర్శించారు. కేంద్రాన్ని నిలదీసినందుకు ఢిల్లీ ముఖ్యమంత్రి కేజ్రీవాల్‌ను తొమ్మిది గంటలు విచారించిందన్నారు. మనీష్ సిసోడియాను నెలల తరబడి జైల్లో పెట్టిందన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి అవినీతి సొమ్ము తాడేపల్లి ప్యాలెస్‌కు చేరుతుందని, ఆయనను ఎందుకు దర్యాప్తు చేయటం లేదని ప్రశ్నించారు. సిఎం జగన్.. కేంద్ర హోంమంత్రి అమిత్‌షాతో వివేకా హత్య గురించి చర్చించటానికే ఢిల్లీ వెళ్లారని విమర్శించారు. రాష్ట్రంలో సాగునీటి ప్రాజెక్టులను సిఎం జగన్ గాలికొదిలేశారన్నారు. ఒక్క కాల్వ కూడా తవ్వలేదన్నారు. తుంగభద్ర, పోలవరం, వెలుగొండ ప్రాజెక్టులతోపాటు శ్రీకాకుళం నుంచి రాయలసీమ వరకు అన్ని ఇరిగేషన్ ప్రాజెక్టులనూ గతంలో సిపిఐ బృందం పరిశీలించిందన్నారు. ఈ సాగునీటి ప్రాజెక్టుల సాధన కోసం జూన్ 2, 3 తేదీల్లో చర్చించి భవిష్యత్తు ప్రణాళికలు ప్రకటిస్తామని చెప్పారు. సాగునీటి ప్రాజెక్టుల సాధన కోసం పోరుబాట చేపట్టనున్నట్లు వివరించారు. విలేకరుల సమావేశంలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు అక్కినేని వనజ, నాయకులు జి కోటేశ్వరరావు పాల్గొన్నారు.

సదస్సులో ప్రసంగిస్తున్న కె.సునీత

ఆర్గానిక్ పత్తికి డిమాండ్

- ఎరువులు, పురుగు మందుల వినియోగం తగ్గించండి
- పరిశ్రమల శాఖ ముఖ్యకార్యదర్శి సునీత

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

ఆర్గానిక్ పద్ధతిలో సాగు చేసిన పత్తికి డిమాండ్ పెరుగుతోందని రాష్ట్ర పరిశ్రమల శాఖ ముఖ్యకార్యదర్శి కె.సునీత తెలిపారు. గుంటూరులోని కాటన్ అసోసియేషన్, ఎపి టెక్స్‌టైల్ మిల్స్ అసోసియేషన్, ఎపి కాటన్ సీడ్స్ క్రషర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సోమవారం స్థానిక కాటన్ అసోసియేషన్ హాలులో పత్తి రైతుల సదస్సు జరిగింది. కాటన్ అసోసియేషన్ అధ్యక్షులు పి.రాఘవరావు అధ్యక్షత వహించారు. సునీత మాట్లాడుతూ.. ఎరువులు, పురుగు మందుల వినియోగం తగ్గించాలని రైతులకు సూచించారు. వీటిని ఎక్కువ మోతాదులో వినియోగించడం వల్ల భూసారం తగ్గిపోయి పర్యావరణ సమస్యలు తలెత్తుతున్నాయని తెలిపారు. రసాయనిక ఎరువులు, పురుగుమందుల వినియోగాన్ని తగ్గించి సేంద్రీయ ఎరువుల వినియోగానికి ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. పురుగుల ఏరివేతకు లింగాకర్షక బుట్టలు ఏర్పాటు చేయడం, అంతర్‌పంటలను సాగు చేయడం వంటి పద్ధతులను పాటించాలని సూచించారు. ఇటీవల గుంటూరు, పల్నాడు, ఎన్‌టిఆర్ జిల్లాల్లో నిర్వహించిన మోడల్ ప్లాంట్లలో అధిక దిగుబడి సాధించిన రైతులను ఆమె అభినందించారు. ఇదే పద్ధతిలో కేంద్ర ప్రభుత్వం కూడా పిపిపి పద్ధతిలో మోడల్ పత్తిప్లాంట్లను ఏర్పాటు చేయాలని నిర్ణయించిందన్నారు. ఆదర్శ రైతు మేకల లక్ష్మీనారాయణ, ఎపి టెక్స్‌టైల్ మిల్స్ అసోసియేషన్ అధ్యక్షులు రఘురామిరెడ్డి, ఎపి కాటన్ సీడ్స్ క్రషర్స్ అసోసియేషన్ అధ్యక్షులు ప్రసాద్, టెక్స్‌టైల్ మిల్స్ అసోసియేషన్ కార్యదర్శి సామినేని కోటేశ్వరరావు, అసోసియేషన్ నాయకులు గోరంట్ల పున్నయ్య చౌదరి, లాం సైంటిస్టు శ్రీలక్ష్మి పాల్గొన్నారు.

పాలకుల మోసాలను ప్రజలకు వివరించాలి

- ప్రతినిధుల సభలో జెవివి వ్యవస్థాపకులు బ్రహ్మారెడ్డి

ప్రజాశక్తి-కర్నూలు కార్పొరేషన్

పాలకుల మోసాలను ప్రజలకు తెలిపి చైతన్య పరచాల్సిన అవసరం, బాధ్యత ప్రతి పౌరుడిపై ఉందని జనవిజ్ఞాన వేదిక వ్యవస్థాపకులు, ప్రముఖ వైద్యులు డాక్టర్ బ్రహ్మారెడ్డి సూచించారు. సోమవారం అఖిల భారత తపాల ఉద్యోగుల పోస్ట్‌మ్యాన్, ఎంటిఎస్‌ల సంఘం రాష్ట్ర మహాసభల డెలిగేషన్ సెషన్‌కు రెండవ రోజు ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు మురళి అధ్యక్షత వహించారు. డాక్టర్ బ్రహ్మారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. సమాజంలో ప్రజలను చైతన్యం పరిచి, ప్రభుత్వం చేస్తున్న మోసాలను అర్థమయ్యేలా వివరించాల్సిన బాధ్యత ప్రతి వ్యక్తిపై ఉందన్నారు. నాయకత్వ లక్షణాలు ఎలా పెంపొందించుకోవాలో తెలిపారు. ప్రజాస్వామ్య హక్కుల వేదిక నాయకులు బస్తిపాటి రామకృష్ణారెడ్డి, డెమొక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ జిల్లా నాయకులు కె. రత్నం, ఏసేపు మాట్లాడుతూ.. బిజెపి ప్రభుత్వం ఆలంభిస్తోన్న కార్మిక కర్షక వ్యతిరేక విధానాలను ఎండగట్టాలన్నారు. ఓల్డ్ పెన్షన్ స్కీం కోసం ఉద్యమం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని తెలిపారు. తంతి తపాలా నాయకులు కె. ఈశ్వరయ్య ,గిరిబాబు, శమంతక రెడ్డి, లక్ష్మి కాంత్, న్యాయవాది నాగేంద్రలు, నాయకులు శమంతక రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న బ్రహ్మారెడ్డి

సభలో మాట్లాడుతున్న మధు

విగ్రహాలు కాదు.. వికాసకేంద్రాలు కావాలి

- జక్కా వెంకయ్య భవన శంకుస్థాపనలో పి.మధు

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

'జక్కా వెంకయ్య పీడిత, తాడిత ప్రజల ప్రతినిధి అని, భూస్వామ్య కుటుంబంలో పుట్టి చివరి వరకు పేదల కోసం జీవించిన గొప్ప వ్యక్తి ' అని సిపిఎం సీనియర్ నేత పి.మధు కొనియాడారు. సోమవారం నగరంలోని స్థానిక మాలకొండారెడ్డి నగర్‌లో నూతనంగా నిర్మించనున్న జక్కా వెంకయ్య కమ్యూనిటీ హాల్, స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్ భవన శంకుస్థాపన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. అనంతరం జరిగిన జక్కా ఐదో వర్ధంతి సభలో ఆయన చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మధు మాట్లాడుతూ..పేదల పక్షపాతిగా వారి సమస్యలపై నిరంతరం పనిచేశారని, రెండుసార్లు అల్లూరు ఎమ్మెల్యేగా గెలిచి ప్రజాప్రతినిధిగా ఎలా ఉండాలో నిరూపించిన వ్యక్తి జక్కా వెంకయ్య అని అన్నారు. ఇటీవల దగదర్తి మండలంలో ఎనిమిది గ్రామాల్లో పర్యటిస్తే అక్కడి ప్రజలు జక్కా వెంకయ్య చేసిన సేవలను కొనియాడారని తెలిపారు. పార్టీ నేతలు చనిపోయిన తరువాత వారి విగ్రహాలు కాకుండా, ప్రజలకు ఉపయోగపడే సిల్క్ డెవలప్‌మెంట్ సెంటర్లు, వికాస కేంద్రాలు ఏర్పాటు చేయాలని సుందరయ్య తన వీలునామాలో పేర్కొన్నారని... ఆ ఉద్దేశంతోనే వికాస కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. ఆ పార్టీ జిల్లా కార్యదర్శి మూలం రమేష్ మాట్లాడుతూ.. భూ పోరాటం, కూలి రేట్ల పెంపు, సారాయి వ్యతిరేక ఉద్యమం, అక్షరాస్యత ఉద్యమం , కృష్ణపట్నం పోర్టు, థర్మల్ ప్రాజెక్టులు, జిల్లా సమగ్ర అభివృద్ధి కోసం జక్కా వెంకయ్య ఉద్యమాలు నిర్వహించారన్నారు. ఈ సభకు సిపిఎం సీనియర్ నేత మాదాల వెంకటేశ్వర్లు అధ్యక్షత వహించారు.

స్టీల్‌ప్లాంట్‌ను అమ్మకానికి పెట్టడం దారుణం : ఐద్వా

ప్రజాశక్తి - కలెక్టరేట్ (విశాఖపట్నం)

ప్రభుత్వ రంగంలో నడుస్తున్న వైజాగ్ స్టీల్‌ప్లాంట్ ఉత్తరాంధ్ర అభివృద్ధిలో ఎంతో కీలకమైందని, అటువంటి కర్మాగారాన్ని ప్రయివేటు వ్యక్తులకు అమ్మేయాలనుకోవడం దుర్మార్గమని ఐద్వా నేతలు అన్నారు. స్టీల్‌ప్లాంట్, ఇతర ప్రభుత్వ రంగ సంస్థల ప్రయివేటీకరణను వ్యతిరేకిస్తూ జివిఎంసి గాంధీ విగ్రహం వద్ద విశాఖ అఖిలపక్ష కార్మిక, ప్రజా సంఘాల జెఎసి ఆధ్వర్యాన చేపట్టిన దీక్షలు సోమవారానికి 788వ రోజుకు చేరుకున్నాయి. దీక్షల్లో ఐద్వా కార్యకర్తలు కూర్చున్నారు. వారినుద్దేశించి ఐద్వా విశాఖ జిల్లా కార్యదర్శి వై సత్యవతి మాట్లాడుతూ చారిత్రక పోరాటంతో ఏర్పడ్డ స్టీల్‌ప్లాంట్‌ను అమ్మేస్తే ప్రజలు చూస్తూ ఊరుకోరని హెచ్చరించారు. రెండేళ్లకుపైగా ఉక్కు ఉద్యమం స్ఫూర్తిదాయకంగా సాగడం గొప్ప విషయమన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలే దేశానికి పట్టుగొమ్మలని, కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం వాటిని విరిచేస్తోందని మండిపడ్డారు. ప్రభుత్వరంగ సంస్థలు ఉంటేనే మహిళలకు ఉద్యోగావకాశాలు ఉంటాయని, రిజర్వేషన్లు అమలవుతాయని తెలిపారు. మున్ముందు స్టీల్‌ప్లాంట్ పరిరక్షణ ఉద్యమం మరింత ఉధృతమవుతుందని, అందరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. దీక్షల్లో సంఘం నాయకులు ఎ పుష్పాంజలి, సాహు, కె లక్ష్మి, సుజాత, సుమిత్ర పాల్గొన్నారు.

కాంట్రాక్టు ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాలి

- స్టేట్ గవర్నమెంటు కాంట్రాక్టు అండ్ ఔట్‌సోర్సింగ్ ఎంప్లాయీస్ టీచర్స్ వర్కర్స్ జెఎసి

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

రాష్ట్ర వ్యాప్తంగా వివిధ ప్రభుత్వశాఖల్లో పనిచేస్తున్న కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాలని, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులకు సమానపనికి సమానవేతనం ఇవ్వాలని స్టేట్ గవర్నమెంట్ కాంట్రాక్టు అండ్ ఔట్‌సోర్సింగ్ ఎంప్లాయీస్ టీచర్స్ అండ్ వర్కర్స్ జెఎసి డిమాండ్ చేసింది. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి జెఎసి ఛైర్మన్ ఎవి నాగేశ్వరరావు, కో ఛైర్మన్ విజయకుమార్‌రాజు, సెక్రటరీ జనరల్ బాలకాశి, వైస్ ఛైర్మన్ నూర్ మహ్మద్ సోమవారం లేఖ రాశారు. కాంట్రాక్టు టైమ్‌స్కేల్ ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాలని కోరారు. రిటైర్డు అవుతున్న అన్ని కేటగిరీల ఉద్యోగులకు పెన్షన్, రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఇవ్వాలని కోరారు. అన్ని ప్రభుత్వశాఖలు, ఎన్‌హెచ్‌ఎం, ఎస్ఎస్ఎతో సహా అన్ని ప్రభుత్వ పథకాలు, స్థానిక సంస్థలు, యూనివర్సిటీలు, ప్రభుత్వ సొసైటీలు, ప్రభుత్వరంగ సంస్థల్లోని అన్ని రకాల ఉద్యోగులకు, కేడర్లకు మినిమం టైమ్‌స్కేల్ అమలు చేయాలని కోరారు. ఔట్‌సోర్సింగ్, పార్ట్‌టైమ్, గెస్ట్ తదితర కేడర్ల ఉద్యోగులను డైరెక్ట్ కాంట్రాక్టులోకి మార్చాలని, నిర్దిష్ట కాలపరిమితిలో రెగ్యులరైజ్ చేయాలని కోరారు. ఆప్కాస్‌లో ఉద్యోగులందరికీ ఒక కార్పొరేషన్లో వర్తించేలా సౌకర్యాలన్నిటినీ వర్తింపజేయాలని కోరారు. ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. అన్ని కేడర్ల ఉద్యోగులకూ రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ పథకాలు అమలు చేయాలన్నారు. ఆయా కేడర్లలో సిబ్బందికి ఇప్పటికీ తక్కువ వేతనాలు చెల్లిస్తున్నారని తెలిపారు. పిఆర్‌సిలో కనీస వేతనం రూ.20 వేలు ఇవ్వాలని సూచించినా ఇవ్వడం లేదన్నారు. కాంట్రాక్టు లేబర్ చట్టం 1970 ప్రకారం రెగ్యులర్ ఉద్యోగులతో సమానంగా వేతనాలు చెల్లించాల్సి ఉన్నా చట్టాన్ని అమలు చేయడం లేదని పేర్కొన్నారు. 1993కు ముందు నుంచే పనిచేస్తూ దాదాపు 30 ఏళ్లు పూర్తి చేసుకున్న పార్ట్‌టైమ్, కంటింజెంట్, టైమ్‌స్కేల్, కన్సాలిడేటెడ్, డైలీవేజ్ ఉద్యోగులకు సమాన పనికి సమాన వేతనం అమలు కావడం లేదని పేర్కొన్నారు. దీనిపై ఉద్యోగులు తీవ్ర అసంతృప్తితో ఉన్నారని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని కోరారు.

పన్ను పోటు

- 2016 నుంచి వెట్ ల్యాండ్ ట్యాక్స్ కట్టని వారికి నోటీసులు
- 549 మంది నుంచి రూ.89 లక్షలు వసూలు

ప్రజాశక్తి - కర్నూలు ప్రతినిధి

'కర్నూలు నగరానికి చెందిన ఓ వ్యక్తి 2016లో ఇంటి నిర్మాణం అనుమతి కోసం నగరపాలక సంస్థ పట్టణ ప్రణాళిక విభాగానికి దరఖాస్తు చేసుకున్నారు. ఇంటి నిర్మాణం చేయకపోవడంతో పట్టణ ప్రణాళిక అధికారులు తాజాగా ఆయనకు నోటీసులు అందజేశారు. ఖాళీ స్థలానికి పన్నుగా రూ.లక్ష చెల్లించాల్సి వచ్చింది.' ఇది ఆయన ఒక్క సమస్యే కాదు..ఇంటి నిర్మాణం కోసం దరఖాస్తు చేసుకున్న 1388 మంది నుంచి ముక్కుపిండి మరీ డబ్బులు వసూలు చేశారు. ఇలా రూ.89 లక్షలు వసూలు చేశారు. 2016 నుంచి ఇప్పటి వరకూ ఒకేసారి పన్ను చెల్లించాలని అధికారులు నోటీసులు ఇవ్వడంతో యజమానులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇంటి నిర్మాణం కోసం తొలుత నగరపాలక సంస్థ పట్టణ ప్రణాళిక విభాగానికి దరఖాస్తు చేసుకోవాలి. తర్వాత చలానాను చెల్లించి ఇంటి నిర్మాణం చేపట్టాలి. ఇంటి నిర్మాణం కోసం దరఖాస్తు చేసుకుని ఇళ్లు నిర్మించని 1388 మందికి నగర పాలక సంస్థ పట్టణ ప్రణాళిక విభాగం అధికారులు తాజాగా నోటీసులు అందజేశారు. 139 నోటీసులు రిజిస్టర్ పోస్టు ద్వారా పంపారు. అవి వివిధ కారణాలతో వెనక్కు వచ్చాయి. మిగిలిన వారి కోసం లోక్ అదాలత్ నిర్వహించి పన్ను మొత్తాన్ని వసూలు చేశారు. 549 మంది రూ.89 లక్షలు చెల్లించారు. సాధారణంగా ఖాళీగా ఉన్న భూమికి భూ విలువలో ఐదు శాతం వెట్‌ల్యాండ్ టాక్స్ వసూలు చేస్తారు. సచివాలయ వ్యవస్థ వచ్చిన తరువాత కూడా ఖాళీగా ఉన్న భూములను గుర్తించిన ఏ ఏడాది పన్ను ఆ ఏడాది వసూలు చేయలేదు. దీంతో ఏడు సంవత్సరాలకు సంబంధించిన పన్నును ఒకేసారి వసూలు చేయడంతో యజమానుల నుంచి తీవ్ర స్థాయిలో ఆగ్రహం వ్యక్తం అవుతోంది.

చట్టరీత్యా చర్యలు

ఇంటి నిర్మాణాల కోసం అనుమతులు తీసుకొని నగరపాలక సంస్థకు చెల్లించాల్సిన డబ్బులు చెల్లించకుండా ఉండడంతో కోర్టు ఆదేశాల మేరకు అందరికీ రిజిస్టర్ పోస్టు ద్వారా నోటీసులు పంపాం. లోక్‌అదాలత్ నిర్వహించి ఇంటి నిర్మాణాలకు చెల్లించాల్సిన ఆన్‌లైన్ పేమెంటును 549 మంది నుంచి రూ.89 లక్షలు వసూలు చేశాం.పన్ను చెల్లించని వారిపై చర్యలు తీసుకుంటాం.

- మోహన్ కుమార్, ఇంఛార్జి సిటీ ప్లానర్.

మాజీ ఎంఎల్ఎ దొమ్మేటి మృతి

ప్రజాశక్తి- తాళ్లరేవు(కాకినాడ జిల్లా)
తాళ్లరేవు మాజీ ఎంఎల్ఎ దొమ్మేటి వెంకటేశ్వర్లు (60) కాకినాడలోని ఒక ప్రయివేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ సోమవారం రాత్రి మరణించారు. ఆయన నాలుగేళ్లగా అనారోగ్యంతో బాధపడుతున్నారు. 2004లో కాంగ్రెస్ పార్టీ తరుపున ఎంఎల్ఎగా విజయం సాధించిన ఆయనకు భార్య, కుమారుడు, కుమార్తె ఉన్నారు. ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షునిగా పనిచేశారు. ఆ తర్వాత ఆయన వైసిపిలో చేరారు. దొమ్మేటి అంత్యక్రియలు తాళ్లరేవులో మంగళవారం నిర్వహించనున్నట్లు ఆయన కుటుంబసభ్యులు తెలిపారు.

రెండేళ్ల లెక్కలు పంపండి

- స్టేట్ ఫైనాన్సెస్‌పై కాగ్ లేఖ

ప్రజాశక్తి ప్రత్యేక ప్రతినిధి - అమరావతి
నివేదికలు సిద్ధం చేసేందుకుగానూ గత రెండేళ్ల ఆర్థిక గణాంకాలను పంపించాలని కాగ్ అధికారులు రాష్ట్రానికి లేఖ రాశారు. 2021-22, 2022-23 ఆర్థిక సంవత్సరాలకు సంబంధించిన వివరాలు పంపించాలని ఆ లేఖలో కోరారు. రాష్ట్ర ఆదాయం, వ్యయం, ఇతర అంశాలపైనా వివరాలు సమర్పించాలన్నారు. అభివృద్ధికి, అభివృద్ధేతర రంగాలకు వెచ్చించిన వ్యయం, పాలనా అంశాల వ్యయం, కేంద్రం నుంచి తీసుకున్న రుణాలతోపాటు, రాష్ట్రం సొంతంగా తీసుకున్న రుణాలు, వాటిపై చెల్లిస్తున్న వడ్డీల వివరాలను విడివిడిగా పంపించాలని పేర్కొన్నారు. ఈ లేఖలో ప్రధానంగా రుణాలకు సంబంధించిన అంశాలపైనే ఎక్కువగా వివరాలు కోరారు. ఏయే రంగాల నుంచి రుణాలు తీసుకుంటున్నారు, వాటికి వడ్డీ ఎంత చేస్తున్నారన్నది చెప్పాలని కాగ్ పేర్కొంది. కేంద్ర రుణాలు, బ్యాంకుల నుంచి తీసుకున్నవి, బహిరంగ మార్కెట్ రుణాలు, ఎన్‌ఎస్‌ఎస్‌ఎఫ్ ద్వారా తీసుకున్నవి, చిన్న మొత్తాల సంస్థ, స్టేట్ ప్రావిడెండ్ ఫండ్ నుంచి తీసుకున్న రుణాలను విడివిడిగా చెప్పాలని, అలాగే వాటి వడ్డీల వివరాలు కూడా విడివిడిగా వివరించాలని లేఖలో కోరింది.

ప్రయివేటు భాగస్వామ్యంతో

మోడల్ పత్తి ప్లాంట్లు

- ఆరు జిల్లాల్లో 17 క్లస్టర్ల ఎంపిక

ప్రజాశక్తి- గుంటూరు జిల్లా ప్రతినిధి
వ్యవసాయంలో ప్రయివేటు సంస్థల భాగస్వామ్యం పెరుగుతోంది. దేశంలోని ఎనిమిది రాష్ట్రాల్లో పత్తి సాగులో ఆధునిక పద్ధతుల పేరుతో మోడల్ ప్లాంట్లను ప్రభుత్వ, ప్రయివేటు సంస్థలతో కలిపి ఏర్పాటు చేయాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఇందుకు మన రాష్ట్రాన్నీ ఎంపిక చేసింది. ఈ ప్రాజెక్టుకు విత్తన కంపెనీల అసోసియేషన్ భాగస్వామ్యం ఎక్కువగా కల్పించింది. 2023-24 వ్యవసాయ సంవత్సరంలో రాష్ట్రంలోని ఆరు జిల్లాల పరిధిలో 17 క్లస్టర్లను ఎంపిక చేసింది. ఈ మేరకు రాష్ట్ర వ్యవసాయ శాఖ ముఖ్య కార్యదర్శికి కేంద్ర వ్యవసాయ శాఖ ఇటీవల లేఖ రాసింది. అనంతపురం జిల్లా గుత్తి, పెద్దఒడుగూర్, గుంటూరు జిల్లా యడ్లపాడు, పత్తిపాడు, వట్టి చెరకూరు, కృష్ణా జిల్లా ఎ.కొండూరు, మైలవరం, కర్నూలు జిల్లా ఆదోని, నంద్యాల జిల్లా నంద్యాల, పల్నాడు జిల్లా దాచేపల్లి, గురజాల, కారంపూడి, మాచవరం, మాచర్ల, పిడుగురాళ్ల, అచ్చంపేట తదితర ప్రాంతాలను ఈ క్లస్టర్లకు ఎంపిక చేశారు. మొత్తం 861 మంది రైతుల పొలాల్లో పత్తి సాగు ప్లాంట్లు ఏర్పాటు చేస్తారు. ఒక్కొక్క క్లస్టర్‌లో ప్లాంట్‌ను 3,650 ఎకరాల విస్తీర్ణంలో ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. జాతీయ ఆహార భద్రతా మిషన్ (ఎన్‌ఎఫ్‌ఎస్‌ఎం) ఆధ్వర్యంలో రూ.41.86 కోట్ల ఖర్చుతో ఈ ప్రాజెక్టును రూపొందిస్తున్న కేంద్ర వ్యవసాయ శాఖ, రైతు సంక్షేమ విభాగం ఇటీవల రాష్ట్ర ప్రభుత్వానికి పంపిన లేఖలో తెలిపింది. తక్కువ పెట్టుబడితో ఎక్కువ దిగుబడి సాధించడం, నాణ్యమైన ఉత్పత్తులను సాధించడం లక్ష్యంగా ఈ ప్రాజెక్టును ఎంపిక చేసినట్లు పేర్కొంది. నాగపూర్‌లోని భారత పత్తి పరిశోధన సంస్థ (ఐసిఎఆర్), సెంట్రల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ కాటన్ రీసెర్చి పర్యవేక్షణలో ఈ ప్లాంట్లను ఫెడరేషన్ ఆఫ్ సీడ్ ఇండస్ట్రీ (ఎఫ్‌ఎస్‌ఐఐ), నేషనల్ సీడ్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో క్షేత్ర స్థాయిలో నిర్వహించేలా భాగస్వామ్యం కల్పించారు. జిల్లా యంత్రాంగం, రాష్ట్ర ప్రభుత్వం పంపిన రైతుల జాబితాలను నాగపూర్‌లోని భారత పత్తి పరిశోధన సంస్థ (ఐసిఎఆర్), సెంట్రల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ కాటన్ రీసెర్చి పరిశీలించి ఈ ప్రాజెక్టుకు రైతులను ఎంపిక చేయనుంది. ఇందుకయ్యే ఖర్చును కేంద్ర ప్రభుత్వం నేరుగా రైతుల ఖాతాల్లో జమ చేయనుంది. నూజివీడులోని జాతీయ సీడ్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా (ఎన్‌ఎస్‌ఎఐ) రైతులకు ఇన్‌పుట్స్‌ను సరఫరా చేస్తుంది. నాగపూర్‌లోని భారత పత్తి పరిశోధన సంస్థ (ఐసిఎఆర్), సెంట్రల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ కాటన్ రీసెర్చి పర్యవేక్షణలో ఈ ప్లాంట్లను ఫెడరేషన్ ఆఫ్ సీడ్ ఇండస్ట్రీ (ఎఫ్‌ఎస్‌ఐఐ) రైతులకు సాంకేతిక శిక్షణ అందిస్తాయి. దేశంలో పత్తి విస్తీర్ణం పెంచాలని, ప్రపంచ దేశాల్లో పెరుగుతున్న ఆర్గానిక్ కాటన్ డిమాండ్‌కు అనుగుణంగా ఈ ప్లాంట్లను ఏర్పాటు చేయాలని యోచిస్తున్నట్లు వ్యవసాయ శాఖాధికారులు తెలిపారు. నేషనల్ సీడ్ అసోసియేషన్ రైతులకు ఏ విధంగా సహాయం చేస్తుంది? ఏ శాఖ అధికారులు ఎంతవరకు భాగస్వామ్యం అవుతారు? రైతులకు జరిగే ఉపయోగాలపై ఇంకా నిర్దిష్టంగా ఆదేశాలు విడుదల కాలేదు.

పల్నాడు జిల్లాలో పత్తి పొలాలు

న్యాయం కోసం వికలాంగ కుమార్తెతో మహిళ ధర్నా

ప్రజాశక్తి- కాకినాడ కార్పొరేషన్ : తనను వేధిస్తున్న పోలీసుల నుంచి రక్షణ కల్పించాలని అమలాపురం గొల్లగూడేనికి చెందిన వాసి ఆరుద్ర తన వికలాంగురాలైన కుమార్తెతో కలిసి కాకినాడ కలెక్టరేట్ వద్ద సోమవారం ధర్నా చేశారు. తన కుమార్తె అనారోగ్య సమస్యల వల్ల ఇల్లు అమ్ముకోవాల్సి వచ్చిందన్నారు. ఆ సమయంలో తన ఇంటికి దారి లేకుండా కానిస్టేబుల్ కన్నయ్య వేధించడంతో కేసు పెట్టానన్నారు. అనంతరం ఇంటిని అమ్ముకున్నానని తెలిపారు. అప్పటి నుంచి కన్నయ్య, మరో కానిస్టేబుల్ వేధిస్తున్నారని, ఎక్కడికి వెళ్లినా వెంటే వస్తున్నారని, తనకు రక్షణ కల్పించాలని వేడుకున్నారు. విషయం తెలుసుకున్న కలెక్టర్ కృతికాశుక్లా ఆమెను తన ఛాంబర్ వద్దకు పిలిపించారు. ఆమెకు రక్షణ కల్పిస్తానని తెలపడంతో ధర్నా విరమించింది. గతంలో ఇదే విషయమై ఆమె సిఎం క్యాంపు కార్యాలయం వద్ద ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన విషయం విదితమే.

केंद्रीय पेट्रोरसायन अभियांत्रिकी एवं प्रौद्योगिकी संस्थान (सिपेट)
CENTRAL INSTITUTE OF PETROCHEMICALS ENGINEERING & TECHNOLOGY (CIPET)
CENTER FOR SKILLING AND TECHNICAL SUPPORT (CSTS)
Survey No.: 377, Surampalli Village, Gannavaram Mandal,
Vijayawada Krishna Dist. - 521 212
E- Mail:vijayawada@cipet.gov.in

Advt. No.: CIPET/CSTS/VJA/GH/2023-24/01

Expression of Interest for Hiring of Hostel building

Central Institute of Petrochemicals Engineering & Technology (CIPET), (CSTS), Vijayawada intends to hire 20-30 seated Hostel Building for female students near to the institute premises with facility of Furniture(Bed/Chair/Table/Almirah) Drinking Water, 24x7 Water and Electricity Supply. Facility of CCTV & Security Guard is desirable.

Interested parties/persons may submit their application along with the facilities available in their building with proposed monthly rent for the building and submit competitive quote with all the details in the sealed cover on or before 14.06.2023 by 05:00 PM. to CIPET : CSTS,VIJAYAWADA.

Joint Director & Head reserves right to accept or reject any/ all Applications without assigning any reasons thereof.

Sd/-Joint Director & Head

పెండింగ్ వేతనాల కోసం

ఎపిఎస్ఎస్‌డిసి ట్రైనర్ల నిరసన

- ఒకరు ఆత్మహత్యాయత్నం

ప్రజాశక్తి - మంగళగిరి (గుంటూరు)
బకాయి జీతాలు చెల్లించాలని డిమాండ్ చేస్తూ ఆంధ్రప్రదేశ్ స్టేట్ స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ (ఎపిఎస్‌ఎస్‌డిసి) కార్యాలయం వద్ద రాష్ట్ర వ్యాప్తంగా పనిచేస్తున్న ట్రైనర్స్ సోమవారం నిరసన తెలిపారు. తమను తిరిగి విధుల్లోకి తీసుకోవాలని, పెండింగ్ వేతనాలు చెల్లించాలని నినాదాలు చేశారు. ఈ క్రమంలో శ్రీకాకుళానికి చెందిన ఇంగ్లీష్ ట్రైనర్ రంజిత్ చీమల మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. స్పందించిన సిబ్బంది ఆయనను మంగళగిరి ఎయిమ్స్ ఆస్పత్రికి తరలించారు. బాధితుడు, ఇతర ట్రైనర్స్ మాట్లాడుతూ.. స్కిల్‌డెవలప్‌మెంట్ కింద విద్యార్థులకు శిక్షణను ఇచ్చేందుకు 2018లో గత ప్రభుత్వం తమను నియమించిందని..2021 ఏప్రిల్ వరకూ తాము పనిచేశామని, ఆ తర్వాత 854 మంది ట్రైనర్స్‌ను విధుల నుంచి తొలగించారని తెలిపారు. తమను విధుల్లోకి తీసుకోవాలని, ఆరునెలల బకాయి వేతనాలు చెల్లించాలని రెండేళ్లుగా ఆందోళన చేస్తున్నా ప్రభుత్వం పట్టించుకోలేదని వాపోయారు. తమకు న్యాయం చేస్తామని పాదయాత్రలో జగన్ హామీ ఇచ్చి విస్మరించారని ఆవేదన వ్యక్తం చేశారు. నెల వేతనం రూ. 40వేలు అని చెప్పి రూ.20 వేలు మాత్రమే ఇచ్చారని తెలిపారు. ప్రస్తుతం బాధితుడి ఆరోగ్యం నిలకడగా ఉందని వైద్యులు తెలిపారు. ఈ ఘటనపై ఎటువంటి కేసూ నమోదు కాలేదని తాడేపల్లి పోలీసులు చెప్పారు.

ఎయిమ్స్‌లో చికిత్స పొందుతున్న రంజిత్

కన్నకూతుర్ని కడతేర్చిన తండ్రి

- మళ్లీ ఆడపిల్ల పుట్టిందని దారుణానికి ఒడిగట్టిన వైనం

ప్రజాశక్తి-మంగళగిరి రూరల్ (గుంటూరు జిల్లా)
రెండోసారీ ఆడపిల్లే పుట్టిందని మద్యం మత్తులో కన్న కూతురినే ఓ కసాయి తండ్రి నేలకేసి కొట్టి చంపిన సంఘటన గుంటూరు జిల్లా మంగళగిరిలోని నవులూరు గ్రామంలో సోమవారం చోటుచేసుకుంది. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం... నవులూరు గ్రామంలోని ఎంఎస్ పేటలో మునగాల గోపి ఎలక్ట్రీషియన్‌గా పని చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. గోపికి కుమార్తెలు లక్ష్మీ పద్మావతి (2), ఆరునెలల పాప ఉన్నారు. ఆడపిల్లలు ఇష్టం లేదని, వారసుడు కావాలని తరచు తన భార్యతో గోపి గొడవపడుతుండేవాడు. ఈ నేపథ్యంలో సోమవారం మద్యం మత్తులో మళ్లీ గొడవ పడి మొదటి బిడ్డ లక్ష్మి పద్మావతిని నేలకేసి కొట్టాడు. పాపకు తీవ్ర గాయాలయ్యాయి. విజయవాడ ప్రభుత్వాస్పత్రికి తీసుకెళ్తుండగా మార్గమధ్యంలో మృతి చెందింది. పోలీసులు కేసు నమోదు చేశారు. మంగళగిరి రూరల్ పోలీసులు తండ్రిని అదుపులోకి తీసుకున్నట్లు విశ్వసనీయ వర్గాల సమాచారం. ఇంకా పోలీసులు ధ్రువీకరించాల్సి ఉంది.

లక్ష్మీపద్మావతి (ఫైల్‌ఫొటో)

HEMADRI CEMENTS LIMITED
Address: Vedadri Village, Jaggaiahpet Mandal, Krishna Dist (A.P) - 521 457
Statement of Audited Financial Results for the Quarter ended 31.03.2023
pursuant to Regulation 33 of SEBI
CIN : L26942AP1981PLC002995

S.No.	Particulars	Three months' ended			Year Ended	
	Period Ending	31.3.2023	31.12.2022	31.3.2022	31.3.2023	31.3.2022
		Audited	Un Audited	Audited	Audited	Audited
1	Revenue from Operations	1,917.28	1,842.99	2,235.45	6,837.24	8,246.15
2	Other Operating Income	-	-	-	-	-
3	Other Income	165.21	33.93	81.36	232.43	174.64
	Total Income	2,082.49	1,876.92	2,316.81	7,069.67	8,420.79
4	Expenses					
	a) Cost of Material consumed	407.50	536.12	512.02	1,674.46	1,883.82
	b) Purchase of Stock-in-Trade	-	-	-	-	-
	c) Changes in inventories of finished goods,work-in-progress and stock -in- trade	287.88	(671.45)	(214.00)	158.87	(202.20)
	d) Power and Fuel	1,084.80	1,772.65	1,336.83	4,454.08	4,149.51
	e) Employee benefits expenses	189.60	141.65	159.59	615.94	615.44
	f) Finance costs	27.45	22.66	8.09	76.80	22.03
	g) Depreciation and amortisation expense	51.56	48.29	68.31	194.74	216.21
	h) Other Expenses	934.53	397.60	518.47	1,941.10	1,693.01
	Total Expenses	2,983.32	2,247.52	2,389.31	9,115.99	8,377.82
5	Profit Before Tax and Exceptional Items(3-4)	(900.83)	(370.60)	(72.50)	(2,046.32)	42.97
6	Exceptional items					
7	Profit Before Tax (5-6)	(900.83)	(370.60)	(72.50)	(2,046.32)	42.97
8	Tax Expense					
	Current Tax	-	-	(18.00)	-	16.02
	MAT credit	-		-	-	-
	Deferred Tax	(527.63)	-	(17.67)	(527.63)	(15.47)
	Excess Provision reversed	10.53	-	(0.07)	10.53	(0.07)
	Net Tax Expense / (Benefit)	(517.10)	-	(35.74)	(517.10)	0.48
9	Net Profit / (Loss) for the period	(383.73)	(370.60)	(36.76)	(1,529.22)	42.49
10	Other Comprehensive Income					
	(i)Items that will not be reclassified to Profit and Loss	(5.17)	-	5.99	(5.17)	5.99
	ii) Income tax on above	(1.34)	-	1.55	(1.34)	1.55
	Other Comprehensive Income	(3.83)	-	4.44	(3.83)	4.44
11	Total Comprehensive Income (Comprising Profit and Other Comprehensive Income) (9+10)	(387.56)	(370.60)	(32.32)	(1,533.05)	46.93
	PAID UP CAPITAL (66,70,000 nos's of equity share of Rs 10/- each)	667.00	667.00	667.00	667.00	667.00
12	Earrings Per Share					
	(a) Basic Rs.	(5.75)	(5.56)	(0.55)	(22.93)	0.64
	(b) Diluted Rs.	(5.75)	(5.56)	(0.55)	(22.93)	0.64

Notes:

1	The Company's business operations comprises of a single segment viz., cement and materials
2	The Above Statement has been prepared to the extent applicable, in accordance with the Companies (Indian Accounting Standards) Rules, 2015 prescribed under Section 133 of the Companies Act, 2013 and Other recognised Accounting Practices and Policies adopted by the Company w.e.f 01.04.2018.
3	The above Audited Results were reviewed by the Audit Committee and approved by the Board of Directors at their meeting held on 29-05-2023
4	Previous period numbers have been regrouped wherever necessary.

Place : Chennai
Date : 29.05.2023

For Hemadri Cements Limited
Dr.Ananda Krishnan Balasubramaniyan
Managing Director
DIN- 02702557

30 ఏళ్లకు దక్కిన న్యాయం

- కౌలుదారుల వారసులకు భూమిపై హక్కు

ప్రజాశక్తి-అమరావతి
తిరుపతిలోని హథీరామ్‌జీ మఠం 25.36 ఎకరాల భూమిని కౌలుదారుల కొనుగోలు కేసులో 30 ఏళ్లకు న్యాయం దక్కింది. కేసు వేసిన తల్లిదండ్రులు మరణించడంతో వారి పిల్లలు న్యాయపోరాటాన్ని కొనసాగించి విజయం సాధించారు. తిరుపతిలోని సర్వే నెంబర్లు 51/1, 54/2లో ఉన్న 25.36 ఎకరాల భూమి హథీరామ్‌జీ మఠానిది. మఠం సంరక్షకుడు సదరు భూమిని సాగు చేసుకునే రక్షిత కౌలుదారులు ఎం చెంగమ్మ, టి మునుస్వామి నాయుడుకు విక్రయించేందుకు 1990లో ప్రభుత్వం జిఓ 751 ఇచ్చింది. దీనిని గతంలో సింగిల్ జడ్జి రద్దు చేశారు. వేలంలో కాకుండా, మఠానికి పూర్తిస్థాయి సంరక్షకుడు లేకుండా భూమిని అమ్మడానికి లేదని తీర్పు చెప్పారు. ఈ తీర్పును కౌలుదారుడు వారసులు అప్పీల్ చేయగా దీనిని ఆమోదిస్తూ చీఫ్ జస్టిస్ పికె మిశ్రా, జస్టిస్ ఆర్ రఘునందన్‌రావు తీర్పు చెప్పారు. 1957 నుంచి ఆ భూములు రక్షిత కౌలుదారుల సాగులోనే ఉన్నాయని బెంచ్ గుర్తు చేసింది.

క్రికెట్ బెట్టింగ్ ముఠా అరెస్టు

ప్రజాశక్తి-పుట్టపర్తి రూరల్ (శ్రీసత్యసాయి జిల్లా)
శ్రీ సత్యసాయి జిల్లా పోలీసులు క్రికెట్ బెట్టింగ్ ముఠాను అరెస్టు చేశారు. విజయవాడ, ఏలూరు తదితర ప్రాంతాలకు చెందిన పది మందిని అదుపులోకి తీసుకుని వారి నుంచి రూ.పది లక్షల నగదు, రెండు ల్యాప్‌ట్యాప్‌లు, 14 మొబైల్ ఫోన్లు, ఓ కారు స్వాధీనం చేసుకున్నారు. ఇందుకు సంబంధించిన వివరాలను సోమవారం నాడు శ్రీసత్యసాయి జిల్లా పోలీసు కార్యాలయంలో ఎస్‌పి మాధవరెడ్డి విలేకరులకు తెలియజేశారు. జిల్లాలోని పెనుకొండ మండలం కియా పోలీసు స్టేషన్‌లో ఈ నెల 23న ఓ వ్యక్తి క్రికెట్ బెట్టింగులో మోసపోయానంటూ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశాడు. ఆ కేసు విచారణలో భాగంగా బెట్టింగ్‌తో ప్రమేయం ఉన్న పలువురిని అరెస్టు చేశారు.

దక్షిణమధ్య రైల్వే
మమ్మల్ని @SCRailwayindia ద్వారా అనుసరించవచ్చు, ద.మ రైల్వేలోని టెండరు ప్రకటనల వివరాలు మా వెబ్‌సైట్ www.scr.indianrailways.gov.in లో చూడవచ్చు.

తేది: 29.05.2023, టెండర్ నోటీసు నం.05/డబ్ల్యూడబ్ల్యూఎస్/ఆర్‌వైపిఎస్/2023-24
PUB/0567

భారత రాష్ట్రపతి మరియు డివై.చీఫ్ మెకానికల్ ఇంజనీర్/ఆర్‌వైపిఎస్, సౌత్ సెంట్రల్ రైల్వే, వాగన్ వర్క్‌షాప్, గుంటుపల్లి-521 241 తరపున ఇ-టెండర్లను ఆహ్వానించడమైనది.

టెండర్ నోటీసు నం.: 05/డబ్ల్యూడబ్ల్యూఎస్/ఆర్‌వైపిఎస్/2023-24, తేది: 29.05.2023, టెండర్ నం.: జిఆర్/ఎమ్/197/పెయింటింగ్/05/2023-24, వివరణ: సౌత్ సెంట్రల్ రైల్వే గుంటుపల్లి, వర్క్‌షాప్ వద్ద "వాగన్స్ యొక్క అన్నీ రకముల కొరకు బోగీ స్ప్రింగ్ సెట్ల పెయింటింగ్ మరియు బిసిఎన్/బిసిఎన్ఎ/బిసిఎన్‌హెచ్ఎల్ పై పూర్తి పెయింటింగ్. పరిమాణం: 1090 బిసిఎన్/బిసిఎన్ఎ వాగన్స్, 1930 బిసిఎన్‌హెచ్ఎల్ వాగన్స్ మరియు 28.290 బోగీ స్ప్రింగ్ సెట్లు. పూర్తి కాలం: 24 నెలలు, టెండర్ విలువ (రూ.) : 1,72,39,096.78/- (ఒక కోటీ డెబ్బై రెండు లక్షల ముప్పై తొమ్మిది వేల తొంబై ఆరు రూపాయల డెబ్బై ఎనిమిది పైసలు మాత్రమే) ధరావత్తు డిపాజిట్ మొత్తం (రూ.): 2,36,200/- (రెండు లక్షల ముప్పై ఆరు వేల రెండు వందల రూపాయలు మాత్రమే) టెండర్ డాక్యుమెంట్ ఖరీదు: ఉచితంగా, ఆఫర్ చెల్లుబాటు : ప్రారంభ తేది నుండి 60 రోజులు, టెండర్ విధానం: ఐఆర్‌జిసిసి-2022 పనులు టెండర్ ద్వారా నిర్వహించబడుతాయి, టెండరింగ్ సిస్టం: ఓపెన్ టెండర్-సింగల్ ప్యాకెట్, పని సారూప్యతా స్వభావం : వర్తించబడుతుంది, బిడ్ ముగింపు తేది మరియు సమయం : 22.06.2023, 15.00గం. బిడ్ ప్రారంభ తేది మరియు సమయం : 22.06.2023, 15.15 గం., టెండర్ డాక్యుమెంట్ మరియు సవరణ : వెబ్‌సౌట్ : http:www.ireps.gov.in ను సందర్శించండి.

డివై. చీఫ్ మెకానికల్ ఇంజనీర్,
A0804 డబ్ల్యూడబ్ల్యూఎస్/గుంటుపల్లి.

తదుపరి టెండరు నిబంధనలు/ వివరాల కొరకు మరియు టెండరు డాక్యుమెంట్ల డౌన్‌లోడింగ్ కొరకు వెబ్‌సైటు https://www.ireps.gov.in లేదా www.scr.indianrailways.gov.in వద్ద దర్శించండి

సమస్యలపై నినదించిన జర్నలిస్టులు

- రాష్ట్ర వ్యాప్తంగా కలెక్టరేట్ల వద్ద ఆందోళనలు

ప్రజాశక్తి - యంత్రాంగం
అర్హులైన ప్రతి జర్నలిస్టుకూ, చిన్నపత్రికలకూ అక్రిడేషన్ కార్డులు, బస్సు పాసులు ఇవ్వాలని, ఇళ్లస్థలాలతో పాటు బీమా వర్తింపజేయాలని, అక్రిడేషన్ కమిటీలో జర్నలిస్టుల యూనియన్‌ను చేర్చాలని, జర్నలిస్టులపై దాడులు జరగకుండా ఉండేందుకు హైపర్ కమిటీని ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ సోమవారం రాష్ట్రవ్యాప్తంగా జర్నలిస్టులు రోడెక్కారు. ఉత్తమ వార్తలు, కథనాలు రాసే వారికి ఏటా అవార్డులు ప్రకటించాలని, ఉద్యోగ విరమణ చేసిన జర్నలిస్టులకు పెన్షన్ ఇవ్వాలని నినాదాలు చేశారు. ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (ఎపిడబ్ల్యుజెఎఫ్), ఆంధ్రప్రదేశ్ బ్రాడ్‌కాస్ట్ జర్నలిస్ట్స్ అసోసియేషన్ (ఎపిబిజెఎ) ఆధ్వర్యంలో జర్నలిస్టుల డిమాండ్స్ డే కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా సమస్యల పరిష్కారం కోసం కలెక్టరేట్ల వద్ద ఆందోళనలు చేపట్టారు. అనంతరం అధికారులకు సమస్యలతో కూడిన వినతిపత్రాలు అందజేశారు.

విజయవాడలోని ఆర్‌టిసి బస్టాండ్ కాంప్లెక్స్‌లోని రాష్ట్ర సమాచార పౌర సంబంధాల శాఖ కార్యాలయం వద్ద జర్నలిస్టులు నిరసన వ్యక్తం చేశారు. ప్లకార్డులు, బ్యానర్‌ను చేతబట్టి జర్నలిస్టుల డిమాండ్లను పరిష్కరించాలని నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ఎపిడబ్ల్యుజెఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి.ఆంజనేయులు మాట్లాడుతూ.. జర్నలిస్టుల సమస్యలు దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్నాయని, అక్రిడిటేషన్ల కోసం అనేక ఇబ్బందులు పడాల్సి వస్తోందన్నారు. రాష్ట్ర అధ్యక్షులు ఎస్.వెంకట్రావు మాట్లాడుతూ.. జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అనంతరం రాష్ట్ర సమాచార, పౌర సంబంధాల శాఖ కమిషనర్ టి.విజయకుమార్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు. మీడియా అకాడమీలో ఎపిడబ్ల్యుజెఎఫ్, ఎపిబిజెఎలకు ప్రాతినిధ్యం కల్పించాలని, జర్నలిస్టులకు అవార్డులు ఇవ్వాలని, ఆరోగ్య బీమా అమలుపై సమీక్షకు కమిటీ నియమించాలని కోరారు. కమిషనర్ స్పందిస్తూ... జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి తమ వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అనంతరం విజయవాడ కలెక్టరేట్‌లోని ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావుకు వినతిపత్రం అందించారు. జిల్లా అక్రిడిటేషన్ కమిటీ సమావేశం త్వరలో నిర్వహించి అక్రిడిటేషన్లు మంజూరు చేస్తామని, విజయవాడ రూరల్ మండలం నున్నలోని ది విజయవాడ మ్యూచివల్లీ ఎయిడెడ్ కో ఆపరేటివ్ హౌస్ బిల్డింగ్ సొసైటీకి గతంలో ప్రభుత్వం మంజూరు చేసిన స్థలాన్ని స్వాధీనం చేసేందుకు ఎదురవుతున్న సమస్యలు పరిష్కరిస్తామని కలెక్టర్ హామీ ఇచ్చారు. ఎపిడబ్ల్యుజెఎఫ్ రాష్ట్ర నాయకులు ఎ.అమరయ్య, పరమేశ్వరరావు, ఎపిబిజెఎ రాష్ట్ర నాయకులు జి.వి.రంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఏలూరులో అమీనా పేట, కోర్టు సెంటర్, ఫైర్ స్టేషన్ మీదుగా కలెక్టరేట్ వరకూ ర్యాలీ నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో ఎపిడబ్ల్యుజెఎఫ్ రాష్ట్ర కార్యదర్శి కెఎస్. శంకరరావు పాల్గొన్నారు.పోలవరంలో తహశీల్దార్ కార్యాలయ ఆవరణలో నిరసన తెలిపారు. అనంతపురం, కర్నూలు, కడప, తిరుపతి, ప్రకాశం, ఉభయగోదావరి, విశాఖ, శ్రీకాకుళం జిల్లాల వ్యాప్తంగా నిరసనలు తెలిపారు. సమస్యలపై అధికారులకు వినతిపత్రాలు అందజేశారు.

విజయవాడలోని రాష్ట్ర సమాచార, పౌర సంబంధాల శాఖ కమిషనర్ టి.విజయ కుమార్‌రెడ్డికి వినతిపత్రం అందజేస్తున్న ఎస్.వెంకట్రావు, జి.ఆంజనేయులు తదితరులు

ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ లిమిటెడ్
(గతంలో క్యాపిటల్ ఫస్ట్ లిమిటెడ్ మరియు ఐడిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్‌తో సమ్మిళితమైంది)
IDFC FIRST Bank
సిఐఎన్:ఎల్65110టిఎన్2014పిఎల్‌సి097792
రిజిస్టర్డు ఆఫీసు: కెఆర్‌ఎం టవర్స్, 8వ అంతస్తు, హరింగ్టన్ రోడ్, చెట్పెట్, చెన్నై600031. టెలి: +91 44 4564 4000, ఫ్యాక్స్: +91 44 4564 4022.

అనుబంధరా IV (రూల్ 8(1)
స్వాధీనతా ప్రకటన (స్థిరాస్తి కొరకు)

ఏదైతే, క్రింది సంతకందారు **ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ లిమిటెడ్ (గతంలో క్యాపిటల్ ఫస్ట్ లిమిటెడ్ మరియు ఐడిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్‌తో సమ్మిళితమైంది)** యొక్క అధీకృత అధికారిగా, ది సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటెరెస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు ది సెక్యూరిటీ ఇంటెరెస్ట్ (ఎన్ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 3తో చదువబడే సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించి, తేది: **24.02.2023న** డిమాండ్ నోటీసు జారీచేయడం జరిగింది. పిలువబడిన రుణగ్రహీత, సహ-రుణగ్రహీతలు మరియు హామీదారులు **1. ఆవుల గీత, 2. ఆవుల సుబ్బారావు, 3. మౌని ప్యాకింగ్స్** లను **21.02.2023** నాటికి నోటీసులో పేర్కొనబడిన చెల్లించడానికి ఉన్న మొత్తాల **రూ.2,11,04,779.51/- (రెండు కోట్ల పదకొండు లక్షల నాలుగు వేల ఏడు వందల డెబ్బై తొమ్మిది రూపాయల యాభై ఒక పైసలు మాత్రమే)** ను సదరు డిమాండ్ నోటీసు స్వీకరణ తేది నుండి 60 రోజుల్లోగా తిరిగి చెల్లించవలసిందిగా కోరబడినది.
రుణగ్రహీతలు మొత్తాలను తిరిగి చెల్లించుటలో విఫలం చెందియున్నందున, ఇందుమూలంగా రుణగ్రహీత మరియు సర్వజనులకు ప్రకటన ఇవ్వడమేమనగా, క్రింది సంతకందారు ది సెక్యూరిటీ ఇంటెరెస్ట్ (ఎన్ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 8తో చదువబడే చట్టం యొక్క సెక్షన్ 13 యొక్క సబ్-సెక్షన్ (4) క్రింద అతనికి సంక్రమించిన అధికారాలను వినియోగించుకొని ఇందు దిగువ వివరించిన ఆస్తిని **24 మే, 2023న లాంఛనప్రాయంగా స్వాధీనంచేసుకున్నారు.**
ప్రత్యేకించి రుణగ్రహీతలు మరియు సర్వజనులను ఇందుమూలంగా హెచ్చరించడమేమనగా, ఆస్తితో లావాదేవీలు జరుపరాదని మరియు ఆస్తితో ఏవేని లావాదేవీలు జరుపుట అనునది **ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ లిమిటెడ్ (గతంలో క్యాపిటల్ ఫస్ట్ లిమిటెడ్& ఐడిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్ తో సమ్మిళితమైంది)** కు మొత్తాలు **రూ. 2,11,04,779.51/- (రెండు కోట్ల పదకొండు లక్షల నాలుగు వేల ఏడు వందల డెబ్బై తొమ్మిది రూపాయల యాభై ఒక పైసలు మాత్రమే)** మరియు దానిపై వడ్డీతో తిరిగి చెల్లించవలసిందిగా కోరబడుచున్నది.
రుణగ్రహీత సెక్యూర్డ్ అసెట్స్‌ను విడిపించుకొనుటకు అందుబాటులోగల సమయంకు సంబంధించి, చట్టం యొక్క సెక్షన్ 13 యొక్క సబ్‌సెక్షన్ (8) యొక్క నియమాలపై శ్రద్ధవహించవలసిందిగా కోరబడుచున్నది.

స్థిరాస్తుల వివరణ

గుంటూరు జిల్లా, గుంటూరు ఉపజిల్లా, గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని గుంటూరు సిటీ, బ్రాడీపేట, లక్ష్మీపురం వద్ద ఉన్న ఆస్తి మొత్తం ఆ ముక్క మరియు పార్శిల్ పాత మున్సిపల్ వార్డు నం.2, కొత్త మున్సిపల్ వార్డు నం.3, బ్లాక్ నం.1, టి.ఎస్.నం.4/1, ఎసి.8-21 సెంట్లు., టౌన్ ప్లానింగ్ ప్రకారం ప్లాన్ వైడ్ బి.పి/డి.బి.పి.నం.46/46, ప్లాన్ నం.18 :
అంశం నం.1 : ఆర్‌సిసి భవనం కలిగి ఉన్న జి+2 అంతస్తులతో బేరింగ్ డో.నం.5-89-21/1, సైట్ యొక్క విస్తీర్ణం 177-7/9 చ.గ.లు. బేరింగ్ విద్యుత్ ఎస్.సి. నం.59491 తో అన్నీ ఫిక్చర్లు మరియు ఫిట్టింగులు హద్దులు: తూర్పు: 9'9" అ.లు. వెడల్పు ఉమ్మడి పాసేజ్, పడమర: ఎ.గోవిందరావు యొక్క ఆస్తి, ఉత్తరం: ఆవుల సదాశివకుమార్ మరియు ఆవుల అనసూయమ్మ యొక్క ఆస్తి, దక్షిణం: మున్సిపల్ రోడ్డు.
అంశం నం.-2 : సైట్ యొక్క విస్తీర్ణం 27 చ.గ.లు. హద్దులు: తూర్పు: ఆవుల రమేష్ బాబు, ఎ.మంగపతి రావు మరియు ఎ.సదాశివ కుమార్ యొక్క ఆస్తి, 49'-10 1/2", పడమర: ఆవుల సుబ్బారావు యొక్క మిగిలిన స్థలం, 49'-10 1/2, ఉత్తరం: ఆవుల రమేష్‌బాబు, ఎ.మంగపతి రావు మరియు ఎ.సదాశివ కుమార్ యొక్క ఆస్తి, 4'-10 1/2", దక్షిణం: మున్సిపల్ రోడ్డు, 4'-10 1/2".

సం/-
అధీకృత అధికారి
ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ లిమిటెడ్
(గతంలో క్యాపిటల్ ఫస్ట్ లిమిటెడ్ & ఐడిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్‌తో సమ్మిళితమైంది)

తేది: 24 మే, 2023
ప్రదేశం: గుంటూరు
రుణ ఖాతా నం: 19939513
మరియు 33649569

రెజ్లర్లపై దాడి అమానుషం

- రాష్ట్రవ్యాప్తంగా నిరసనలు
- బిజెపి ఎంపి బ్రిజ్‌భూషణ్‌ను అరెస్టు చేయాలని డిమాండ్

ప్రజాశక్తి- యంత్రాంగం
తమపై లైంగిక వేధింపులకు పాల్పడిన భారత రెజ్లింగ్ సమాఖ్య అధ్యక్షుడు, బిజెపి ఎంపి బ్రిజ్‌భూషణ్ శరణ్‌సింగ్‌ను అరెస్టు చేయాలని కోరుతూ దేశ రాజధాని ఢిల్లీలో ఉద్యమిస్తున్న మహిళా రెజ్లర్లపై ఆదివారం జరిగిన పైశాచిక దాడిని ఖండిస్తూ రాష్ట్రంలోని పలు జిల్లాల్లో సోమవారం నిరసన ర్యాలీలు నిర్వహించారు. బ్రిజ్‌భూషణ్‌ను పదవి నుంచి వెంటనే తొలగించి అరెస్టు చేయాలని, అరెస్టు చేసిన రెజ్లర్లని విడుదల చేయాలని నినదించారు. సిపిఎం, సిఐటియు, ప్రజాసంఘాల ఆధ్వర్యాన ఈ కార్యక్రమం చేపట్టారు. తూర్పుగోదావరి జిల్లా రాజమహేంద్రవరంలో ఐద్వా, ఎస్‌ఎఫ్‌ఐ, యుటిఎఫ్, సిఐటియు ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. సినిమా సెంటర్లో ప్లకార్డులతో ధర్నా చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ తమకు న్యాయం చేయాలని, రక్షణ కల్పించాలని 40 రోజులుగా దేశ రాజధాని ఢిల్లీలో మహిళా రెజ్లర్లు ఆందోళన చేస్తున్నా కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించడం తగదన్నారు. ప్రతి ఒక్కరూ రెజ్లర్లకు మద్దతుగా నిలవాలని కోరారు. విశాఖ నగరంలో సిపిఎం ఆధ్వర్యాన డాబాగార్డెన్స్‌లోని అల్లూరి సీతారామరాజు విజ్ఞాన కేంద్రం నుంచి జివిఎంసి గాంధీ విగ్రహం వరకూ జాతీయ జెండాలతో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి ఎం.జగ్గునాయుడు మాట్లాడుతూ దేశానికి పతకాలు సాధించి అంతర్జాతీయ స్థాయిలో మనదేశ కీర్తిప్రతిష్టలను ఇనుమడింపజేసిన రెజ్లర్లపై కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం పోలీసులతో నిర్బంధ కాండ ప్రయోగించడం దేనికి సంకేతమని ప్రశ్నించారు. రోజురోజుకు బిజెపి నిరంకుశపోకడలు పెరిగిపోతున్నాయన్నారు. జివిఎంసి గాంధీ విగ్రహం వద్ద ఐద్వా, సిఐటియు ఆధ్వర్యాన నిరసన కార్యక్రమం చేపట్టారు. మహిళా రెజ్లర్లపై బిజెపి ప్రభుత్వం దుర్మార్గంగా వ్యవహరిస్తుండడం శోచనీయమన్నారు. కర్నూలులో ప్రజాసంఘాల ఆధ్వర్యాన నిరసన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ బ్రిజ్‌భూషణ్‌పై వెంటనే చర్యలు తీసుకోవాలని, మహిళా రెజ్లర్లకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. రైతు సంఘం జిల్లా కార్యదర్శి జి.రామకృష్ణ, ప్రజాసంఘాల నాయకులు పాల్గొన్నారు.

రాజమహేంద్రవరంలో నిరసన తెలుపుతున్న ఐద్వా, ఎస్‌ఎఫ్‌ఐ, యుటిఎఫ్, సిఐటియు నాయకులు

సివిల్ సర్వీసెస్ జాయింట్ స్టాఫ్ కౌన్సిల్ సమావేశం ఏర్పాటు

- సిఎస్‌ను కోరిన ఎపిజిఇఎ అధ్యక్షులు సూర్యనారాయణ

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో
ఉద్యోగ సంఘాలతో త్వరలోనే జాయింట్ స్టాఫ్ కౌన్సిల్ సమావేశం ఏర్పాటు చేసి సమస్యలపై చర్చించాలని ఎపిజిఇఎ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి కెఆర్ సూర్యనారాయణ, జి.ఆస్కార్‌రావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం సచివాలయంలో సిఎస్ జవహర్‌రెడ్డితో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా సిఎస్‌కు మరొకసారి 160 డిమాండ్లతో కూడిన ఓ లేఖను అందించినట్లు తెలిపారు. మే 22నుంచి జరుగుతున్న దశలవారీ ఆందోళనలు గురించి సిఎస్‌కు తెలిపామన్నారు.

అప్పుల బాధతో కౌలు రైతు ఆత్మహత్య

ప్రజాశక్తి - బేతంచెర్ల (నంద్యాల)
అప్పుల బాధ తాళలేక కౌలు రైతు ఆత్మహత్య చేసుకున్న ఘటన నంద్యాల జిల్లా బేతంచెర్ల మండలంలో సోమవారం జరిగింది. మండ్లవాని పల్లె గ్రామానికి చెందిన తలారి చిన్న మద్దయ్య (65) వ్యవసాయం, మామిడి తోటల కౌనుగోలు నిమిత్తం రూ.పది లక్షల దాకా అప్పులు చేశారు. అకాల వర్షాలతో మామిడి పంట దిగుబడి సరిగా రాకపోవడంతో తీవ్రంగా నష్టపోయారు. అప్పులు ఇచ్చిన వారి ఒత్తిడి పెరగడంతో ఇంట్లో ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నారు.

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల పరస్పర సహాయ సహకార గృహ నిర్మాణ సంఘం లిమిటెడ్
(Regd.No.AMC/KNA/DCO/2016/122)
డోర్ నెం.54-16-3/3, ప్లాట్ నం:48, రోడ్డు నెం.3, లయోలా గార్డెన్స్, విజయవాడ-520008
ఫోన్:0866-2452129, e-mail:housing.emp@gmail.com, www.aphousingsociety.com

Notice.No.AGM/2/2023-2024 Date:15-5-2023

వార్షిక సర్వ సభ్య సమావేశపు నోటీసు

పై సొసైటి వారి 2022-2023 ఆర్థిక సంవత్సరపు వార్షిక సర్వ సభ్య సమావేశము బైలా నం.13(iv) ను అనుసరించి **తేది:03-06-2023 శనివారం రోజున ఉదయం 10-30 ని.లకు కేతనకొండ, శ్రీహరిపురం ప్రభుత్వ ఉద్యోగుల కాలని లే-అవుట్ స్థలంలో గల సైటు ఆఫీసు వద్ద ఏర్పాటు చేయుటకు నిర్ణయించబడింది.** కావున సొసైటి సభ్యులు యావన్మంది ఇట్టి సమావేశము లో పాల్గొని సమావేశమును దిగ్విజయం చేయవలసినదిగా కోరడమైనది.

సం/-అడ్డాల సుబ్బరాజు
అధ్యక్షులు

సంపాదకీయం

పార్లమెంట్ సాక్షిగా...

మహిళా రెజ్లర్లపై రాజధాని ఢిల్లీ వీధుల్లో పోలీసుల కిరాతకం బిజెపి ప్రభుత్వ నిరంకుశానికి పరాకాష్ట. మన ప్రజాస్వామ్యానికి దేవాలయంగా అభివర్ణించే నూతన పార్లమెంట్ భవన ప్రారంభోత్సవం రోజున రెజ్లర్లకు సర్కారీ అణచివేత సంప్రాప్తించింది. తమను లైంగికంగా, మానసికంగా వేధించిన బిజెపి పార్లమెంట్ సభ్యుడు బ్రిజ్ భూషణ్ శరణ్ సింగ్‌ను అరెస్టు చేసి కఠిన చర్యలు తీసుకోమనడమే రెజ్లర్లు చేసిన నేరం. బ్రిజ్ భూషణ్‌పై చర్యల కోసం ఐదు వారాలుగా ఢిల్లీ జంతర్‌మంతర్ వద్ద రెజ్లర్లు సత్యాగ్రహ దీక్ష చేస్తున్నారు. మోడీ సర్కారు స్పందించకపోవడంతో నూతన పార్లమెంట్ భవన ప్రారంభోత్సవంనాడు 'మహిళా మహా పంచాయత్'కు పిలుపునిచ్చారు. పార్లమెంట్‌కు మార్చ్‌గా వెళుతున్న రెజ్లర్లను పోలీసులు బలవంతంగా అడ్డుకొని మహిళలని కూడా చూడకుండా రోడ్లపై ఈడ్చిపారేశారు. ఎక్కడికక్కడ బస్సుల్లోకి ఎత్తిపడేసి వాహనాల్లో కుక్కి పోలీస్‌స్టేషన్లకు తిప్పారు. అరెస్టులు చేశారు. ఆనక అక్రమ కేసులు బనాయించారు. బిజెపి ప్రభుత్వ పైశాచికంపై వినేశ్ ఫొగాట్ వంటి వారు కన్నీరు పెట్టుకున్నారు. రెజ్లర్ల ఆందోళనకు మద్దతుగా నిలిచిన ప్రజాసంఘాలకు చెందిన మహిళా నేతలను, రైతు నాయకులను ఢిల్లీ సరిహద్దులు మూసేసి మరీ అడ్డుకున్నారు.

భారత రెజ్లింగ్ సమాఖ్య (డబ్ల్యుఎఫ్ఐ) అధ్యక్షునిగా ఉన్న సమయంలో బ్రిజ్ భూషణ్ మహిళా రెజ్లర్లను లైంగికంగా వేధించారన్నది అభియోగం. అటువంటి ఆరోపణలొచ్చిన వెంటనే బాధ్యత గల ప్రభుత్వమేదైనా దర్యాప్తు చేసి నిందితుడిని శిక్షించాలి. తమకు న్యాయం చేయాలని ఏప్రిల్ 23 నుంచి రెజ్లర్లు ఢిల్లీలో ఆందోళన చేస్తున్నారు. ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగానే పట్టించుకోలేదు. దోషి బ్రిజ్ భూషణ్ పార్లమెంట్‌లో ఎంచక్కా ఎం.పి. హోదాలో అధికార దర్పం వెలగబెడుతుండగా, దేశానికి పతకాలు సాధించిన క్రీడాకారులు రోడ్డున పడ్డారు. రెజ్లర్ల పోరాటానికి వివిధ వర్గాల నుంచి క్రమేపి మద్దతు పెరుగుతోంది. బ్రిజ్ భూషణ్‌ను అరెస్టు చేయాలంటూ 1,150 మందికిపైగా మేధావులు ప్రధానికి లేఖ రాశారు. మూడు నల్ల వ్యవసాయ చట్టాల రద్దు కోసం ఢిల్లీ సరిహద్దుల్లో ఏడాదికిపైగా రైతులు నిర్వహించిన వీరోచిత పోరాటం మాదిరి రెజ్లర్ల ఆందోళన రూపుదిద్దుకుంటుండటంతో మోడీ ప్రభుత్వానికి కంటగింపుగా మారింది. ఫలితమే ఆదివారంనాటి ఉక్కుపాదం. జంతర్‌మంతర్ వద్ద దీక్షా శిబిరాన్ని పోలీసులు కూల్చేశారు. కాగా ఎంతగా నిర్బంధం అమలు చేసినా తమ పోరాటం ఆగదని రెజ్లర్లు ప్రకటించి మొక్కవోని దీక్ష కనబర్చడం అభినందనీయం.

పార్లమెంట్ ప్రజల ఆకాంక్షలకు, కలలకు ప్రతిబింబంగా పేర్కొన్నారు ప్రధాని. అదే పార్లమెంట్‌కు కూతవేటు దూరంలోనే మహిళా రెజ్లర్లపై పోలీస్ దౌర్జన్యకాండ సాగడం ప్రజల ఆకాంక్ష అవుతుందా? ప్రజాస్వామ్యంలో నిరసనలు, ప్రజలు ప్రభుత్వంపై తమ అభిప్రాయం తెలిపే ఒకానొక రూపం. మన రాజ్యాంగం పౌరులకు నిరసన తెలిపే హక్కు కల్పించింది. భావ ప్రకటనా స్వేచ్ఛ ఇచ్చింది. మహిళా రెజ్లర్లు తమను వేధించిన ఎం.పి.ని అరెస్టు చేయమంటుండగా, నిందితుడిని పార్లమెంట్‌లో మోడీ తన పక్కన కూర్చోబెట్టుకొని, న్యాయం అడిగిన వారిపై పోలీసులను ఉసిగొల్పడం ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేయడమే. లౌకిక ప్రజాస్వామ్య దేశంలో ప్రజాస్వామ్యానికి ప్రతీక అయిన పార్లమెంట్ భవనాన్ని సనాతన హిందూ సంప్రదాయబద్ధంగా ప్రారంభించారు. మోడీ గణం ఆచరించే మనుధర్మం పురుషులకు స్త్రీలు బానిసలంటుంది. ఆ కోవలోనే రెజ్లర్లను లైంగికంగా వేధించే హక్కు బ్రిజ్ భూషణ్‌కు దఖలు పర్చినట్లుంది. ప్రజాస్వామ్యంలో నిరంకుశత్వం చెల్లదు. రెజ్లర్ల ఆందోళనపై పోలీస్ దాడిని ప్రజాస్వామ్యవాదులందరూ ఖండించాలి. రెజ్లర్లకు మోడీ ప్రభుత్వం క్షమాపణ చెప్పాలి. లైంగిక వేధింపులకు పాల్పడ్డ బ్రిజ్ భూషణ్‌పై కఠిన చర్యలు తీసుకోవాలి. ఆ పని చేయకపోతే ప్రజాస్వామ్యం గురించి మోడీ సర్కారు చెప్పేవన్నీ కాకమ్మ కబుర్లుగానే భావిస్తారు.

మంచి మాట

మనకు దృఢ సంకల్పం వుండాలి.
మన లక్ష్య పథం మధ్యలో
ఏవో స్వల్ప ప్రయోజనాలు సిద్ధిస్తే
వాటితో తృప్తి పడకూడదు.
అంతిమ లక్ష్యం సాధించే వరకూ
పట్టినపట్టు విడువకూడదు.

- నేతాజీ సుభాష్ చంద్రబోస్

కరెన్సీ మారకపు రేటు - నిజ వేతనాలు

ప్రజా ప్రభాతం

ప్రభాత్ పట్నాయక్

పెట్టుబడిదారీ ఆర్థిక వ్యవస్థలో వాణిజ్య లోటును తగ్గించడానికి ఒకానొక దేశం తన కరెన్సీ మారకపు విలువను తగ్గించుకుంటే, దాని పర్యవసానంగా కార్మికుల నిజవేతనాలు అనివార్యంగా పడిపోతాయి. ఈ వాస్తవాన్ని చాలామంది ఆర్థిక నిపుణులు సైతం గ్రహించడం లేదు. ఇక మామూలు ప్రజానీకానికి అవగతం అయ్యే పరిస్థితి ఎక్కడుంటుంది? ఒక పెట్టుబడిదారీ వ్యవస్థ తన వాణిజ్యంలో ఎగుమతులకు, దిగుమతులకు మధ్య ఉన్న తేడాను తగ్గించుకోవాలంటే ఎగుమతులను బాగా పెంచాలి. అందుకోసం అంతర్జాతీయ మార్కెట్‌లో తను పోటీ పడగల సామర్థ్యాన్ని పెంచుకోవాలి. అందుకోసం తన సరుకుల విలువను తగ్గించుకోవాలి. అంటే తన కరెన్సీ మారకపు రేటును తగ్గించుకోవాలి. దాని వలన పెట్టుబడిదారులు నష్టపోకుండా ఉండాలంటే దేశంలో కార్మికుల నిజవేతనాల స్థాయిని తగ్గించాలి. ముందు కరెన్సీ మారకపు రేటును తగ్గిస్తే అప్పుడు అది కార్మికుల నిజ వేతనాలను కుదించడానికే దారి తీస్తుంది..

ఈ వాస్తవాన్ని అర్థశాస్త్రానికి సంబంధించిన చాలా పాఠ్యగ్రంథాలు ఎక్కడా చెప్పవు. సాధారణంగా ఆ పుస్తకాలను బూర్జువా అర్థశాస్త్ర కోణం నుండే రాస్తారు. అందులో చిత్రించే పెట్టుబడిదారీ ఆర్థిక వ్యవస్థ నమూనా వాస్తవంలో ఎక్కడా ఉనికిలో ఉండదు. పెట్టుబడిదారీ ఆర్థిక వ్యవస్థ అంటే కొన్ని మార్కెట్ల సమూహంగా ఆ గ్రంథాలు పరిగణిస్తాయి. ఆ మార్కెట్లలో ధరలు పెరిగితే సరుకులకు ఉండే అదనపు డిమాండ్ తగ్గుతుంది అని చెప్తారు. విదేశీ మారకానికి సంబంధించిన మార్కెట్‌ను సైతం వారు ఆ విధంగానే చూస్తారు. ఆ మార్కెట్‌లో విదేశీ కరెన్సీకి ఎక్కువ డిమాండ్ ఉంటే దానిని తగ్గించడానికి మన దేశీయ కరెన్సీ మారకపు రేటును తగ్గించడం పరిష్కారం అని చెప్తారు. మన కరెన్సీ మారకపు రేటును తగ్గించడం అంటే విదేశీ కరెన్సీ మారకపురేటును పెంచడమే ఔతుందని, ఆ విధంగా విదేశీ కరెన్సీ మారకపు రేటు గనుక పెరిగితే ఆటోమేటిక్ గా ఆ విదేశీ కరెన్సీకి డిమాండ్ తగ్గిపోతుందని వారు చెప్తారు. అప్పుడు వాణిజ్య లోటు కూడా తగ్గుతుందని చెప్తారు.

ఈ విశ్లేషణ యావత్తూ లోపభూయిష్టంగా ఉంది. చాలా దేశాల ఆర్థిక వ్యవస్థలకు చమురు, సహజ వాయువు వంటి ముడి పదార్థాలు దిగుమతుల ద్వారా రావలసి వుంటుంది. చమురు ఉత్పత్తి చేసే దేశాలకు తమ వద్ద పండని ఇతర ముడి పదార్థాలు దిగుమతుల ద్వారానే లభిస్తాయి. అలా దిగుమతుల ద్వారా సమకూరిన ముడి పదార్థాలకు దేశీయంగా లభించే ఇతర ముడి పదార్థాలను, కార్మికుల శ్రమను కూడా జత చేస్తే అవి మొత్తం పరిశ్రమకు అవసరమైన ఇన్‌పుట్ అవుతుంది. అన్ని పెట్టుబడిదారీ దేశాలలోనూ, సరుకుల ధరలను నిర్ణయించేటప్పుడు ఈ ఇన్‌పుట్‌కు అవసరమైన ఖర్చును లెక్కించి దానికి అదనంగా తమ లాభాన్ని జోడిస్తారు. ఇది గుత్త పెట్టుబడిదారీ వ్యవస్థకు వర్తిస్తుంది. బడా పారిశ్రామిక గుత్త సంస్థలన్నీ ఈ విధంగానే తమ సరుకుల ధరలను నిర్ణయించి, ఆ రేటుకు తమ సరుకులను అమ్మితే ఎంత డిమాండ్ ఉంటుందో అంచనా వేసి ఆమేరకు తమసరుకులను ఉత్పత్తి చేస్తారు. పెట్టుబడిదారీ విధానం మొదటి నుంచీ ఇదే మాదిరి పద్ధతిలో నడిచేదని కొందరు వాదిస్తూంటారు. మరికొందరు సాంప్రదాయ పెట్టుబడిదారీ ఆర్థిక శాస్త్రంలో స్వేచ్ఛాయుతమైన పోటీ నెలకొని వుండి, సరుకుల రేట్లను మార్కెట్‌లో ఉండే పోటీయే నిర్ణయిస్తుంది తప్ప వ్యక్తులు నిర్ణయించరు అని చెప్తారు. ఐతే ఇక్కడ ఈ చర్చ ప్రస్తుతానికి పక్కన పెడదాం. ఇక్కడ మౌలికమైన విషయం ఏమంటే ఏ ఆధునిక ఆర్థిక వ్యవస్థలోనైనా, సరుకుల ధరలను బడా కార్పొరేట్ సంస్థలు నిర్ణయిస్తాయి. తాము ఇన్‌పుట్స్ నిమిత్తం చేసిన ఖర్చుకు అదనంగా తమ లాభాన్ని కలిపి ఆ ధరలను నిర్ణయిస్తాయి.



> **ఈ వాస్తవాన్ని అర్థశాస్త్రానికి సంబంధించిన చాలా పాఠ్యగ్రంథాలు ఎక్కడా చెప్పవు. సాధారణంగా ఆ పుస్తకాలను బూర్జువా అర్థశాస్త్ర కోణం నుండే రాస్తారు. అందులో చిత్రించే పెట్టుబడిదారీ ఆర్థిక వ్యవస్థ నమూనా వాస్తవంలో ఎక్కడా ఉనికిలో ఉండదు.**

ఇప్పుడు ఒక కరెన్సీ విలువను 10 శాతం మేరకు తగ్గించారనుకుందాం. అప్పుడు దిగుమతి చేసుకున్న విదేశీ సరుకుల విలువ ఈ దేశంలో 10 శాతం మేరకు పెరుగుతుంది. ఆ సరుకులను ఇన్‌పుట్స్‌గా వాడి చేసే ఉత్పత్తుల విలువలో ఆ మేరకు (దిగుమతి చేసుకున్న సరుకులను వాడిన టమేరకు) 10 శాతం పెరుగుదల ఉంటుంది. కార్మికుల నిజవేతనాలు యథాతథం గా కొనసా గాలంటే అప్పుడు ఆ వేతనాలు డబ్బు రూపంలో (ప్రస్తుత డబ్బు విలువ ప్రకారం) 10 శాతం పెరగాల్సి వుంటుంది. అప్పుడు ఆ సరుకుల ధరలు కూడా స్థానికంగా 10 శాతం మేరకు పెరుగుతాయి. అటువంటప్పుడు కరెన్సీ విలువను 10 శాతం తగ్గించినందువలన వాణిజ్య లోటులో ఏ విధంగానూ మార్పు ఉండదు.

> **ఇక్కడ మౌలికమైన విషయం ఏమంటే ఏ ఆధునిక ఆర్థిక వ్యవస్థలోనైనా, సరుకుల ధరలను బడా కార్పొరేట్ సంస్థలు నిర్ణయిస్తాయి. తాము ఇన్‌పుట్స్ నిమిత్తం చేసిన ఖర్చుకు అదనంగా తమ లాభాన్ని కలిపి ఆ ధరలను నిర్ణయిస్తాయి.**

కరెన్సీ విలువ 10 శాతం మేరకు తగ్గి, దాని పర్యవసానంగా సరుకుల దేశీయ ధరలు 10 శాతం పెరిగినప్పుడు విదేశీ మారకంలో ఆ సరుకుల ధరలు ఏ మార్పూ లేకుండా యథాతథంగా ఉంటాయి. అప్పుడు ఎగుమతులలో పెరుగుదల ఏమీ ఉండదు. సరుకుల ధరలు విదేశీ కరెన్సీలో తగ్గితేనే వాటి ఎగుమతులు పెరిగే అవకాశం ఉంటుంది. అదే మాదిరిగా కరెన్సీ విలువ 10 శాతం తగ్గిన ఫలితంగా దేశీయ ధరలు 10 శాతం పెరిగితే, అప్పుడు దిగుమతి చేసుకునే విదేశీ సరుకుల ధరలు కూడా 10 శాతం పెరుగుతాయి. అదే సమయంలో ఇతర స్థానిక సరుకుల ధరలు కూడా 10 శాతం పెరుగుతాయి. అందుచేత దిగుమతులు తగ్గిపోవడం అనేది జరగదు. అంటే నిజవేతనాల విలువలు యథాతథంగా కొనసాగినంత కాలం, కరెన్సీ మారకపు రేటును తగ్గించినందువలన ఎగుమతులు పెరిగేది ఏమీ ఉండదు, అదే విధంగా దిగుమతులు తగ్గేదీ ఏమీ ఉండదు. వాణిజ్యలోటు అంతకు మునుపు ఏ విధంగా ఉండిందో, అదే మోతాదులో ఇప్పుడూ కొనసాగుతుంది.

అందుచేత కరెన్సీ మారకపు రేటు తగ్గించినందువలన వాణిజ్యలోటు తగ్గాలి అంటే, అందుకు ఎగుమతులు పెరగాలి. అంటే తప్పనిసరిగా దేశీయ సరుకుల ధరలు (దేశీయ కరెన్సీలో) పెరగకుండా యథాతథంగా కొనసాగాలి. అవి అలా కొనసాగాలి అంటే కార్మికులకు చెల్లించే వేతనాలు (అప్పటి డబ్బు రూపంలో) పెరగకుండా యథాతథంగా కొనసాగాలి. అంటే వాటి నిజవేతనాల విలువ తగ్గాలి.

ఇదెలాగో చూద్దాం. వాణిజ్య లోటును తగ్గించడానికి కరెన్సీ మారకపు రేటును 10 శాతం తగ్గించారు అనుకుందాం. దాని వలన ప్రయోజనం ఉండాలంటే దేశీయంగా ధరలు 10 శాతం పెరిగితే ఏ ప్రయోజనమూ ఉండదు (ఈ విషయాన్ని ముందే వివరించాను). కనుక దేశీయంగా సరుకుల ధరలలో పెరుగుదలను అంతకన్నా తక్కువ మోతాదులో, ఉదాహరణకి 7 శాతం మేరకు పరిమితం చేయవలసి వుంటుంది. ఏదైనా సరుకు తయారీకి అయ్యే ఖర్చులో రెండు భాగాలు ఉంటాయి. మొదటిది దాని తయారీలో వినియోగించబడిన కార్మికుల శ్రమకు అయ్యే ఖర్చు, రెండవది, ఆ సరుకు తయారీలో ఉపయోగించిన విదేశీ ఇన్‌పుట్స్ ఖర్చు (సరుకు తయారీలో దేశీయంగా లభించే ఇన్‌పుట్స్ కూడా ఉంటాయి. ఐతే వాటి ధరలు సరుకు అంతిమంగా అమ్ముడు పోయే రేటు ఏ మేరకు పెరుగుతుందో ఆ నిష్పత్తిలోనే పెరుగుతాయి గనుక వాటిని ఇక్కడ పరిగణనలోకి తీసుకోనవసరం లేదు). సరుకు తయారీలో వాడే విదేశీ ఇన్‌పుట్స్ ధర 10 శాతం పెరుగుతుంది. కాబట్టి కార్మికుల శ్రమకు 7 శాతం కన్నా తక్కువ ఖర్చు అయినప్పుడే సరుకు అంతిమ ధరను 7 శాతానికి పరిమితం చేయడం సాధ్యపడుతుంది. అందుచేత కార్మికులకు డబ్బు రూపేణా చెల్లించే వేతనాలలో పెరుగుదలను 5 శాతానికే పరిమితం చేయవలసి వుంటుంది. ధరలు 7 శాతం పెరిగి కార్మికుల వేతనాలు 5 శాతం మాత్రమే పెరగడం అంటేనే వారి నిజ వేతనాలు తగ్గిపోవడం.

కరెన్సీ మారకపు రేటును తగ్గించడం ద్వారా అటు విదేశీ వాణిజ్య లోటు తగ్గాలని, ఇటు కార్మికుల నిజ వేతనాలు పడిపోకుండా యథాతథంగా కొనసాగాలని అనుకుంటే అందుకు ఒకటే మార్గం ఉంది. పెట్టుబడిదారులు తమ లాభాలను తగ్గించుకోవడమే ఆ మార్గం. కాని పెట్టుబడిదారీ వ్యవస్థలో పెట్టుబడిదారులు తమ లాభాలను తగ్గించుకోవడం అనేది జరగని పని. కాబట్టి కరెన్సీ మారకపు రేటును తగ్గించడం అంటే కార్మికుల నిజవేతనాలను తగ్గించడమే.

ఆ విధంగా తమ నిజవేతనాలు తగ్గినా కార్మికులు ఆ చర్యను ప్రతిఘటించేంత బలంగా లేరనుకుందాం. అప్పుడు వాణిజ్యలోటు తగ్గాలి కదా. కాని గ్యారంటీగా వాణిజ్య లోటు తగ్గుతుందని చెప్పలేం. వాణిజ్య లోటు తగ్గాలంటే దేశీయంగా ఉపాధికల్పన పెరగాలి, దేశీయంగా ఉత్పత్తి పెరగాలి. ఆ విధంగా పెరిగిన ఉత్పత్తిని అంతర్జాతీయ మార్కెట్‌లో అమ్మి మన వాణిజ్య లోటును తగ్గించుకోవడం జరగాలి. మనదేశంలో ఉత్పత్తి పెరిగి అది అంతర్జాతీయ మార్కెట్‌లో అమ్ముడుపోవడం అంటే వేరే ఏవో దేశాలలో ఉత్పత్తి అయిన సరుకు ఆ మేరకు అంతర్జాతీయ మార్కెట్ లో అమ్ముడుపోకుండా ఉండడం. అంటే అంతర్జాతీయ మార్కెట్ లో ఇతర దేశాల వాటా తగ్గి మన దేశ వాటా పెరిగినప్పుడే మన వాణిజ్య లోటు తగ్గుతుంది. దానికి ప్రతిస్పందనగా ఆ దేశాలు కూడా తమ తమ కరెన్సీల మారకపు రేట్లను తగ్గించుకుంటే అప్పుడు ఏమౌతుంది? మళ్ళీ వాణిజ్య లోటు మొదటికే వస్తుంది.

అంతర్జాతీయ మార్కెట్‌లో పోటీ పడుతున్న దేశాలు తమ తమ కరెన్సీ మారకపు రేట్లను తగ్గించుకుంటే అప్పుడు ఆ యా దేశాలలోని కార్మికుల నిజ వేతనాలు కూడా పడిపోతాయి. దేశంలో ఆదాయాల పున:పంపిణీ జరిగి కార్మికుల ఆదాయాలు పెరిగే విధానాలను ప్రభుత్వాలు చేపట్టకుండా, తద్వారా దేశీయంగా కొనుగోలుశక్తిని పెంచకుండా కేవలం కరెన్సీ మారకపు రేటును తగ్గించడానికే పరిమితం అయితే కార్మికుల శ్రమను మరింత చౌకగా పిండుకోవడం తప్ప వేరేమీ జరగదు. ఒకానొక దేశం కరెన్సీ మారకపు రేటును తగ్గించి తద్వారా అంతర్జాతీయ మార్కెట్ లో తన ఉత్పత్తులను మరింత ఎక్కువగా అమ్ముకోడానికి, తద్వారా వాణిజ్యలోటు తగ్గించుకోడానికి ప్రయత్నించి ఆ క్రమంలో తన దేశంలో మరింత ఎక్కువమందికి ఉపాధి కల్పించడానికి ప్రయత్నించడం అంటే పొరుగుదేశాలను మరింత వెనక్కినెట్టి తాను ముందుకు పోవాలన్న ప్రయత్నమే. ఈ మాదిరి విధానాన్ని అమలు చేసిన పెట్టుబడిదారీ దేశాలలో అదనంగా ఉద్యోగాలు ఎక్కడా కల్పించడం అన్నది జరగలేదు కాని అక్కడి కార్మికుల నిజవేతనాలు మాత్రం పడిపోయాయి.

అక్కడితో ఇది ఆగదు. కొన్ని సందర్భాలలో నిజవేతనాలు పడిపోయినందు వలన కార్మికుల కొనుగోలు శక్తి తగ్గిపోయి, దేశం మొత్తం మీద డిమాండ్ తగ్గిపోతుంది. అప్పుడు సరుకుల ఉత్పత్తి తగ్గుతుంది. దాని పర్యవసానంగా ఆ సరుకుల తయారీలో పనిచేసే కార్మికులు ఉపాధి కోల్పోతారు. ఆ విధంగా పొరుగు దేశాలను వెనక్కి నెట్టి తాను మాత్రం ముందుకు పోవాలన్న తాపత్రయం ప్రదర్శించే పెట్టుబడిదారీ దేశాలన్నీ అంతకు మునుపు ఉన్న స్థితి కన్నా ఇంకా కిందకి దిగజారిపోతాయి. పెట్టుబడిదారీ విధానం ఎంత అర్థం లేనిదో దీనిని బట్టి విదితమౌతుంది.

ఈ మాదిరి అనుభవాలు 1930 దశకంలో చాలా ఉన్నప్పటికీ, వాటినుండి నేర్చుకోకుండా ఇప్పుడు మళ్ళీ డాలర్ మారకపు రేటును తగ్గించి అమెరికన్ ఆర్థిక వ్యవస్థ పుంజుకునేలా చేయాలన్న డిమాండ్ అమెరికాలో వినవస్తోంది.

★ (స్వేచ్ఛానుసరణ)

రిలయన్స్‌కు మోడీ రక్షణ!

విశ్లేషణ

షీ ఇన్ అనే ఒక చైనా కంపెనీతో మన దేశ బడా సంస్థ రిలయన్స్ కుదుర్చుకున్న ఒప్పందానికి కేంద్రం ఆమోద ముద్ర వేసినట్లు వార్త. దీని గురించి మీడియా చాలా పరిమితంగా మాత్రమే వార్తలు ఇచ్చింది. పెద్ద హడావుడి లేదు. అమెజాన్ మన మార్కెట్‌ను పూర్తిగా ఆక్రమించకుండా తనకు మద్దతు ఇస్తున్న అంబానీ కంపెనీ కోసం నరేంద్రమోడీ సర్కార్ శాయశక్తులా చూస్తోంది. గతంలో అమెజాన్ అధిపతి బెజోఫ్ ఢిల్లీ వచ్చినప్పుడు కలిసేందుకు అంగీకరించకుండా పడిగాపులు పడేట్లు చేసి నరేంద్ర మోడీ నాడు అంబానీకి సంతోషం కలిగించారు. ఇంతకీ షీ ఇన్ కంపెనీ, దాని యాప్ మీద ఇప్పుడు అంబానీలకు ఎందుకు కన్ను పడిందంటే మూడేళ్ల క్రితం దాన్ని నిషేధించినా అమెజాన్ కంపెనీ ద్వారా లావాదేవీలు నిర్వహిస్తూ లాభపడుతున్నది. ఆ లబ్ధిని తామే నేరుగా ఎందుకు పొందకూడదన్నది ముకేష్ అంబానీ కుటుంబ ఆలోచన. డబ్బు ఎవరికి చేదు. వారు తలచుకుంటే దేశభక్తి స్వభావం, రూపమే మారిపోతుంది. జనానికి జ్ఞాపకశక్తి తక్కువ, అసలు ఉండదు అన్నది కొందరి ప్రగాఢ విశ్వాసం. నరేంద్రమోడీ లేదా మోడీని తీర్చిదిద్దిన సంఘ్ పరివార్ కూడా అంబానీల ముందు మోకరిల్లాల్సిందే. వారి దేశ భక్తి అలాంటిది. స్వాతంత్ర్య పోరాటంలో మహాత్మా గాంధీకి తోడుగా నిలిచిన బిర్లా కుటుంబం గురించి తెలిసిందే. స్వామి కార్యంతో పాటు స్వకార్యాన్ని కూడా నెరవేర్చు కోవచ్చన్నది బిర్లా కుటుంబ ఆలోచన. స్వాతంత్ర్యం వచ్చిన తరువాత అదే జరిగింది. ఇప్పుడూ జరుగుతున్నది అదే, కాకుంటే లబ్ధిదారు అంబానీ. నరేంద్ర మోడీతో 2014లో అసలైన స్వాతంత్ర్యం వచ్చిందని చెప్పేవారి గురించి తెలిసిందే.

తాజాగా అంబానీకి అందిస్తున్న లబ్ధి గురించి చూద్దాం. చైనాకు చెందిన షీ ఇన్ కంపెనీ ప్రపంచంలో అతి పెద్ద ఆన్‌లైన్ ఫ్యాషన్ దుస్తుల విక్రయాల కంపెనీ. 2022 ఏప్రిల్ నాటికి 150 దేశాల్లో దాని లావాదేవీల విలువ 100 బిలియన్ డాలర్లు. ఫ్యాషన్ దుస్తులను తక్కువ ధరలతో అందుబాటులోకి తెచ్చి కుర్రకారుకు దగ్గరైన సదరు సంస్థ అనేక దేశాల నుంచి మార్కెట్లో దుస్తులను కొనుగోలు చేసి విక్రయించటంలో పేరుగాంచింది. దాని వెబ్‌సైట్, యాప్‌తోనే లావాదేవీలు జరుపుతుంది. గత ఏడాది నాటికి మూడు వేల సరఫరాదారుల నెట్‌వర్క్‌ను కలిగి ఉంది. షీ ఇన్ కంపెనీ ప్రధాన కార్యాలయం ఇప్పుడు సింగపూర్‌లో ఉంది కనుక గతంలో మన ప్రభుత్వం దానిపై విధించిన నిషేధం ఇప్పుడు వర్తించదు గనుక రిలయన్స్ దానితో ఒప్పందం చేసుకోవచ్చని, మన ప్రభుత్వం తిరిగి అనుమతించనున్నదని పత్రికలు రాశాయి. ఒక పత్రికలో "షీ ఇన్ తిరిగి భారత్‌కు వస్తున్నది, గతంలో దాన్ని ఎందుకు నిషేధించారు" అంటూ రాసిన వార్తలో అదే రాశారు. ఈ కంపెనీ ఇంకేమాత్రం చైనాకు చెందినదిగా భారత్ భావించకపోవచ్చని పేర్కొన్నారు. అసలు సంగతి ఏమంటే మరింతగా విస్తరించేందుకు, పన్నుల భారాన్ని తగ్గించుకొనేందుకు గాను తన ప్రధాన కార్యాలయాన్ని 2019 లోనే చైనా నుంచి సింగపూర్‌కు మార్చుకుంది. 2020లో నిషేధం విధించేటపుడు అది చైనా కంపెనీ అని చూశారు తప్ప దాని ప్రధాన కార్యాలయం ఎక్కడ ఉందని కాదు. ఇప్పటికీ అది చైనా కంపెనీనే కదా! రిలయన్స్ దానితో ఒప్పందం చేసుకోనుంది గనుక దాని ఒత్తిడి మేరకు సింగపూర్ పేరును ముందుకు తెచ్చారు.

> **ఇతర దేశాలలో పెట్టుబడులు పెట్టటంతో పాటు చైనాలో పెరిగిన కంపెనీలతోనే చేతులు కలిపి కూడా లాభాలు పొందవచ్చని రిలయన్స్ ముందుకు వచ్చింది. అమెజాన్‌తో పోటీని తట్టుకోవాలంటే దాన్ని ఢీకొట్టే మరో కంపెనీ అవసరం అని గుర్తించటమే దీనికి కారణం. అందుకే అంబానీ ఒత్తిడికి లొంగి నిషేధించిన చైనా కంపెనీని తిరిగి నరేంద్రమోడీ అనుమతించారన్నది స్పష్టం.**

గాల్వన్ ఉదంతం తరువాత 2020 జూన్‌లో కేంద్ర ప్రభుత్వం షీ ఇన్‌తో పాటు చైనాకు చెందిన 58 యాప్‌లను నిషేధించింది. వీటి ద్వారా దేశ సార్వభౌమత్వం, సమగ్రత, రక్షణ, భద్రతలకు ముప్పు తలెత్తినట్లు కారణంగా చెప్పారు. ఐటి చట్టంలోని సెక్షన్ 69ఏ ప్రకారం చేసినట్లు వెల్లడించారు. ఆ తరువాత నిషేధిత జాబితాను 270కి పెంచారు. ఇప్పటికీ అదే అమల్లో ఉంది. షీ ఇన్ కంపెనీ దెబ్బకు అనేక దేశాల్లోని సంస్థలకు దిమ్మతిరిగింది. దాంతో దాన్ని అడ్డుకొనేందుకు అనేక సాకులను ముందుకు తెచ్చి అడ్డుకొనేందుకు చూశారు. వివిధ దేశాల సమాచారాన్ని అపహరిస్తున్నదని, మూడో పక్షానికి దాన్ని విక్రయిస్తున్నదన్నది వాటిలో ఒకటి. సమగ్ర సమాచారం ఇవ్వలేదనే పేరుతో అమెరికాలో 19 లక్షల డాలర్ల జరిమానా విధించారు. మేథోసంపత్తి హక్కులను ఉల్లంఘించిందని, వేరే బ్రాండ్లను పోలిన బ్రాండ్లను ముందుకు తెచ్చిందని, ట్రేడ్‌మార్క్ హక్కులను ఉల్లంఘించిందని, ఇతరుల డిజైన్లను కాపీ కొట్టిందని, బలవంతంగా కార్మికులతో పని చేయించి కార్మికుల హక్కులను ఉల్లంఘించిందని, చైనా లోని ఉఘీర్ ముస్లింలతో బలవంతంగా పనులు చేయించిందని, ఇలా అమెరికా, ఇతర పశ్చిమ దేశాలు చైనా మీద చేస్తున్న ఆరోపణలన్నింటినీ ఈ కంపెనీకి కూడా ఆపాదించి అడ్డుకోవాలని చూశారు.

ఇక రిలయన్స్‌తో ఒప్పందానికి వస్తే పత్రికల్లో వచ్చిన వార్తల ప్రకారం రిలయన్స్ రిటెయిల్స్ సేకరణ సామర్థ్యాలు, గోదాములు, రవాణా సదుపాయాలు, ఆన్‌లైన్, ఆఫ్‌లైన్ దుకాణాలు షీ ఇన్‌కు అందుబాటులోకి వస్తాయి. ఇతర వివరాలేమీ చెప్పం గానీ రిలయన్స్‌తో మా భాగస్వామ్యం పక్కా అని షీ ఇన్ ప్రతినిధి చెప్పినట్లు, రిలయన్స్ స్పందించలేదని, ఈ లావాదేవీ గురించి తొలుత వాల్‌స్ట్రీట్ జర్నల్ వెల్లడించిందని ఫైనాన్షియల్ టైమ్స్ తాజాగా తన విశ్లేషణలో పేర్కొన్నది. గత ఏడాది మన దేశంలో జరిగిన ఆన్‌లైన్ ఫ్యాషన్ దుస్తుల లావాదేవీల విలువ పది బిలియన్ డాలర్లు ఉండవచ్చని అంచనా. చైనాతో తలెత్తిన విభేదాల కారణంగా అమెరికా, ఐరోపాలో షీఇన్ మార్కెట్ తగ్గుతున్నందున ఇతర చోట్లకు విస్తరించాలని అది చూస్తోందని విశ్లేషకులు చెబుతున్నారు. ప్రస్తుతం మన దేశంలో మింత్రా ప్రధాన విక్రేతగా ఉంది. షీ ఇన్‌కు అనుమతిస్తే దాని మార్కెట్‌ను సవాలు చేస్తుందని చెబుతున్నారు.

ఫైనాన్షియల్ టైమ్స్ పేర్కొన్న దాని ప్రకారం లైసెన్సు ఒప్పందాన్ని ఇటీవలనే కేంద్ర ప్రభుత్వం ఆమోదించింది. భారత్‌లో వచ్చే లాభాల్లో కొంతశాతం షీ ఇన్‌కు ఇవ్వాల్సి ఉంటుంది. చైనాలో ఉన్న తన 8 వేల మంది సరఫరాదారుల నుంచి సేకరించే దుస్తులతో పాటు భారత్‌లో రిలయన్స్ సేకరించే వాటిని కూడా ప్రపంచమంతటా విక్రయిస్తుంది. ఆర్‌బిఐ మాజీ డిప్యూటీ గవర్నర్ విరాల్ ఆచార్య వంటి వారు సి ప్లస్ 1 అంటే చైనా ప్లస్ ఒకటి అనే అవగాహన ప్రకారం మన దేశంలోని ఐదు పెద్ద రిలయన్స్, టాటా, బిర్లా, అదానీ, భారతీ గ్రూపు కంపెనీలు లబ్ధి పొందవచ్చని చెబుతున్నారు. చైనాలో పెట్టుబడులతో పాటు మరొక దేశంలో పెట్టుబడులు పెట్టటమే దీని అర్థం. మన దేశంలోని బడా కంపెనీలు చిన్న చిన్నవాటిని మింగివేస్తున్నాయి. ప్రభుత్వం వాటికి రక్షణలు కల్పిస్తున్నది. ఉదాహరణకు అమెజాన్ నుంచి రిలయన్స్‌కు రక్షణగా నిలుస్తున్న మాదిరి అని చెప్పవచ్చు. చైనాలో 2010 తరువాత వేతనాలు, అక్కడి కార్పొరేట్ కంపెనీలపై పన్నులు గణనీయంగా పెరిగాయి. ఈ పూర్వ రంగంలో 2013లోనే అంటే నరేంద్ర మోడీ అధికారానికి రాకముందే సి ప్లస్ 1 అనే ప్రతిపాదన ముందుకు వచ్చింది. అది ఇటీవలి కాలంలో పెరిగింది. ఇది మరింత విస్తరిస్తే పెట్టుబడులు భారత్‌కు రావచ్చని పెద్ద ఎత్తున ప్రచారం చేస్తున్నప్పటికీ ఇతర దేశాలకు తరలుతున్నాయి. ఇతర దేశాలలో పెట్టుబడులు పెట్టటంతో పాటు చైనాలో పెరిగిన కంపెనీలతోనే చేతులు కలిపి కూడా లాభాలు పొందవచ్చని రిలయన్స్ ముందుకు వచ్చింది. అమెజాన్‌తో పోటీని తట్టుకోవాలంటే దాన్ని ఢీకొట్టే మరో కంపెనీ అవసరం అని గుర్తించటమే దీనికి కారణం. అందుకే అంబానీ ఒత్తిడికి లొంగి నిషేధించిన చైనా కంపెనీని తిరిగి నరేంద్రమోడీ అనుమతించారన్నది స్పష్టం. ఒకటి మాత్రం నిజం, అంగీకరించక తప్పదు. ఒకసారి చెప్పిందాన్ని మరోసారి ప్రస్తావించకపోవటం, ఎప్పటికప్పుడు కొత్త అంశాలతో జనాన్ని ఎలా రెచ్చగొట్టాలో, మనోభావాలను ముందుకు తెచ్చి వారితో ఎలా ఆడుకోవాలో, ఓట్లు ఎలా దండుకోవాలో, అంబానీ, అదానీల వంటి కార్పొరేట్లను ఎలా వాడుకోవాలో నరేంద్ర మోడీకి తెలిసినంతగా మరొకరికి తెలియదు.

- సత్య

జనవాక్యం

ఉపాధి కూలీ పెంచరా!

ఉపాధి కూలీలకు వేతనాలు పెంచాలని వ్యవసాయ కార్మికులు పాలకులను కోరుతున్నారు. నేడు వేతనం 272 రూపాయలుగా వుంది. పనుల్లో నాణ్యత పేరు చెప్పి కూలీల బ్యాంక్ ఖాతాలో 240 రూపాయలు మాత్రమే జమ చేస్తున్నారు. గతంలో ఉపాధి పనులను పది వారాలు పైగా కూలీలకు చూపేవారు. ఇప్పుడు నాలుగు వారాలిచ్చి మమ అనిపిస్తున్నది ఉపాధి యంత్రాంగం. కేంద్ర ప్రభుత్వం లోగడ ఎక్కువ పని దినాలు కూలీలకు చూపించేవారు. ఇప్పుడు వారు కూడా పనిదినాలు తగ్గించటంతో క్షేత్ర స్థాయిలోని వ్యవసాయ కూలీలకు పనులు తగ్గిపోయాయి. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ఆర్థిక విధానాల వల్ల నిత్యావసర వస్తువులు ధరలు నేడు తారా స్థాయికి చేరాయి. ఈ నేపథ్యంలో ఉపాధి కూలీలకు వేతనాలు పెంచితే తాము కాస్త ఊరట చెందుతామని కూలీలు అంటున్నారు. పాలకులు కూలీల బాధలను అర్థం చేసుకుని కనీస వేతనాలు రోజుకి 400 రూపాయలకు పెంచాలని వ్యవసాయ కార్మికులు ప్రభుత్వాలను వేడుకుంటున్నారు.

- జి.సూర్యనారాయణ, బందలాయి చెరువు, కృష్ణా జిల్లా.

మీ వ్యాసాలను పంపాల్సిన మెయిల్ :
editpageps@ gmail.com

కర్ణాటకలో ఘోర ప్రమాదం

- ఇద్దరు చిన్నారులుసహా 10 మంది మృతి

మైసూరు : కర్ణాటకలో సోమవారం ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. మైసూరు జిల్లాలోని టి నరసిపుర ప్రాంతంలో ఇన్నోవా కారును ప్రైవేటు బస్సు ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ఒకే కుటుంబానికి చెందిన 10 మంది ప్రాణాలు కోల్పోయారు. ముగ్గురు తీవ్రంగా గాయపడ్డారు. మృతుల్లో ఇద్దరు చిన్నారులు కూడా ఉన్నారు. బళ్లారికి చెందిన ఓ కుటుంబం ఇన్నోవా కారులో మైసూరు ట్రిప్‌కు బయల్దేరింది. కొల్లెగాల-టి నరసిపుర మెయిన్ రోడ్డ్‌పై కురుబూరు గ్రామం వద్ద ఈ కారును ఎదురుగా వస్తున్న ఓ ప్రైవేటు బస్సు బలంగా ఢీకొట్టడంతో పది మంది అక్కడికక్కడే మృతిచెందారు. ముగ్గురు తీవ్రంగా గాయపడ్డారు. క్షతగాత్రులను సమీపంలోని ఆసుపత్రికి తరలించారు. వీరి పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలుస్తోంది. ప్రమాద తీవ్రతకు కారు మొత్తం నుజ్జునుజ్జయింది. దీంతో అందులో చిక్కుకున్నవారిని బయటకు తీయడం కష్టంగా మారిందని స్థానికులు చెబుతున్నారు. ఘటనాస్థలంలో సహాయకచర్యలు కొనసాగుతున్నాయి. బస్సు ముందు భాగం కూడా దెబ్బతిన్నది. బస్సులో ఉన్న వారికి స్వల్పంగా గాయాలయ్యాయి. అతివేగమే ప్రమాదానికి కారణమై ఉంటుందని పోలీసులు భావిస్తున్నారు. ఘటనపై దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. మృతుల కుటుంబాలకు ఒక్కొక్కరికి రూ.2 లక్షల చొప్పున పరిహారం చెల్లించనున్నట్లు కర్ణాటక ముఖ్యమంత్రి సిద్దరామయ్య ప్రకటించారు.

మధ్యప్రదేశ్ లో 150 సీట్లు గెలుస్తాం: రాహుల్ గాంధీ

భోపాల్: మధ్యప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల్లో కూడా కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించబోతోందని ఆ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ ధీమా వ్యక్తం చేశారు. పార్టీ వ్యవహారాలకు సంబంధించి తాము అంతర్గత సమీక్ష నిర్వహించామని... కర్ణాటకలో 136 సీట్లు గెలిచామని, మధ్యప్రదేశ్ లో 150 సీట్లు గెలుస్తామని చెప్పారు. మధ్యప్రదేశ్ కు చెందిన పార్టీ కీలక నేతలు ఈరోజు రాహుల్ గాంధీ, మల్లికార్జున ఖర్గేలతో భేటీ అయ్యాయి. భేటీ అయిన వారిలో మధ్యప్రదేశ్ పార్టీ చీఫ్ కమల్ నాథ్ కూడా ఉన్నారు.

ఎర్డోగన్‌కే మళ్లీ పట్టం

- రెండో రౌండ్ ఎన్నికల్లో 52 శాతం ఓట్లతో విజయం

అంకారా: టర్కీ అధ్యక్షుడిగా రిసెప్ తయీప్ ఎర్డోగన్ మళ్లీ ఎన్నికయ్యారు. ఆదివారం జరిగిన రెండో రౌండ్ ఎన్నికల్లో ఎర్డోగన్‌కు 52 శాతం ఓట్లు రాగా, ఆయన ప్రత్యర్థి కెమల్ కిలిక్ డరోగ్యుకు 48 శాతం ఓట్లు వచ్చాయి. ఆయన ఎన్నికను టర్కీ ఎన్నికల సంఘం అధికారికంగా ప్రకటించిన వెంటనే ఆయనను అభినందిస్తూ రష్యా, ఉక్రెయిన్, యూరప్,ఆసియా దేశాల నేతలు సందేశాలు పంపారు. ఈ ఎన్నికతో ఎర్డోగన్ అధికారానికి మరో అయిదేళ్లపాటు ఢోకా లేదు. ఒట్టోమన్ సామ్రాజ్య అనంతర వందేళ్ల చరిత్రలో ఇంత సుదీర్ఘకాలంపాటు టర్కీ అధ్యక్షుడిగా కొనసాగిన నేత మరొకరు లేరు. రెండు దశాబ్దాలుగా అధ్యక్ష పదవిలో కొనసాగుతున్న ఎర్డోగన్ ముందు అనేక గడ్డు సవాళ్లు ఉన్నాయి. దేశ ఆర్థిక వ్యవస్థ తీవ్ర మాంద్యాన్ని ఎదుర్కొంటోంది. వలసవాసుల సమస్య వెంటాడుతోంది. ఇంతకాలం మీడియాను నియంత్రించడం ద్వారా ఎలాగోలా నెట్టుకొచ్చిన ఎర్డోగన్‌కు ముందున్నది ముళ్లబాటే.

ఢిల్లీలో బాలిక దారుణహత్య

- యుపిలో నిందితుడి పట్టివేత
- శాంతిభద్రతలపై సిఎంసహా పలువురి ఆగ్రహం

న్యూఢిల్లీ : ఢిల్లీలో 16 ఏళ్ల బాలికను దారుణంగా హత్య చేసిన నిందితుడు సాహిల్‌ను యుపి పోలీసులు సోమవారం అరెస్ట్ చేశారు. సోషల్ మీడియా వేదికగా ఈ హత్యకు సంబంధించిన వీడియో వైరల్‌గా మారింది. ఢిల్లీలోని రోహిణి ప్రాంతంలోని షహబాద్ డైరీ ప్రాంతంలో తన ఇంటి వెలుపల కూర్చున్న బాలికపై సాహిల్ ఆదివారం విచక్షణారహితంగా కత్తితో దాడి చేశాడు. 21సార్లు పొడిచాడు. కత్తి తలలో ఇరుక్కుపోవడంతో బండరాయితో మోది హత్య చేశాడు. ఆ హత్యను ప్రజలు చూసుకుంటూ వెళ్లారు తప్పితే ఒక్కరూ ఆపలేదు. ఈ ఘటన సిసి కెమెరాల్లో రికార్డ్ అయింది. ఈ ఘటన తర్వాత నిందితుడు సాహిల్ అక్కడి నుండి పరారయ్యాడు. 20ఏళ్ల సాహిల్ ఫ్రిజ్ - ఏసీ రిపేర్ మెకానిక్‌గా పనిచేస్తున్నాడు. హత్య అనంతరం పారిపోయిన వ్యక్తిని పట్టుకునేందుకు ఢిల్లీ పోలీసులు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశారు. చివరకు ఉత్తర ప్రదేశ్ లోని బులంద్ షహర్‌లో పట్టుకున్నారు.

శాంతి భద్రతల బాధ్యత లెఫ్టినెంట్ గవర్నర్‌దే : కేజ్రీవాల్

బాలిక దారుణ హత్యపై ఢిల్లీ సిఎం అరవింద్ కేజ్రీవాల్ విచారం వ్యక్తం చేశారు. ఢిల్లీలో శాంతి భద్రతల బాధ్యత పూర్తిగా లెఫ్టినెంట్ గవర్నర్‌దేనని ఆయన స్పష్టం చేశారు. ఈ మేరకు ఆయన ట్వీట్ చేశారు. 'ఢిల్లీలో బాలిక దారుణంగా హత్య చేయబడింది. ఇది చాలా విచారకరం. బాలికను హత్య చేసిన నేరస్తులు ఏమాత్రం భయం లేకుండా ఉన్నారు. పోలీసులంటే వారికి భయం లేదు. లెఫ్టినెంట్ గవర్నర్ సార్.. ఢిల్లీలోని శాంతి భద్రతలు మీ బాధ్యత. దీనిపై ఏదో ఒకటి చేయండి' అని లెఫ్టినెంట్ గవర్నర్ వికె సక్సేనాకు విజ్ఞప్తి చేశారు. బాలిక హత్యపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఆప్ నేత అతిషి లెఫ్టినెంట్ గవర్నర్ వికె సక్సేనాపై మండిపడ్డారు. 'ఢిల్లీలోని ప్రజలకు రక్షణ కల్పించాల్సిన బాధ్యత రాజ్యాంగం లెఫ్టినెంట్ గవర్నర్‌కే ఇచ్చింది. కానీ లెఫ్టినెంట్ గవర్నర్ సక్సేనా మాత్రం.. అరవింద్ కేజ్రీవాల్ చేస్తున్న పనిని ఆపడానికి తన సమయాన్ని వెచ్చిస్తున్నారు. ఢిల్లీలోని మహిళలు సురక్షితంగా లేరు. కాబట్టి వారి భద్రతపై దృష్టి పెట్టాలని నేను గవర్నర్‌ని రెండుచేతులు జోడించి అభ్యర్థిస్తున్నాను' అని అతిషి ట్వీట్ చేశారు. ఢిల్లీ మహిళా కమిషన్ చైర్‌పర్సన్ స్వాతిమలివాల్ ఢిల్లీ పోలీసులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. 'నడిరోడ్డుపై దారుణంగా హత్యకు గురైన 16 ఏళ్ల బాలిక చేసిన తప్పేంటి? ఢిల్లీలో కేసులో ఎలాంటి చర్యలు తీసుకోకపోతే క్రూరత్వానికి హద్దులుండవు' అని ఆమె అన్నారు.

మృతదేహాలైనా ఇప్పించండి

- మణిపూర్ కుటుంబం వేడుకోలు

సైకూల్ (మణిపూర్) : తాజాగా చెలరేగిన హింసాకాండతో మణిపూర్ అట్టుడుకుతోంది. మారణకాండలో ప్రాణాలు కోల్పోయిన వారి మృతదేహాలకు అంత్యక్రియలు నిర్వహించే అవకాశం కూడా లేకుండా పోతోంది. ఇది సైకూల్ ప్రాంతానికి చెందిన ఇద్దరు యువతుల దీనగాథ. ఓ యువతి వయసు 21 సంవత్సరాలు కాగా మరొకరిది 24 సంవత్సరాలు. వీరిద్దరూ ఉపాధి కోసం అన్వేషిస్తూ రాజధాని ఇంఫాల్ వెళ్లారు. అక్కడ కార్లను కడిగే ఓ షెడ్డులో పనిలో చేరారు. ఒకరు కార్లను కడుగుతుంటే మరొకరు కాష్ కౌంటర్‌లో కూర్చునే వారు. అంతా బాగానే సాగుతోందనుకుంటున్న సమయంలో జాతి ఘర్షణలు వారి ప్రాణాలనే బలిగొన్నాయి. మెయితీలు, కుకీ-జో గిరిజనుల మధ్య మొదలైన విద్వేషాలు ఈ నెల 3న పెద్ద ఎత్తున హింసాకాండకు దారితీశాయి. ఈ నెల ఐదవ తేదీ సాయంత్రం యువతుల తల్లికి ఓ మహిళ ఫోన్ చేసింది. మణిపురి భాషలో మాట్లాడిన ఆ మహిళ 'నీ కుమార్తె బతకాలని కోరుకుంటున్నావా లేక చావాలని కోరుకుంటున్నావా' అని ప్రశ్నిస్తూ ఫోన్ పెట్టేసింది. ఫోన్ చేసినా ఎవరూ బదులివ్వలేదు. రాత్రి సమయం కావడంతో తల్లిదండ్రులకు ఏం చేయాలో అర్థం కాలేదు. మర్నాడు ఉదయం షెడ్డులో పని చేసే వారు ఫోన్ చేశారు. అల్లరి మూకలు వచ్చి మీ పిల్లలను చంపేశారని చెప్పారు. ఆ గుంపులో మహిళలు కూడా ఉన్నారట. పనివారు చెప్పిన వివరాల ప్రకారం...దాడి సమయంలో షెడ్డు యజమాని లేడు. దుండగులు ఆ మహిళలను ఓ గదిలోకి లాక్కొని వెళ్లి లోపల గడియ పెట్టారు. ఆ గదిలోనే వారిని దారుణంగా హతమార్చారు. లైంగిక దాడి చేశారేమో తెలియదు. అల్లరి గుంపు దాడి చేస్తుండగా ఓ పనివాడు వీడియో తీశాడు. జరిగిన దారుణం గురించి యజమానికి చెబుదామంటే ఫోన్ తీయలేదు. ఆయన ఏ తెగకు చెందిన వాడైనప్పటికీ పనివారికి రక్షణ కల్పించాల్సిన బాధ్యత ఆయనపై ఉంది. ఆ దాడిలో ఆయనకు కూడా ప్రమేయముందేమో తెలియదు. దీనిపై పోలీసులకు తల్లిదండ్రులు ఫిర్యాదు చేశారు. అయినా వారి నుండి ఇప్పటి వరకూ సమాధానం లేదు. ఈ నెల ఐదవ తేదీ నుండి ఆ యువతుల మృతదేహాలు ఆస్పత్రి మార్చురీలోనే పడి ఉన్నాయి. ఇంఫాల్ వెళదామంటే అక్కడ ఉద్రిక్తతలు. కనీసం తమ కుమార్తెల శవాలనైనా అప్పగించాలని వారు కన్నీరుమున్నీరై వేడుకుంటున్నారు.

నేడు అంతరిక్షంలోకి ముగ్గురు చైనా వ్యోమగ్యాములు

బీజింగ్ : మంగళవారం అంతరిక్షంలోకి ముగ్గురు వ్యోమగ్యాములను పంపేందుకు చైనా పూర్తిస్థాయిలో ఏర్పాట్లు చేసింది. ఇందులో ఒకరు పౌర వ్యోమగ్యామి కావడం విశేషం. చైనా నిర్మిస్తున్న అంతరిక్ష కేంద్రం (టియాంగాంగ్ స్పేస్‌స్టేషన్ మిషన్) వద్దకు వీరు వెళతారు. ప్రస్తుతం అక్కడ ముగ్గురు వ్యోమగ్యాములు ఉన్నారు. బీజింగ్ విశ్వవిద్యాలయంలో ఏరోనాటిక్స్ అండ్ ఆస్ట్రోనాటిక్స్ విభాగంలో ప్రొఫెసర్‌గా పనిచేసే పేలోడ్ నిపుణులు గుయ్ హైచావ్‌ను మంగళవారం అంతరిక్ష కేంద్రం వద్దకు పంపేందుకు ఏర్పాట్లు చేసింది. దీంతో చైనా నుంచి అంతరిక్షంలోకి వెళుతున్న తొలి పౌర వ్యోమగ్యామిగా గుయ్ నిలవనున్నారు. ఇప్పటి వరకు చైనా అంతరిక్షంలోకి పంపిన వారంతా పీపుల్స్ లిబరేషన్ ఆర్మీకి చెందిన వ్యోమగాములే. ఈ మిషన్ వాయువ్య చైనాలోని జ్యూకాన్ శాటిలైట్ లాంఛ్ సెంటర్ నుంచి మంగళవారం ఉదయం 9.31 గంటలకు ప్రారంభం అవుతుందని స్పేస్ ఏజెన్సీ వెల్లడించింది. 2003లోనే మానవ సహిత అంతరిక్ష యాత్ర చేసిన మూడో దేశంగా చైనా ఘనత సాధించింది.

రెజ్లర్లకు బెదిరింపులు

(మొదటి పేజీ తరువాయి)

ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆ మార్ఫింగ్ ఫోటోతో నిజమైన ఫోటోను జత చేసి రెజ్లర్లకు మద్దతుగా సోషల్ మీడియాలో ప్రచారం చేస్తున్నారు.

జంతర్ మంతర్ వద్ద అనుమతి లేదు : ఢిల్లీ పోలీసులు

రెజ్లర్ల ఆందోళనపై ఢిల్లీ డిప్యూటీ కమిషనర్ తాజాగా స్పందించారు. "గత 38 రోజులుగా జంతర్ మంతర్ వద్ద ఆందోళన చేసిన రెజ్లర్లకు మేం అన్ని రకాల సౌకర్యాలు కల్పించాం. కానీ, వారు చట్టాన్ని అతిక్రమించారు. మేం చెప్పినా వారు వినిపించుకోలేదు. అందుకే అదుపులోకి తీసుకోవాల్సి వచ్చింది. రెజ్లర్లు తమ దీక్షను కొనసాగించాలనుకుంటే అందుకు అనుమతి కోరుతూ అప్లికేషన్ ఇవ్వొచ్చు. జంతర్ మంతర్ వద్ద దీక్షకు అనుమతినివ్వలేం. అది కాకుండా మరోచోట వారికి అనుమతిస్తాం" అని తెలిపారు.

పోలీసు పహారాలో జంతర్ మంతర్

ఆదివారం ఘటన తరువాత జంతర్ మంతర్ వద్ద రెజ్లర్ల సభాస్థలిని పోలీసులు ధ్వంసం చేశారు. రెజ్లర్ల సామాగ్రిని అక్కడ నుంచి ఖాళీ చేయించారు. ప్రస్తుతం అక్కడ 144 సెక్షన్ విధించారు. ఆందోళనకారులు, ఇతరులను జంతర్ మంతర్ లోపలికి అనుమతించట్లేదు. జంతర్ మంతర్ మొత్తం పోలీసుల ఆధీనంలో ఉంది. వందలాది పోలీసుల పహారాలో ఆ ప్రాంతం ఉంది.

1న దేశవ్యాప్త ఆందోళనలు : పది కేంద్ర కార్మిక సంఘాల పిలుపు

లైంగిక వేధింపులకు పాల్పడిన బ్రిజ్ భూషణ్‌పై కాకుండా, దానికి వ్యతిరేకంగా ఆందోళన చేస్తున్న మల్లయోధులపై కేసులు పెట్టే కేంద్ర ప్రభుత్వ చర్యను నిరసించాలని పది కేంద్ర కార్మిక సంఘాలు పిలుపునిచ్చాయి. రెజ్లర్లపై కేంద్ర ప్రభుత్వం తీవ్రమైన అణచివేతను ఖండించాలని, దానికి వ్యతిరేకంగా జూన్ 1న దేశవ్యాప్తంగా ఆందోళనలు నిర్వహించాలని కేంద్ర కార్మిక సంఘాలు అనుబంధ సంఘాలకు పిలుపునిచ్చాయి. గత నెల రోజులుగా న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ ఆందోళన చేస్తున్న మహిళా రెజ్లర్లపై ఢిల్లీ పోలీసులు చేస్తున్న క్రూరమైన అణచివేతను కేంద్ర కార్మిక సంఘాల ఉమ్మడి వేదిక ఖండించింది. ఈ మేరకు సిఐటియు, ఎఐటియుసి, ఐఎన్‌టియుసి, హెచ్‌ఎంఎస్, ఎఐయుటియుసి, టియుసిసి, సేవా, ఎఐసిసిటియు, ఎల్‌పిఎఫ్, యుటియుసి సంయుక్తంగా ప్రకటన విడుదల చేశాయి.

ఏం సాధించారు?

(మొదటి పేజీ తరువాయి)

వాటా కేవలం 12 శాతం మాత్రమే. దేశంలోని ప్రజలు తమ ఆదాయంలో 52 శాతం వరకూ ఆరోగ్యంపై ఖర్చు చేయాల్సిన దుస్థితి నెలకొంది.

విద్య పైనా చిన్నచూపే

విద్యా రంగాన్ని కూడా మోడీ సర్కారు చిన్నచూపు చూస్తోంది. నూతన విద్యా విధానాన్ని ప్రవేశపెట్టి ఎన్నో సంస్కరణలు తీసుకొచ్చామని ప్రభుత్వం గొప్పలు చెప్పుకుంటున్నప్పటికీ గత తొమ్మిది సంవత్సరాలలో జిడిపిలో విద్యా రంగంపై పెట్టిన వ్యయం 2.8-2.9 శాతం మధ్యే ఉంది.

పెద్ద నోట్ల రద్దుతో ఒరిగింది శూన్యం

పెద్ద నోట్ల రద్దు ఓ పెద్ద సాహసోపేత నిర్ణయమని ప్రభుత్వం డాంబికాలు పలికింది. నిజానికి ఈ నోట్ల రద్దు ఆర్థిక వ్యవస్థను పెద్దయెత్తున నాశనం చేసింది. నల్లధనాన్ని వెలికితీయడం మాట అటుంచితే చిన్న మధ్య తరహా పరిశ్రమలను దివాలా తీయించింది. నిరుద్యోగాన్ని పెంచింది. వెరసి సామాన్యుల జీవితాలను ఛిద్రం చేసింది. డిజిటల్ లావాదేవీలను ప్రోత్సహించే పేరుతో పేటిఎం వంటి సంస్థలకు దండిగా లాభాలు చేకూర్చిపెట్టింది.

మేకిన్ ఇండియా ప్రహసనం

మేక్ ఇన్ ఇండియా, ఆత్మనిర్భర్ భారత్ వంటి నినాదాలను ప్రహసనంగా మార్చింది. దీనికి పూర్తి రివర్స్‌లో సర్వం కార్పొరేట్ మయం చేసే దిశగా చర్యలు చేపట్టింది. ప్రభుత్వ ఆస్తులను ప్రైవేట్‌కు అప్పగించే కార్యక్రమాన్ని నిర్విఘ్నంగా సాగించింది. విశాఖ ఉక్కుతో సహా పలు ప్రభుత్వ రంగ సంస్థలను, విమానయాన సంస్థలను, విమానాశ్రయాలను, ఓడరేవులను, రైల్వేలను అంబానీ, అదానీ వంటి బడా కార్పొరేట్ల పరం చేస్తున్నది. నాలుగు లేబర్ కోడ్‌లను తీసుకొచ్చి కార్మిక సంఘాల హక్కులపై దాడి చేస్తున్నది.

నత్తనడకన భారీ ప్రాజెక్టులు

మోడీ ప్రభుత్వం దేశంలో మౌలిక సదుపాయాల రంగంపై దృష్టి సారించినప్పటికీ అనేక భారీ ప్రాజెక్టులు ఇప్పటికీ నత్తనడక నడుస్తున్నాయి. బులెట్ ట్రైన్ ప్రాజెక్ట్ అయితే ఇంకా పట్టాలు ఎక్కనే లేదు. వందేభారత్‌లను తెచ్చి చౌక ప్రయాణం కల్పించే పాసింజర్ రైళ్లకు మంగళం పాడింది. మరో వైపు బిజెపి ఆరెస్సెస్ విద్వేషపు దాడులు, విష ప్రచారాలతో దేశాన్ని కల్లోలంలోకి నెట్టింది. సిఎఎ, ఎన్‌ఆర్‌సి వంటివి తెచ్చి దేశంలో మైనార్టీ ముస్లింలను అభద్రతకు గురి చేసింది. మరో వైపు రాజ్యాంగ సంస్థలపై దాడులకు నిస్సిగ్గుగా తెగబడింది. ప్రతిపక్షాలను అణచివేసేందుకు సిబిఐ, ఇడి, ఐటి వంటి సంస్థలను సాధనంగా చేసుకుని దాడులకు దిగుతోంది. న్యాయ వ్యవస్థ స్వతంత్రతను హరించి వేసేందుకు న్యాయ మూర్తుల నియామకాల్లో కేంద్రం పెత్తనం కోసం చట్టాలను సవరించాలని చూసింది. రాష్ట్రాల హక్కులను హరించేందుకు ఒక పథకం ప్రకారం ప్రయత్నిస్తోంది.

'ఉపాధి' రద్దుకు కేంద్రం కుట్ర

(మొదటి పేజీ తరువాయి)

జిల్లా అధికారులకు అర్జీలు ఇవ్వాలని కోరారు. చెరువుల తవ్వకం పనుల ద్వారా ఉపాధి పని కల్పించాలని, ఇతర సౌకర్యాలు పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ కృష్ణా జిల్లాలో వ్యవసాయ కార్మికులకు చేసిన పనికి సంబంధించి రూ.22 కోట్ల మేర బకాయిలు పేరుకుపోయాయని తెలిపారు. జిల్లాలో లక్షమంది జాబ్‌కార్డులకు అర్హులుగా ఉన్నా, వారికి కార్డులు రావడం లేదన్నారు. కేరళలో మాదిరిగా ఉపాధి కార్మికులకు వేతనం ఇవ్వాలని, వారి సంక్షేమానికి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. పట్టణ పౌర సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి వై.వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ఉపాధి హామీ చట్టాన్ని టిడిపి మహానాడులో వ్యవసాయానికి అనుసంధానం చేస్తామని చెప్పడం దారుణమన్నారు. ఇదే జరిగితే వ్యవసాయ కార్మికుల డబ్బులు భూస్వాముల జేబుల్లోకి వెళతాయని తెలిపారు. టిడిపి ఈ తీర్మానాన్ని ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. డిఆర్‌ఒ ఎం.వెంకటేశ్వర్లు ధర్నా చౌక్ వద్దకు వచ్చి వినతిపత్రం స్వీకరించారు. కార్మికుల డిమాండ్లను ప్రభుత్వం దృష్టికి తీసుకెళతామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు వై నరసింహారావు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు శీలం ప్రకాశరావు, సంఘం నాయకులు అజ్మీర్ వెంకటేశ్వరరావు, ఎం..మోహనరావు, బండారు కోటేశ్వరరావు, జొన్నగడ్డ భాస్కరరావు, ఐనంపూడి వెంకటేశ్వరరావు, బి.కీర్తి, అబ్దుల్ బారీ తదితరులు పాల్గొన్నారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము
రహదారులు మరియు భవనముల శాఖ
ఇ-ప్రొక్యూర్మెంట్ టెండరు నోటీసు

నం.02(2)/టి.ఓ./2023-24, తేది: 22.05.2023

2022-23 రహదారులు అత్యవసర మరమ్మత్తులు మొత్తము 2 పనులకు గాను అంచనా విలువ: రూ.67.00 లక్షలకు టెండర్లు కోరబడుచున్నవి. టెండరు షెడ్యూలు డౌన్లోడ్ చేసుకొనుటకు తేది: 29.05.2023, సా.3 గం. ఇతర వివరాలను ఈ కార్యాలయములో పొందవచ్చును. ఫోన్ : 08672-252500.

సం/- కార్యనిర్వాహక ఇంజనీరు,
(ర.భ) శాఖ, మచిలీపట్నం.

DIPRNo:9588/CL/ADVT/1/1/2021-22

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (భారత ప్రభుత్వ రంగ సంస్థ)
భారతీనగర్ బ్రాంచి : డోర్ నెం. 54-15-9/1, సర్వీస్ రోడ్డు, భారతీనగర్, రింగ్ రోడ్, విజయవాడ - 520008. ఎన్‌టిఆర్ జిల్లా.

ఇ-వేలం అమ్మకం ప్రకటన

సెక్యూరిటైజేషన్ మరియు రీ కన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 ప్రకారం యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, భారతినగర్ బ్రాంచి అధీకృత అధికారిగా దిగువ సంతకందారు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002తో చదవబడిన సదరు చట్టం నందలి రూలు 8(6) ప్రకారం సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ సాధారణ ప్రజానీకమునకు ముఖ్యంగా ఋణగ్రహీతలకు / హామీదారులకు నోటీసు ఇచ్చి తెలియజేయునదిఏమనగా బ్యాంకు వారు దిగువ పేర్కొన్న బకాయిలను, తదుపరి వడ్డీ, ఛార్జీలు మొ॥నవి తిరిగి రాబట్టుకొనుటకు వారికి హామీగా ఉంచి, స్వాధీనత చేసుకోబడిన స్థిరాస్తులను క్రింద సూచించిన విధముగా ఇ-వేలం ద్వారా బ్యాంకు వారిచే అమ్ముటకు నిర్ణయించడమైనది. దిగువ స్థిరాస్తి **అమ్మకం "ఎక్కడ ఏది ఉన్నదో, అది, ఎలా ఉన్నదో అలా మరియు అక్కడ ఏది ఉంటే అది"** ప్రాతిపదిన దిగువ పేర్కొనబడిన ఋణగ్రహీతలకు మరియు హామీదారుల నుండి రావలసిన **బకాయి మొత్తమును** కాంట్రాక్ట్యువల్ రేటు ప్రకారం తదుపరి వడ్డీ మరియు ఇతర ఖర్చులతో రాబట్టుకొనేందుకు **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, భారతినగర్ బ్రాంచి వారిచే** ఇ-వేలం అమ్మకం ద్వారా **ది. 14-06-2023న** ఆస్తులను విక్రయించేందుకు నిర్ణయించడమైనది. బిడ్లు సమర్పించుటకు ఆఖరుతేది : ఈ వేలం ప్రారంభానికి ముందు

1) ఋణగ్రహీతలు / కో ఆబ్లిగెంట్స్ / తనఖాదారులు / హామీదారులు : 1) శ్రీమతి వీరభద్ర నవ్య, భర్త: శ్రీ వీరభద్ర నరేంద్ర రెడ్డి, డోర్ నెం. 60-14-8, ఎస్‌బిఐ కాలనీ, రోడ్ నెం. 4, సిద్ధార్థనగర్, మొఘల్‌రాజపురం, విజయవాడ - 520010 **2) శ్రీమతి వీరభద్ర నవ్య,** భర్త: శ్రీ వీరభద్ర నరేంద్రరెడ్డి, డోర్ నెం. 12-466/2, 1వ అంతస్తు, 2వ లైన్, సిఎస్‌ఆర్ కళ్యాణమండపం తరువాత, తాడేపల్లి, గుంటూరు-522501. **3) శ్రీ వీరభద్ర నరేంద్ర రెడ్డి,** డోర్ నెం. 60-14-8, ఎస్.బి.ఐ. కాలనీ, రోడ్డు నెం. 4, సిద్ధార్థనగర్, మొఘల్‌రాజపురం, విజయవాడ-520010.
బకాయి మొత్తం : ది. 30-09-2019 నాటికి రూ. 1,09,97,301.01 (అక్షరాలా ఒక కోటి తొమ్మిది లక్షల తొంభై ఏడు వేల మూడు వందల ఒక్క రూపాయి ఒక్క పైసా మాత్రమే) ది. 01-10-2019 నుండి కాంట్రాక్ట్యువల్ రేటు ప్రకారం తదుపరి వడ్డీ మరియు ఇతర ఖర్చులు. (శ్రీమతి వీరభద్ర నవ్య - రూ. 55,80,515.30/- మరియు శ్రీ వీరభద్ర నరేంద్రరెడ్డి - రూ. 54,16,785.71/-)
ఆస్తి వివరములు : రిజిస్టర్డ్ సేల్ డీడ్ నెం. 7410/2016, తేది : 17-09-2016, ఎస్.ఆర్.ఓ. నల్లపాడు.
శ్రీమతి వీరభద్ర నవ్య గారి పేరిట గుంటూరు జిల్లా, నల్లపాడు సబ్ రిజిస్ట్రార్, పొత్తూరు గ్రామం మరియు పంచాయితీ, లేఅవుట్ నెం. 9, డి.నెం. 411/1 మరియు డి.నెం. 411/2ఎ1, ప్లాట్ నెం. 66 & 65 వద్ద 400 చ॥గ॥ల విస్తీర్ణంలోని ఖాళీ నివాస స్థలము. **హద్దులు : తూర్పు :** 30 అ॥ వెడల్పు గల రోడ్డు, **పడమర :** ప్లాట్ నెం. 69, **ఉత్తరం :** ప్లాట్ నెం. 19, **దక్షిణం :** ప్లాట్ నెం. 67.
రిజర్వు ధర : రూ. 18,00,000/- ధరావత్తు : రూ. 1,80,000/- బిడ్ పెంపుదల మొత్తం : రూ. 10,000/-

2) ఋణగ్రహీతలు / కో ఆబ్లిగెంట్స్ / తనఖాదారులు / హామీదారులు : 1(శ్రీ కోయ విష్ణు మహేశ్వరరావు, తండ్రి : కె. వెంకటేశ్వరరావు, డి.నెం. 33-16, దుర్గ రెసిడెన్సీ, ఫ్లాట్ నెం. 102, బారిస్టర్ వీధి, అనిల్ ఎస్టేట్ దగ్గర, సీతారాంపురం, విజయవాడ-520002. **2) శ్రీ ముసులూరి సురేష్,** తండ్రి : ముసులూరి రమేష్ బాబు, డి.నెం. 48-11/8-10, దుక్కిపాటి పూర్ణ చంద్రరావు వీధి, కరెన్సీ నగర్, విజయవాడ - 520008.
బకాయి మొత్తం : ది. 31-03-2021 నాటికి రూ. 67,82,019.86 (అక్షరాలా అరవై ఏడు లక్షల ఎనభై రెండు వేల పంథొమ్మిది రూపాయల ఎనభై ఆరు పైసలు మాత్రమే) ది. 01-04-2021 నుండి కాంట్రాక్ట్యువల్ రేటు ప్రకారం తదుపరి వడ్డీ, ఇతర ఖర్చులు.
ఆస్తి వివరములు : శ్రీ కోయ విష్ణు మహేశ్వరరావు గారి పేరిట రిజిస్టర్డ్ సేల్ డీడ్ నెం. 331/2017, తేది : 02-02-2017.
శ్రీ కోయ విష్ణు మహేశ్వరరావు గారి పేరిట గుంటూరు జిల్లా, నర్సరావుపేట రిజిస్ట్రేషన్ జిల్లా, కోసూరు సబ్ రిజిస్టర్, అచ్చంపేట మండలం, చిగురుపాడు గ్రామం & పంచాయితీ, డి.నెంబర్లు : 5-సిఐడి1, 5-సిఐడి2ఎ, 5-సిఐడి2బి1, ఎల్‌పి నెం. 8/2016/గుంటూరు, ప్లాట్ నెంబర్లు : 53, 54, 59, 60, 61 & 62 నందు 1177.76 చ॥గ॥ల విస్తీర్ణంలోని ఇంటి స్థలము.
ఐటమ్ నెం. 1 : ప్లాట్ నెం. 53 నందు 222.22 చ॥గ॥ల విస్తీర్ణంలోని ఆస్తికి **హద్దులు : తూర్పు :** ప్లాట్ నెం. 6 - 40అ॥, **దక్షిణం :** 40 అ॥ వెడల్పుగల రోడ్డు - 50 అ॥, **పడమర :** 40 అ॥ వెడల్పుగల రోడ్డు - 40 అ॥, **ఉత్తరం :** ప్లాట్ నెం. 54 - 50అ॥,
ఐటమ్ నెం. 2 : ప్లాట్ నెం. 54 కి చెందిన 183.33 చ॥గ॥ల విస్తీర్ణంలోని ఆస్తికి **హద్దులు : తూర్పు :** ప్లాట్ నెం. 61-33 అ॥, **దక్షిణం :** ప్లాట్ నెం. 53 - 50 అ॥, **పడమర :** 40 అ॥ వెడల్పుగల రోడ్డు - 33 అ॥, **ఉత్తరం :** ప్లాట్ నెం. 55 - 50 అ॥.
ఐటమ్ నెం. 3 : ప్లాట్ నెం. 59 కి చెందిన 183.33 చ॥గ॥ల విస్తీర్ణంలోని ఆస్తికి **హద్దులు : తూర్పు :** 40 అ॥ వెడల్పుగల రోడ్డు - 33 అ॥, **దక్షిణం :** ప్లాట్ నెం. 60 - 50 అ॥, **పడమర :** ప్లాట్ నెం. 56 - 33 అ॥, **ఉత్తరం :** ప్లాట్ నెం. 58 - 50 అ॥.
ఐటమ్ నెం. 4 : ప్లాట్ నెం. 60 కి చెందిన 183.33 చ॥గ॥ల విస్తీర్ణంలోని ఆస్తికి **హద్దులు : తూర్పు :** 40 అ॥ వెడల్పుగల రోడ్డు - 33 అ॥, **దక్షిణం :** ప్లాట్ నెం. 61 - 50 అ॥, **పడమర :** ప్లాట్ నెం. 55 - 33 అ॥, **ఉత్తరం :** ప్లాట్ నెం. 59 - 50 అ॥.
ఐటమ్ నెం. 5 : ప్లాట్ నెం. 61 కి చెందిన 183.33 చ॥గ॥ల విస్తీర్ణంలోని ఆస్తికి **హద్దులు : తూర్పు :** 40 అ॥ వెడల్పుగల రోడ్డు - 33 అ॥, **దక్షిణం :** ప్లాట్ నెం. 62 - 50 అ॥, **పడమర :** ప్లాట్ నెం. 54 - 33 అ॥, **ఉత్తరం :** ప్లాట్ నెం. 60 - 50 అ॥.
ఐటమ్ నెం. 6 : ప్లాట్ నెం. 62 కి చెందిన 222.22 చ॥గ॥ల విస్తీర్ణంలోని ఆస్తికి **హద్దులు : తూర్పు :** 40 అ॥ వెడల్పుగల రోడ్డు - 40 అ॥, **దక్షిణం :** 40 అ॥ వెడల్పుగల రోడ్డు - 50 అ॥, **పడమర :** ప్లాట్ నెం. 53 - 40 అ॥, **ఉత్తరం :** ప్లాట్ నెం. 61 - 50 అ॥.
రిజర్వు ధర : రూ. 21,20,000/- ధరావత్తు : రూ. 2,12,000/- బిడ్ పెంపుదల మొత్తం : రూ. 10,000/-

3) ఋణగ్రహీతలు / కో ఆబ్లిగెంట్స్ / తనఖాదారులు / హామీదారులు : 1) శ్రీమతి యెజ్జు ధనలక్ష్మి, భర్త : వై. సుధాకర్, డి.నెం. 32-30-18, సూర్య రెసిడెన్సీ, మారుతినగర్, విజయవాడ-520004. **2) శ్రీ యెజ్జు సుధాకర్,** డి.నెం. 32-30-18, సూర్య రెసిడెన్సీ, మారుతినగర్, విజయవాడ-520004.
బకాయి మొత్తం : ది. 31-12-2018 నాటికి రూ. 14,62,397.90 (అక్షరాలా పధ్నాలుగు లక్షల అరవై రెండు వేల మూడు వందల తొంభై ఏడు రూపాయల తొంభై పైసలు మాత్రమే) ది. 01-01-2019 నుండి కాంట్రాక్ట్యువల్ రేటు ప్రకారం తదుపరి వడ్డీ మరియు ఇతర ఖర్చులు.
ఆస్తి వివరములు : యెజ్జు ధనలక్ష్మి, భర్త : సుధాకర్ గారిపేరిట గల రిజిస్టర్డ్ సేల్ డీడ్ నెం. 3337/2015, తేది : 01-07-2015, ఎస్.ఆర్.ఓ. కంకిపాడు. షెడ్యూలు -ఎ : కృష్ణా జిల్లా, కంకిపాడు సబ్ రిజిస్ట్రార్, కంకిపాడు గ్రామం మరియు పంచాయితీ, కంకిపాడు సబ్ డివిజన్, ఆర్.ఎస్.నెం. 75/1బి & 82/1సి, వద్ద 4694.8 చ॥గ॥ల లోని అవిభక్త లేదా పేర్కొనబడని వాటా 46.94 చ॥గ॥ల లో కలిపి ఆస్తికి కి **హద్దులు : తూర్పు :** బాయన వెంకట సాంబశివరావు మరియు ఇతరులకి చెందిన భూమి, **దక్షిణం :** సర్నాల కమల కుమారికి చెందిన భూమి కొంతవరకు మరియు బాయన వెంకట సాంబశివరావు మరియు ఇతరులకి చెందిన కొంత భూమి. **పడమర :** 200 అ॥ వెడల్పు గల బైపాస్ రోడ్డు, **ఉత్తరం :** ఈ ఆస్తికి మరియు ఇతరుల ఆస్తికి గల పంట కాలువ.
షెడ్యూలు - బి : షెడ్యూలు-ఎ కి చెందిన ఆస్తి నందలి 756.00 చ॥అ॥ ప్లింత్ ఏరియా, 756.00 చ॥అ॥ కామన్ ఏరియాతో 167 చ॥అ॥ కార్ పార్కింగ్ మరియు 100.00 చ॥అ॥ల కామన్ సౌకర్యాలు, వాటర్, డ్రైనేజి, నడవ మరియు మెట్లు మొ॥ కలిపి "వైష్ణవి ఎన్‌క్లేవ్' నందు 3వ అంతస్తులోని ఫ్లాట్ నెం. 414 కి **హద్దులు : తూర్పు :** శూన్యాకాశము మరియు కామన్ కారిడార్, **దక్షిణం :** శూన్యాకాశము, **పడమర:** శూన్యాకాశము, **ఉత్తరం :** శూన్యాకాశము.
రిజర్వు ధర : రూ. 18,19,000/- ధరావత్తు : రూ. 1,81,900/- బిడ్ పెంపుదల మొత్తం : రూ. 10,000/-

4) ఋణగ్రహీతలు / కో ఆబ్లిగెంట్స్ / తనఖాదారులు / హామీదారులు : శ్రీ మోటూరి అనీల్ కుమార్, తండ్రి : మోటూరి సత్యనారాయణ, 54-14/5-1, ప్లాట్ నెం. 9, రోడ్డు నెం. 11/ఎ, భారతినగర్, విజయవాడ - 520008. **శ్రీ మోటూరి రవి కుమార్,** తండ్రి : సత్యనారాయణ, డి.నెం. 54-14/5-1, ప్లాట్ నెం. 9, రోడ్డు నెం. 11/ఎ, భారతినగర్, విజయవాడ.
బకాయి మొత్తం : ది. 31-12-2022 నాటికి రూ. 14,30,970.13/- (అక్షరాలా పధ్నాలుగు లక్షల ముప్పై వేల తొమ్మిది వందల డెభ్భై రూపాయల పదమూడు పైసలు మాత్రమే) ది. 01-04-2021 నుండి కాంట్రాక్టువల్ రేటు ప్రకారం తదుపరి వడ్డీ మరియు ఇతర ఖర్చులు.
ఆస్తి వివరములు : రిజిస్టర్డ్ సేల్ డీడ్ నెం. 331/2017 తేది : 02-02-2017, శ్రీ మోటూరి అనీల్ కుమార్, తండ్రి : సత్యనారాయణ గారి పేరిట గుంటూరు జిల్లా, నర్సరావుపేట రిజిస్ట్రేషన్ జిల్లా, క్రోసూరు సబ్ రిజిస్ట్రార్, అచ్చంపేట మండలం, చిగురుపాడు గ్రామం, డి.నెం. 5-సి1డి2ఎ, 5-సి1డిబి1, ఎల్.పి. నెం. 8/2016/గుంటూరు, ప్లాట్ నెంబర్లు : 13, 29, 30, 32, 33 & 38 వద్ద మొత్తం 1183.54 చ॥గ॥ల విస్తీర్ణంలోని భూమి. **హద్దులు : 1వ ఐటమ్ :** ప్లాట్ నెం. 13కి చెందిన ఆస్తి 183.33 చ॥గ॥ హద్దులు : తూర్పు : ప్లాట్ నెం. 16 ఆస్తి, దక్షిణం : ప్లాట్ నెం. 12 ఆస్తి, పడమర : 40 అ॥ వెడల్పు రోడ్డు, ఉత్తరం : ప్లాట్ నెం. 14 ఆస్తి.
2వ ఐటమ్ : ప్లాట్ నెం. 29కి చెందిన ఆస్తి 222.22 చ॥గ॥ హద్దులు : తూర్పు : ప్లాట్ నెం. 638 - 40 అ॥, దక్షిణం : 40 అ॥ వెడల్పు రోడ్డు - 50 అ॥, పడమర : 40 అ॥ వెడల్పు రోడ్డు - 40 అ॥, ఉత్తరం : ప్లాట్ నెం. 30 - 50 అ॥,
3వ ఐటమ్ : ప్లాట్ నెం. 30కి చెందిన ఆస్తి 183.33 చ॥గ॥ హద్దులు : తూర్పు : ప్లాట్ నెం. 37 - 33 అ॥, దక్షిణం : ప్లాట్ నెం. 29 - 50 అ॥, పడమర : 40 అ॥ వెడల్పు రోడ్డు - 33 అ॥, ఉత్తరం : ప్లాట్ నెం. 31 - 50 అ॥,
4వ ఐటమ్ : ప్లాట్ నెం. 32కి చెందిన ఆస్తి 183.33 చ॥గ॥ హద్దులు : తూర్పు : ప్లాట్ నెం. 35 - 33 అ॥, దక్షిణం : ప్లాట్ నెం. 31 - 50 అ॥, పడమర : 40 అ॥ వెడల్పు రోడ్డు - 33 అ॥, ఉత్తరం : ప్లాట్ నెం. 33 - 50 అ॥,
5వ ఐటమ్ : ప్లాట్ నెం. 33కి చెందిన ఆస్తి 189.11 చ॥గ॥ హద్దులు : తూర్పు : ప్లాట్ నెం. 34 - 33.04 అ॥, దక్షిణం : ప్లాట్ నెం. 32 - 50 అ॥, పడమర : 40 అ॥ వెడల్పు రోడ్డు - 34.09 అ॥, ఉత్తరం : ఇతరుల భూమి - 50 అ॥,
6వ ఐటమ్ : ప్లాట్ నెం. 38కి చెందిన ఆస్తి 222.22 చ॥గ॥ హద్దులు : తూర్పు : 40 అ॥ వెడల్పు రోడ్డు - 40 అ॥దక్షిణం : 40 అ॥ వెడల్పు రోడ్డు - 50 అ॥, పడమర : ప్లాట్ నెం. 29 - 40 అ॥, ఉత్తరం : ప్లాట్ నెం. 37 - 50 అ॥
రిజర్వు ధర : రూ. 21,30,000/- ధరావత్తు : రూ. 2,13,000/- బిడ్ పెంపుదల మొత్తం : రూ. 10,000/-

వేలం అమ్మకం యొక్క వివరణాత్మక నిబంధనలు మరియు షరతుల కోసం **https://www.ibapi.in మరియు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా** వెబ్ సైట్ : **www.unionbankofindia.co.in** నందు చూడగలరు. అధీకృత అధికారి గారికి తెలిసిన సమాచారము ప్రకారం స్థిరాస్తిపై ఎటువంటి ఋణ ఖాతాలు లేదు, ఆసక్తిగల బిడ్డర్లు **అధీకృత అధికారి / చీఫ్ మేనేజర్ శ్రీ ఒ. శివ నారాయణ గారు** లేదా **బ్రాంచి మేనేజర్ శ్రీ మనీష్ పాల్** గారిని వేలం యొక్క వివరాలకు మరియు ఆస్తియొక్క తనిఖీ తెలిపిన తేదీన సంప్రదించగలరు. నెం. **8572889616 (M)**, బ్రాంచి **Mail ID:ubin0564061@unionbankofindia.bank** వద్ద సంప్రదించవచ్చు

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్ 2002 లోని రూలు 8(6)/ రూలు 9(1) అనుసరించి చట్టబద్ధమైన 15 రోజుల అమ్మకం నోటీసు

చెల్లించవలసిన బకాయిలను పూర్తిగా చెల్లించని సందర్భంలో పైన తెలిపిన తేదీన ఈ-వేలం అమ్మకం నిర్వహణ గురించి సదరు ఋణం తీసుకున్న ఋణగ్రహీత / సహాబాధ్యతగల వారికి సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002లోని 8(6) రూలు 9(1) క్రింద దీనిని నోటీసుగా పరిగణించవలెను.

తేది : 29-05-2023
ప్రదేశం : విజయవాడ

సం/- ఆథరైజ్డ్ ఆఫీసర్,
యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్
డోర్ నెం.30-22-79, 3వ అంతస్తు, శ్రీటవర్స్, 1వ అంతస్తు, ఏలూరు రోడ్, సీతారామపురం సర్కిల్, విజయవాడ, ఆంధ్రప్రదేశ్-520002

స్వాధీనత ప్రకటన (రూల్-8(1) (స్థిరాస్తి వివరములు))

ఇందుమూలంగా **యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్ (ఇంతకు పూర్వము యు.టి.ఐ బ్యాంక్ లిమిటెడ్ గా తెలిసిన)** యొక్క అధీకృత అధికారి వారి నమోదిత కార్యాలయము: "త్రిసూల్", సామర్తేశ్వర్ గుడి ఎదురుగా, లా గార్డెన్ దగ్గర, ఎల్లిస్‌బ్రిడ్జ్, అహ్మదాబాద్-380006, ఇతర ప్రదేశములలో ఉన్న బ్రాంచీలు నందు గల **యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్, డోర్ నెం.30-22-79, 3వ అంతస్తు, శ్రీటవర్స్, 1వ అంతస్తు, ఏలూరు రోడ్, సీతారామపురం సర్కిల్, విజయవాడ, ఆంధ్రప్రదేశ్-520002** వారి యొక్క అధీకృత అధికారిగా ఉన్న ఈ దిగువ సంతకందారుడు సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 మరియు అందలి సెక్షన్ 13(12) తో కలిపి చదవబడే ప్రకారం సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధనలు, 2002 యొక్క రూల్ 3 క్రింద తమకు లభించిన అధికారములను వినియోగించుకుంటూ ఈ దిగువ తెలియజేసిన ఋణగ్రహీతలను బకాయిలు చెల్లించవలసినదిగా కోరుతూ డిమాండ్ నోటీసు జారీ చేసినారు.

అప్లికెంట్/కో-అప్లికెంట్/హామీదారుల యొక్క పేర్లు / ఖాతా నెం.లు : 1) శ్రీ హరినాధ్, తం.డ్రి. ఆదినారాయణ పెండ్యాల, ఫ్లాట్ నెం.సి-2, శ్రీ సాయి దుర్గా రెసిడెన్సీ, ప్రశాంతి నగర్, ఐటిఐ కాలేజ్ ఎదురుగా, విజయవాడ, కృష్ణా జిల్లా, ఆంధ్రప్రదేశ్-520010. **మరియు : శ్రీ హరినాధ్, తం.డ్రి. ఆదినారాయణ పెండ్యాల,** ఇంటి నెం.1-84, గంగానపల్లి, నార్పాల, వాటర్ పంప్ దగ్గర, అనంతపురం, ఆంధ్రప్రదేశ్-515425, **మరియు : శ్రీ హరినాధ్, C/o దినేష్ రెస్టారెంట్, (ఏకైక ప్రొప్రైటర్),** డి.నెం.13/35, ఎన్‌హెచ్-5, ఏలూరు రోడ్, నిడమనూరు, కృష్ణా జిల్లా, ఆంధ్రప్రదేశ్-521104. **2) శ్రీమతి పెండ్యాల శ్రీలత, భర్త. హరినాధ్ పెండ్యాల,** ఫ్లాట్ నెం.సి-2, శ్రీ సాయి దుర్గా రెసిడెన్సీ, ప్రశాంతి నగర్, ఐటిఐ కాలేజ్ ఎదురుగా, విజయవాడ, కృష్ణా జిల్లా, ఆంధ్రప్రదేశ్-520010 **మరియు : శ్రీమతి పెండ్యాల శ్రీలత, భర్త. హరినాధ్ పెండ్యాల,** ఇంటి నెం.1-84, గంగానపల్లి, నార్పాల, వాటర్ పంప్ దగ్గర, అనంతపురం, ఆంధ్రప్రదేశ్-515425,**మరియు : శ్రీమతి పెండ్యాల శ్రీలత, C/o దినేష్ రెస్టారెంట్, (ఏకైక ప్రొప్రైటర్),** డి.నెం.40-5-14, తిక్కలే రోడ్, లబ్బీపేట, మొగల్రాజపురం, విజయవాడా, కృష్ణా జిల్లా, ఆంధ్రప్రదేశ్-520010.

అకౌంట్ నెం. : PHR015201399311, **డిమాండ్ నోటీసు తేదీ : 14.07.2022** **స్వాధీనం నోటీసు తేదీ : 25.05.2023**

బకాయి మొత్తం : రూ.56,25,005/- (అక్షరాల యాభై ఆరు లక్షల ఇరవై ఐదు వేల ఐదు రూపాయలు మాత్రమే) ఒప్పంద రేటుపై భవిష్యత్తు వడ్డీ, ఖర్చులు మరియు ఇతర పరిణామాలు, నష్టాలు మొదలైనవి వాటిపై ఆస్తులను స్వాధీనం చేసుకుని విక్రయించాలని అన్నారు.

షెడ్యూల్ ఆస్తి వివరములు : అనంతపురం జిల్లా, అనంతపురం సబ్-డివిజన్, పాపంపేట గ్రామం, నారాయణపురం పంచాయితీ, సర్వే నెం.67/1 భాగం, ఎల్‌పి నెం.44/1996, ప్లాటు నెం.8 నందు మొత్తం 357.77 చ॥గ॥లు భూమి అందుగల నిర్మాణం యావత్తు నకు **హద్దులు : తూర్పు :** 40 అడుగుల వెడల్పు గల రోడ్, **దక్షిణం :** ప్లాటు నెం.9, **పడమర :** ఇతరుల ఆస్తి, **ఉత్తరం :** ప్లాటు నెం.7.

పైన తెలియజేయబడిన నోటీసు నందు బకాయి మొత్తములను డిమాండ్ నోటీసులు స్వీకరించిన 60 దినములలోగా చెల్లింపు చేయవలసినదిగా కోరినారు. అయినప్పటికినీ సదరు నోటీసులు నందు చెప్పబడిన బకాయి మొత్తములను తిరిగి చెల్లింపులో ఋణగ్రహీతలు విఫలమైనందున ఈ దిగువ సంతకందారుడు తమకు పై చట్టం యొక్క 13(4) తో కలిపి చదవబడే సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధనలు, 2002 యొక్క రూల్ 8తో కలిపి చదవబడే ప్రకారం తమకు లభించిన అధికారములను వినియోగించుకుంటూ పైన చెప్పబడిన తేదీలలో సదరు ఆస్తులను స్వాధీనత చేసికొని ఉన్నారని ఈ నోటీసు ద్వారా సాధారణ ప్రజానీకమునకు మరియు ముఖ్యంగా ఋణగ్రహీతలను హెచ్చరించడమైనది. సాధారణ ప్రజానీకము మరియు ముఖ్యంగా ఋణగ్రహీతలు ఈ నోటీసు ద్వారా చేయు హెచ్చరిక ఏమనగా పైన చెప్పబడిన ఆస్తులతో ఏవిధమైన లావాదేవీలు జరుపరాదు, అట్లు జరపబడిన ఎడల అట్టి లావాదేవీలు యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్, వారి యొక్క పైన చెప్పబడిన నోటీసు నందు బకాయి మొత్తములు మరియు తదుపరి వడ్డీ, ఇతర ఖర్చులు మొదలగునవి ఛార్జికి లోబడి ఉండును.

సదరు పై సర్ఫేసి 2002 చట్టం యొక్క సెక్షన్ 13 నందు సబ్-సెక్షన్ 8 లో గల నిబంధనలకు లోబడి ఋణగ్రహీతలు తమ సెక్యూర్డ్ ఆస్తులను తిరిగి విడిపించుకొనుటకు శ్రమించు కాలపరిమితిని దయచేసి గమనించవలసినదిగా కోరడమైనది.

సెక్యూర్డ్ క్రెడిటార్ వారిచే ఈ నోటీసు ప్రచురణ తేదీకి ముందుగా ఏ సమయములోనైనా వారి బకాయి మొత్తములు మరియు ఇతర అన్ని కాస్ట్స్, ఛార్జీలు మరియు వారిచే చేయబడిన ఖర్చులుతో కలిపి చెల్లించిన ఎడల లేదా బహిరంగ వేలం లేదా కొటేషన్లు లేదా టెండర్లు బహిరంగ లేదా ప్రైవేటు వారి నుండి స్వీకరించిన, ట్రీటీ, లీజు, అసైన్‌మెంట్ లేదా అమ్మకం ద్వారా బదిలీ చేయుటకు ముందుగానే పూర్తిగా చెల్లించవలెను.

1) సెక్యూర్డ్ క్రెడిటార్ వారిచే ఈ హామీ ఆస్తులు లీజు ద్వారా, అసైన్‌మెంటు లేదా విక్రయం ద్వారా బదిలీ చేయబడదు; మరియు

2) సెక్యూర్డ్ క్రెడిటార్ వారిచే లీజు లేదా అసైన్‌మెంట్ లేదా ఈ ఆస్తుల విక్రయం వంటి ఏదేని చర్యలు తీసుకొనుటకు తగినంత ముందుగానే వారి బకాయి మొత్తములు ఈ సబ్-సెక్షన్ క్రింద పూర్తిగా చెల్లించినచో వారిచే బదిలీ లేదా లీజు లేదా ఆస్తుల విక్రయం వంటి తదుపరి తీసికొనబడవు.

తేది : 25.05.2023 ప్రదేశము : విజయవాడ

సం/- అధీకృత అధికారి, యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్

IKF Home Finance Limited

IKF Home Finance

Regd. Off.: 40-1-144, 1st Floor,Corporate Centre, M.G. Road, VIJAYAWADA, AP - 520010
CIN: U65922AP2002PLC039417 **Phone:** 866+2474644, 2474633 **Fax:** 0866+2485755
Email: cs@ikfhomefinance.com **Web**: www.ikfhomefinance.com

EXTRACT OF FINANCIAL RESULTS FOR THE QUARTER AND YEAR ENDED MARCH 31, 2023

(Amount in Lakhs unless otherwise stated)

Sl. No.	Particulars	Quarter ended 31-Mar-23 (Unaudited)*	Quarter ended 31-Dec-22 (Unaudited)*	Quarter ended 31-Mar-22 (Unaudited)*	Year ended 31-Mar-23 (Audited)	Year ended 31-Mar-22 (Audited)
1.	Total Income from Operations	2,598.21	2,485.64	1,754.03	8,878.54	5,114.89
2.	Net Profit / (Loss)for the period (before Tax, Exceptional and/or Extraordinary items)	379.43	348.73	626.00	1,437.77	1,329.01
3.	Net Profit / (Loss) for the period before tax (after Exceptional and/or Extraordinary items)	379.43	348.73	626.00	1,437.77	1,329.01
4.	Net Profit / (Loss) for the period after tax (after Exceptional and/or Extraordinary items)	261.02	265.91	465.29	1,071.61	1,000.43
5.	Total Comprehensive Income for the period [Comprising Profit / (Loss) for the period (after tax) and Other Comprehensive Income (after tax)]	261.02	265.91	465.29	1,129.72	1,001.73
6.	Paid up Equity Share Capital	6,214.32	4,659.64	4,659.64	6,214.32	4,659.64
7.	Reserves (excluding Revaluation Reserve)	8,106.38	4,458.46	3,897.63	8,106.38	3,897.63
8	Net worth	14,320.70	9,118.10	8,557.27	14,320.70	8,557.27
9	Outstanding Debt	52,387.60	42,153.04	31,297.68	52,387.60	31,297.68
10	Outstanding Redeemable Preference Shares	-	-	-	-	-
11.	Debt Equity Ratio	3.66	4.62	3.66	3.66	3.66
12.	Earnings Per Share (of Rs. 10 /- each) (for continuing and discontinued operations) -					
	1.Basic: (Rs)	0.53	1.65	1.13	2.18	2.43
	2.Diluted: (Rs)	0.53	1.65	1.13	2.18	2.43
13.	Capital Redemption Reserve	-	-	-	-	-
14.	Debenture Redemption Reserve	-	-	-	-	-
15.	Debt Service Coverage Ratio	NA	NA	NA	NA	NA
16.	Interest Service Coverage Ratio	NA	NA	NA	NA	NA

Note

a) The above is an extract of the detailed format of financial results filed with the Stock Exchanges under Regulation 52 of the SEBI (Listing and Other Disclosure Requirements) Regulations, 2015. The full format of the financial results are available on the websites of the BSE Limited and the company at www.bseindia.com and www.ikfhomefinance.com respectively.

b) For the items referred in sub-clauses (a),(b),(d) and (e) of the Regulation 52 (4) of the SEBI (Listing and Other Disclosure Requirements) Regulations, 2015, the pertinent disclosures have been made to the Stock Exchanges i.e. BSE Limited and can be accessed at www.bseindia.com.

c) The previous year/period figures have been regrouped/reclassified whenever necessary to confirm to the current financial period figures.

*The statement includes the results for the quarter ended 31st March 2023 & 31st March 2022 which are the balancing figures between the audited figures in respect of the full financial year and the unaudited year to date figures upto the third quarter of the respective two financial years

For and on behalf of the Board of Directors of
IKF Home Finance Limited
Sd/-
V Vasantha Lakshmi
Managing Director
DIN: 03610979

Place : Hyderabad
Date : 29 May 2023

ఉపాయం



సరంపల్లి అనే ఊరిలో కీర్తన, కీర్తి అనే అక్కాచెల్లెళ్లు ఉన్నారు. వాళ్లు చాలా చురుకైన పిల్లలు. ఒక రోజు వాళ్ల అమ్మానాన్నలు పని కోసం పక్క ఊరికి వెళ్లారు. చీకటి పడటంతో ఆ రోజు వారు అక్కడే ఉండిపోయారు. ఆ రోజు రాత్రి వాళ్ల ఇంటికి ఓ దొంగ వచ్చాడు. ఇది గమనించిన కీర్తన వెంటనే చెల్లి కీర్తి చెవిలో 'ఇంట్లోకి దొంగ వచ్చాడు' అని చెప్పింది. అక్కాచెల్లెలిద్దరూ కలిసి దొంగను పట్టుకోవాలని ఒక ఉపాయం ఆలోచించారు. కీర్తన దొంగ కంట పడకుండా వంట గదిలోకి వెళ్లి ఎండుమిర్చి తీసుకుని పొయ్యిలో వేసి మంట పెట్టింది. కీర్తి శబ్దం రాకుండా తలుపు తీసి బయటకు వెళ్లింది. దొంగ బయటకు రాకుండా గడియపెట్టింది. దాంతో దొంగకు ఊపిరి ఆడక పెద్దగా దగ్గాడు. దాంతో చుట్టుపక్కల వారంతా చేరి దొంగను పట్టుకొని పోలీసులకు అప్పగించారు. కీర్తినకీర్తి తెలివి తేటలకు ఊరి ప్రజలు మెచ్చుకున్నారు.

- పి. జాహ్నవి,
5వ తరగతి,
జెడ్‌పిహెచ్ స్కూలు, ముదినేపల్లి.

సమీర్,
1వ తరగతి,
మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల,
మర్తాడు మెయిన్, గార్లదిన్న మండలం,
అనంతపురం జిల్లా.

ఫ్యాషన్

కె. క్రితిన్,
యనమలకుదురు,
విజయవాడ,
కృష్ణాజిల్లా.

నవ్వుకుందాం

కడుపులో నొప్పిగా ఉందని హాస్పిటల్‌కు వెళ్లాడు రాఘవరావు.

డాక్టర్ : సమస్య ఏంటి..

రాఘవరావు : కడుపులో నొప్పి సార్.. గత కొన్ని రోజులుగా ఇలాగే ఉంది.

డాక్టర్ : మీరు ఫాస్ట్ ఫుడ్, రోడ్డు పక్కన చేసే ఫుడ్ తింటారు కదా..

రాఘవరావు : అవును డాక్టర్.. అందుకే ఈ సమస్య

డాక్టర్ : టెస్టులు చేశాను. నేను రాసిచ్చే ట్యాబ్లెట్లు మూడు రోజులు వాడితే సరిపోతుంది..

రాఘవరావు : డాక్టర్ గారు.. సైడ్ ఎఫెక్ట్స్ ఏవీ రావు కదా?

డాక్టర్ : ఆరోగ్యం దెబ్బతింటుందని తెలిసీ.. బయట అడ్డమైనవి తింటారు. స్మోకింగ్, డ్రింకింగ్ కూడా చేస్తారు.. కానీ డాక్టర్ మెడిసిన్ రాసిస్తే మాత్రం ఎక్కడ లేనన్ని అనుమానాలొస్తాయి మీకు..

లత,
సుందరయ్యనగర్,
తాడేపల్లి.
గుంటూరు జిల్లా.

బొమ్మరిల్లు

- కొమర యశశ్రీ,
3వ తరగతి,
ప్రగతి సెంట్రల్ జూనియర్స్,
ప్రగతి నగర్,
హైదరాబాద్,
తెలంగాణ.

- సి. నిఖిలేశ్‌రెడ్డి,
3వ తరగతి,
మాంటిస్సోరి స్కూలు,
కర్నూలు.

పిల్లలూ, మీ కథలు, బొమ్మలూ పంపండి. ఇదిగో మెయిల్ ఐడీ: chinnaarips@gmail.com

JEEVANA జీవన the family

చిన్నదైనా.. పెద్దదైనా.. కల నెరవేర్చుకోండి..

సాదాసీదాగా ఉన్న ఓ అమ్మాయి వీధుల్లో నడుచుకుంటూ వెళుతూ రోడ్డు పక్కనే ఉన్న ఓ లగ్జరీ బ్రాండ్ బ్యూటీ ఉత్పత్తుల షోరూమ్‌లోకి ప్రవేశిస్తుంది. అక్కడ ఉన్న వస్తువులను చూసి ఎంతో సంబరపడిపోతుంటుంది. కళ్లల్లో మెరుపుతో సంతోషంగా గెంతుతూ షోరూమ్ అంతా కలియతిరుగుతుంది. ఓ చోట ఆమె కాళ్లు ఆగిపోతాయి. కారణం.. అక్కడ కొన్ని ఉత్పత్తులను పేర్చి ఉంచారు. దాని వెనుక ఓ పెద్ద ఫొటో కనపడుతుంది. అది ఆ బాలిక ఫొటోనే. ఇదంతా ఓ యాడ్ షూటింగ్. అందులో నటించింది 14 ఏళ్ల మలీషా ఖర్వా. 'కలలు కనండి.. అవి పెద్దవైనా.. చిన్నవైనా నెరవేర్చుకోండి' అంటూ ఆ యాడ్ ముగుస్తుంది. అవి యాడ్‌లో వినిపించే మాటలైనా వాటిని అక్షరసత్యాలు చేసింది మలీషా. ఈ జీవితం ఆమె ఊహించనిది.. కాని ఆమె కల దాన్ని నెరవేర్చింది.. ఎలాగో చూద్దాం..

'నేను మురికివాడలో నివసిస్తున్నానని అందరూ అంటారు. కానీ నేను నా జీవితాన్ని ప్రేమిస్తాను. నా కుటుంబానికి కడుపునిండా అన్నం పెట్టేందుకు సూపర్ మోడల్‌గా రాణించాలని కలలు కంటున్నాను' అంటున్న మలీషా ముంబయి ధారవి మురికివాడలో నివసిస్తోంది. పై వ్యాఖ్యలు ఆమె ఇన్‌స్ట్రాగ్రామ్ ఖాతాలో కనిపిస్తాయి. తినడానికి తిండి లేక, కట్టుకోవడానికి బట్టలు లేక చాలీచాలని గుడిసెలో తలదాచుకునే కుటుంబంలో పుట్టిన మలీషా జీవితం ఇప్పుడు ఎవ్వరూ ఊహించని స్థాయికి వెళ్లింది. ఇదంతా ఒక్కరోజులో జరగలేదు. హాలీవుడ్ నటుడు రాబర్ట్ హోఫమన్ 2020లో ధారవికి వచ్చిన రోజు నుండి ఇది మొదలైంది. ఓ మ్యూజిక్ వీడియో కోసం ముంబయి వచ్చిన అతడు మలీషాను చూశాడు. తన ఇన్‌స్టాలో ఆమె గురించి రాసుకొచ్చాడు. మోడల్ కావాలనుకుంటున్న ఆమె కల నెరవేరడం కోసం నిధులివ్వమని తన అనుచరులను అభ్యర్థించాడు. ఇదంతా జరిగి మూడేళ్లు కావస్తోంది. ప్రస్తుతం ఆమెను 22 లక్షల మందికి పైగా అనుసరిస్తున్నారు. 'స్లమ్ యువరాణి' పేరుతో తన ఇన్‌స్టా ఖాతాలో ఆమె రాసే స్టోరీస్‌ను లక్షలమంది అనుసరిస్తారు. ఈ మూడేళ్లలో మలీషా అనేక యాడ్స్‌లో నటించింది. పలు మ్యాగజైన్‌ల కవర్‌పేజీలపై ఆమె ఫొటోలు అచ్చయ్యాయి. 'లైవ్ యువర్ ఫెయిర్‌టేల్' షార్ట్ ఫిల్మ్‌లో కూడా నటించి ఎంతోమందిని ఆకర్షించింది.

తాజాగా ఫారెస్ట్ బ్యూటీ ఉత్పత్తులను మార్కెటింగ్ చేసే లగ్జరీ కంపెనీ కొత్తగా ప్రారంభించిన 'యువతి సెలక్షన్' యాడ్‌లో నటించింది. ఆ యాడ్ షూటింగ్‌ను సదరు కంపెనీ సోషల్‌మీడియాలో షేర్ చేసింది. దీంతో మలీషా పేరు మరోసారి గట్టిగా వినబడుతోంది. యువతను ఆకర్షించడమే లక్ష్యంగా పెట్టుకుని చేసిన ఆ యాడ్‌లో మలీషా నటించడంతో ఎంతోమంది ఆమెపై ప్రశంసలు కురిపిస్తున్నారు.

'మీరు ఎక్కడి నుండి వచ్చినా.. మీ కల ఎంత పెద్దదైనా, చిన్నదైనా నెరవేర్చుకోండి. కలలు అందరికీ ఉంటాయి' అంటున్న మలీషా 'ఈ యాడ్‌లో చేయడం నాకు ఏదో పెద్ద ఉద్యోగం వచ్చినట్లుగా ఉంది. నేను మోడల్‌గా ఉండాలనుకుంటున్నా. కానీ అదే సమయంలో విద్యకు మొదటి ప్రాధాన్యత ఇస్తాను' అంటోంది. కష్టాలు వచ్చాయని.. కలలు నెరవేరవని.. కొంతమంది ఎప్పుడూ నిరుత్సాహపడుతుంటారు. అయితే ఒక్కసారి మలీషా గురించి తెలుసుకుంటే తమ కలలు సాకారం చేసుకునేందుకు ఈసారి గట్టిగా ప్రయత్నిస్తారనడంలో ఎలాంటి సందేహం లేదు.

గింజలు పారేస్తున్నారా.. ఇలా చేయండి..

చాలామంది బొప్పాయి పండును తినేసి దాని గింజలను చెత్తబుట్టలో పడేస్తారు. కానీ ఈ విత్తనాలు మన ఆరోగ్యానికి చాలా ఉపయోగకరంగా ఉంటాయి. వీటిని ఆహారంలో భాగం చేసుకోవడం వల్ల అనేక ఆరోగ్య సమస్యల నుంచి బయటపడొచ్చు.

జలుబు, ఫ్లూ నుండి రక్షణ : బొప్పాయి గింజలలోని పాలీఫెనాల్స్, ఫ్లేవలోయిడ్స్ వంటి యాంటీ-ఆక్సిడెంట్లు శరీరంలోని ఫ్రీ రాడికల్స్ ప్రభావాలను తగ్గిస్తాయి. ఇది ఇన్ఫెక్షన్ ప్రమాదాన్ని తగ్గిస్తుంది. జలుబు, ఫ్లూ వంటి అనేక వ్యాధుల ప్రమాదం నుండి రక్షిస్తుంది.

కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గిస్తుంది : బొప్పాయి గింజలు కొవ్వు ఆమ్లాలను కలిగి ఉంటాయి, ఇవి రక్తంలో చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గిస్తాయి. ధమనులలో ఫలకం తగ్గినప్పుడు, రక్తపోటు తగ్గుతుంది. దీంతో గుండె జబ్బులు రాకుండా చూసుకోవచ్చు.

బరువు తగ్గడం : బొప్పాయి గింజల్లో ఫైబర్ పుష్కలంగా ఉంటుంది. ఇది జీర్ణక్రియను మెరుగుపరచడంలో సహాయపడుతుంది. పెరుగుతున్న బరువు కూడా తగ్గుతుంది.

బొప్పాయి గింజలను ఎలా తీసుకోవాలి?

ఈ విత్తనాలను నీటిలో కడిగి, ఎండలో బాగా ఆరబెట్టండి. బాగా ఎండిన గింజలను గ్రైండ్ చేసి పొడి చేసుకోవాలి. ఈ పొడిని మిల్క్ షేక్, స్వీట్స్, జ్యూస్ మొదలైన వాటిలో కలపవచ్చు. తీపి పదార్థాలతో కలపడం వల్ల సహజంగా గింజలకు ఉండే చేదు రుచి పోతుంది. దీంతో రుచిగా ఉండి ఆరోగ్యానికి మేలు చేస్తాయి.

మహిళా లోకానికి ఇదేనా సందేశం ?

- **పోలీసుల దాష్టీకంపై క్రీడాలోకం కన్నెర్ర**

న్యూఢిల్లీ : తమ డిమాండ్ల సాధన కోసం ఆందోళన చేస్తున్న మహిళా మల్లయోధులపై పోలీసుల దాష్టీకానికి సాక్ష్యంగా నిలిచిన ఫొటోలు, వీడియోలు ఇప్పుడు సామాజిక మాధ్యమాలలో విస్తృతంగా వైరల్ అవుతున్నాయి. దేశానికి పతకాలు సాధించిన వినేశ్ ఫోగట్‌ను, రక్షణగా నిలిచిన ఆమె సోదరి సంగీతా పోగట్‌ను పోలీసులు బలవంతంగా బస్సులో ఎత్తి పడేసిన దృశ్యాలు అందరినీ కంటతడి పెట్టిస్తున్నాయి. టోక్యో ఒలింపిక్ పతక విజేత బజరంగ్ పునియా, రియో ఒలింపిక్ పతక విజేత సాక్షి మాలిక్‌ను కూడా పోలీసులు నిర్బంధించారు. ఒలింపిక్స్, ప్రపంచ ఛాంపియన్‌షిప్స్, ఆసియా క్రీడలు, కామన్వెల్త్ క్రీడలు...ఇలా అనేక క్రీడా వేదికలపై దేశ పేరు ప్రఖ్యాతులను దశదిశలా ఇనుమడింపజేసిన మహిళా క్రీడాకారుల పట్ల పోలీసులు కనీసం గౌరవం చూపలేదు సరికదా తీవ్రమైన కాఠిన్యం ప్రదర్శించారు.

మహిళలు భరతమాత ముద్దుబిడ్డలంటూ పొగడ్తలతో ముంచెత్తే పాలకులు రెజ్లర్లపై చూపించే గౌరవం ఇదేనా అని క్రీడాకారులు నిలదీస్తున్నారు. 'ఇదంతా చూసి నేను చాలా విచారించాను. భారత క్రీడా రంగానికే ఇది చీకటి రోజు' అని టోక్యో ఒలింపిక్ స్వర్ణ పతక విజేత నీరజ్ చోప్రా వ్యాఖ్యానించారు. పోలీసులు ఇలా ప్రవర్తించి ఉండాల్సింది కాదని ఆయన అభిప్రాయపడ్డారు.

నిజమే...పరిస్థితిని చక్కదిద్దడానికి రెజ్లర్లు ప్రభుత్వానికి కావాల్సినంత సమయం ఇచ్చారు. డబ్ల్యూఎఫ్ఐ అధ్యక్షుడు, బీజేపీ ఎంపీ బ్రిజ్ భూషణ్ శరణ్ సింగ్‌పై చర్య తీసుకోవాలంటూ రెజ్లర్లు జనవరిలోనే గళం విప్పారు. ఈ వ్యవహారంపై విచారణ జరిపేందుకు ఒలింపిక్ పతక విజేతలు ఎంసీ మేరీకోమ్, యోగేశ్వర్ దత్‌తో ఓ కమిటీని ఏర్పాటు చేస్తున్నట్లు ప్రభుత్వం అదే నెల 23న ప్రకటన చేసింది. మేరీకోమ్ బీజేపీ మాజీ ఎంపీ కాగా దత్ ఆ పార్టీ సభ్యుడు. విచారణ కోసం భారత ఒలింపిక్ అసోసియేషన్ ఏర్పాటు చేసిన కమిటీలో కూడా వీరిద్దరూ సభ్యులే. ఇలాంటి ఆరోపణలు వచ్చిన సందర్భాలలో జరిపే విచారణల్లో క్రీడా శాఖ, ఒలింపిక్ అసోసియేషన్ ద్వంద్వ ప్రమాణాలు పాటిస్తున్నాయి.

గత సంవత్సరం సైక్లింగ్ కోచ్, సెయిలింగ్ కోచ్‌లపై లైంగిక వేధింపుల ఆరోపణలు వచ్చినప్పుడు క్రీడా శాఖ వెంటనే స్పందించింది. ఫిర్యాదు అందగానే వీరిద్దరి కాంట్రాక్టులను స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా రద్దు చేసింది. అంతేకాక మహిళా అథ్లెట్లకు బాసటగా నిలిచే విషయంలో జాతీయ క్రీడా సమాఖ్యలకు మార్గదర్శకాలు జారీ చేసింది. అయితే ఇక్కడ గమనించాల్సిన విషయమేమంటే ఈ ఇద్దరు కోచ్‌లకూ రాజకీయాలతో సంబంధం లేదు. అందుకే అధికారులు వేగంగా స్పందించారు. కానీ ఇప్పుడు ఆరోపణలు వచ్చింది సాక్షాత్తూ అధికార పార్టీ ఎంపీ పైన. ఆయనపై విచారణ కోసం ఏర్పాటు చేసిన రెండు కమిటీలు నివేదికలు అందించినా వాటిని నేటి వరకూ బయటపెట్టలేదు. కనీసం ఆందోళన చేస్తున్న రెజ్లర్లకు సైతం ఇవ్వలేదు. ఇది చాలదన్నట్లు భారత ఒలింపిక్ అసోసియేషన్ అధ్యక్షురాలు, ప్రముఖ క్రీడాకారిణి పీటీ ఉష రెజ్లర్లపైనే మండిపడ్డారు. వారిలో క్రమశిక్షణ లోపించిందని ఆరోపించారు. బీజేపీతో 2015 నుండి సంబంధాలున్న అసోసియేషన్ సంయుక్త కార్యదర్శి కల్యాణ్ చౌబే కూడా రంగంలోకి దిగారు. రెజ్లర్లు దేశానికి వ్యతిరేకంగా ప్రచారం చేస్తున్నారంటూ ఆయన దుయ్యబట్టారు. మహిళా రెజ్లర్లకు పతకాలు వచ్చినప్పుడు వారిని పొగడ్తలతో ముంచెత్తిన ప్రధాని మోడీ ఇప్పుడు మౌనముద్రలోకి జారుకున్నారు. ఇలాంటి నాయకులు మహిళా లోకానికి ఎలాంటి సందేశం ఇస్తున్నారో గమనించాల్సిన అవసరం ఉంది.

సుదర్శన్ అదరహో..

48బంతుల్లో 96పరుగులు
గుజరాత్ టైటాన్స్ 214/4
వర్షంతో మళ్లీ నిలిచిన ఆట

అహ్మదాబాద్: ఇండియన్ ప్రీమియర్ లీగ్(ఐపిఎల్) ఫైనల్లో గుజరాత్ టైటాన్స్ యువ సంచలనం సాయి సుదర్శన్ ఆకాశమే హద్దుగా చెలరేగి ఆడాడు. కేవలం 48 బంతుల్లో 96 పరుగులు చేసి ఔటయ్యాడు. సీనియర్ వికెట్ కీపర్ వృద్ధిమాన్ సాహా(54) కూడా అర్ధశతకంతో మెరవడంతో తొలిగా బ్యాటింగ్‌కు దిగిన గుజరాత్ టైటాన్స్ జట్టు నిర్ణీత 20 ఓవర్లలో 4వికెట్ల నష్టానికి 214పరుగుల భారీస్కోర్‌ను నమోదు చేసింది. టాస్ గెలిచిన చెన్నై సూపర్ కింగ్స్ కెప్టెన్ ధోనీ తొలుత ఫీల్డింగ్‌కే మొగ్గు చూపాడు. గుజరాత్ ఓపెనర్లు శుభ్‌మన్ గిల్(39), వృద్ధిమాన్ సాహా కలిసి తొలి వికెట్‌కు 7 ఓవర్లలో 67పరుగులు జతచేశారు. జడేజా బౌలింగ్‌లో గిల్‌ను ధోనీ స్టంపౌట్ చేసిన తీరు అమోఘం. బంతిని ఆడేందుకు గిల్ కొద్దిగా ముందుకు రాగా, మెరుపు వేగంతో స్పందించిన ధోనీ స్టంపౌట్ చేశాడు. ఈ క్రమంలో శుభ్‌మన్ ఔటయ్యాక క్రీజ్‌లోకి వచ్చిన సాయి సుదర్శన్ 33 బంతుల్లోనే అర్ధశతకాన్ని పూర్తి చేశాడు. అర్ధసెంచరీ అనంతరం మరింత బ్యాట్ ఝుళిపిస్తూ.. చివరి ఓవర్లో వరుసగా రెండు సిక్సులు కొట్టిన సాయి సుదర్శన్... పతిరణ వేసిన యార్కర్‌కు ఎల్బీగా పెవీలియన్‌కు చేరాడు. సెంచరీకి మరో 6పరుగుల దూరంలో ఔటయిన 21 ఏళ్ల సాయిసుదర్శన్ మొత్తం అంతకుముందు, గుజరాత్ టైటాన్స్ ఇన్నింగ్స్ ఆరంభంలో సీఎస్కే బౌలర్ దీపక్ చహర్ రెండు క్యాచ్‌లు వదిలాడు. లైఫ్ లభించడంతో గిల్, సాహా భారీ షాట్లు కొట్టారు. కెప్టెన్ హార్దిక్ పాండ్యా 21 పరుగులతో అజేయంగా నిలిచాడు. ఈ మ్యాచ్‌లో చెన్నై ఫీల్డర్లు మిస్ చేయడంతో గుజరాత్‌కు సునాయాసంగా పరుగులు లభించాయి. చెన్నై బౌలర్లలో పతిరణకు రెండు, దీపక్ చాహర్, జడేజాకు ఒక్కో వికెట్ దక్కాయి. భారీ లక్ష్య ఛేదనతో బ్యాటింగ్‌కు దిగిన చెన్నై 3బంతుల్లో 4పరుగులు చేసిన అనంతరం భారీ వర్షం కురవడంతో అంపైర్లు మ్యాచ్‌ను నిలిపివేశారు.

స్కోర్‌బోర్డు..

గుజరాత్ టైటాన్స్ ఇన్నింగ్స్: వృద్ధిమాన్ సాహా (సి)ధోని (బి)దీపక్ చాహర్ 54, శుభ్‌మన్ గిల్ (స్టంప్) ధోని (బి)జడేజా 39, సాయి సుదర్శన్ (ఎల్‌బి)పథీరణ 96, హార్దిక్ పాండ్యా (నాటౌట్) 21, రషీద్ ఖాన్ (సి)రుతురాజ్ గైక్వాడ్ (బి)పథీరణ 0, అదనం 4. (20 ఓవర్లలో 4వికెట్ల నష్టానికి) 214పరుగులు. **వికెట్ల పతనం:** 1/67, 2/131, 3/212, 4/214 **బౌలింగ్:** దీపక్ చాహర్ 4-0-38-1, దేశ్‌పాండే 4-0-56-0, తీక్షణ 4-0-36-0, జడేజా 4-0-38-1, పథీరణ 4-0-44-2,

జకో, ఫోగ్నిని శుభారంభం

ఫ్రెంచ్ ఓపెన్ గ్రాండ్‌స్లామ్

పారిస్: ఫ్రెంచ్ ఓపెన్ గ్రాండ్‌స్లామ్ పురుషుల సింగిల్స్‌లో 22 గ్రాండ్‌స్లామ్ టైటిళ్ల విజేత, 3వ సీడ్, సెర్బియాకు చెందిన నొవాక్ జకోవిచ్ శుభారంభం చేశాడు. సోమవారం జరిగిన తొలి రౌండ్ పోటీలో జకోవిచ్ 6-3, 6-2, 7-6(7-1)తో అలెగ్జాండర్ (అమెరికా)పై విజయం సాధించాడు. తొలి రెండు సెట్‌లను సునాయాసంగా గెలిచిన జకోవిచ్‌కు.. మూడో సెట్‌లో అనూహ్య ప్రత్యర్థినుంచి ప్రతిఘటన ఎదురైంది. ఆ సెట్‌ను టైబ్రేక్‌లో ముగించి జకోవిచ్ రెండోరౌండ్‌లోకి ప్రవేశించాడు.

ఇతర పోటీల్లో 14వ సీడ్ నొర్రి(బ్రిటన్) 7-5, 4-6, 3-6, 6-1, 6-4తో బెనోయిట్(ఫ్రాన్స్)పై ఐదుసెట్ల హోరాహోరీ పోరులో గెలుపొం దగా.. మరో పోటీలో ఫాబియో ఫోగ్నిని(ఇటలీ) 6-4, 6-4, 6-3 తేడాతో ఫిలెక్స్ అగర్(కెనడా)పై, 26వ సీడ్ డేనిస్ షపొవలోవ్ (కెనడా) 6-4, 7-5, 4-6, 3-6, 6-3తో బ్రండన్(అమెరికా)పై గెలిచారు. మరో పోటీలో డి-మానర్ (ఆస్ట్రేలియా) 6-1, 5-7, 6-1, 6-3తో ఇవాష్కా(రష్యా)పై గెలిచి ముందుకు దూసుకెళ్లారు.

ఎఫ్‌బికే గేమ్స్‌నుంచి వైదొలిగిన నీరజ్ చోప్రా

హెంగెలో(నెదర్లాండ్స్): ఎఫ్‌బికె గేమ్స్‌కు భారత స్టార్ జావెలిన్ త్రోయర్ నీరజ్ చోప్రా దూరమయ్యాడు. శిక్షణ సమయంలో తొడ కండరాలు పట్టేయడంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు సోమవారం ట్విట్టర్‌లో పేర్కొన్నాడు. 'కండరాల నొప్పితో బాధపడుతున్నా.. వైద్యబృందం సూచన మేరకు ఈ గేమ్స్ నుంచి వైదొలుగుతున్నా.. టోర్నీ విజయవంతం కావాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నా' అని ట్వీట్‌లో పేర్కొన్నాడు. ఇక హెంగెలోలోని ఫ్యాన్నీ బ్లాంకర్స్-కోయెన్ స్టేడియంలో జూన్ 4 నుంచి ట్రాక్ అండ్ ఫీల్డ్ పోటీలు జరగనున్నాయి.

బెంగళూరులోని నేషనల్ క్రికెట్ అకాడమీలో ఆటగాళ్లతో విరాట్ కోహ్లి. డబ్ల్యుటిసి ఫైనల్లో ఆస్ట్రేలియా తలపడదానికి లండన్ వెళ్లడానికి ముందు ఆటగాళ్ల ప్రాక్టీస్.

గ్యాప్ రాలేదు.. తీసుకున్నా..

విరాట పర్వం', 'గార్గి' చిత్రాల తర్వాత సాయి పల్లవి తెరపై కనిపించి చాలా రోజులవుతోంది. సెలెక్టివ్‌గా, నచ్చిన కథలను ఎంపిక చేసుకుంటూ ప్రత్యేకతని చూపించే సాయి పల్లవి ఏడాది కాలంగా తెరపై కనిపించకపోవడానికి గల అసలు కారణం తాజాగా బయటపెట్టారు. తనకి గ్యాప్ రాలేదని.. తానే సినిమాల నుండి గ్యాప్ తీసుకున్నానని చెప్పారు. కొద్దిరోజులు సినిమా షూటింగ్స్ నుండి బ్రేక్ తీసుకుందామనుకునే ఏ సినిమా ఒప్పుకోలేదని చెప్పారు. ప్రస్తుతం సాయి పల్లవి తమిళనాట కమల్ హాసన్ నిర్మాణంలో తెరకెక్కబోయే శివ కార్తికేయన్ మూవీలో హీరోయిన్‌గా నటిస్తున్నారు. ఈ మధ్యనే ఈ చిత్రం పూజా కార్యక్రమాలతో ప్రారంభమైంది.

'బ్రో' పోస్టర్ విడుదల

పవన్ కళ్యాణ్, సాయిధరమ్ తేజ్ తొలిసారి నటిస్తున్న చిత్రం 'బ్రో' సముద్రఖని దర్శకత్వం వహించిన ఈ చిత్రం జులై 28, 2023న థియేటర్లలో విడుదల కానుంది. తాజాగా ఈ హీరోలు ఇద్దరూ ఒకే ఫ్రేమ్‌లో ఉన్న పోస్టర్‌ను సోమవారం విడుదల చేశారు. ప్రియా ప్రకాష్ వారియర్ కథానాయికగా నటిస్తున్న ఈ చిత్రంలో బ్రహ్మానందం, రోహిణి మొల్లేటి, సుబ్బరాజు, తనికెళ్ల భరణి, రాజా చెంబోలు కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఈ చిత్రానికి త్రివిక్రమ్ స్క్రిప్ట్ రాశారు. జీ స్టూడియోస్‌తో కలిసి పీపుల్ మీడియా ఫ్యాక్టరీ ఈ కామెడీ డ్రామాను భారీ స్థాయిలో నిర్మించింది. ఈ చిత్రానికి థమన్ సంగీతం అందిస్తున్నారు.

Published and Printed by Mallajosyula Venkata Subrahmanya Sarma on behalf of Prajasakti Printers & Publishers Private Limited from D.No.27-30-4,Akulavari Street,Governorpet, Vijayawada, Krishna Dt., and Printed at Prajasakti Printers & Publishers Private Limited, D.No.14-12-19, Krishna Nagar, Tadepalli (M), Guntur Dt., Editor : Bendi Tulasi Das, Ph : 9490099275, email:editorprajasakthi@gmail.com, RNI Regd.No. 15795/68